
Issued on 16— 3—1957





THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

FRIDAY, the 6th APRIL, 1956.

VOLUME VII — No. 5.

CONTENTS

PRINTED BY DALTON & COMPANY, KURNOOL
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1957

Price 6 annas.

ANDHRA LEGISLATIVE ASSEMBLY

Friday, the 6th April, 1956.

The House met in the Assembly Hall, Kurnool, at half past eight of the clock, Mr Speaker (Hon Sri R. Lakshminarasimham Dora) in the Chair.

STARRED QUESTIONS.

Single Constable Police Outposts in the State.

737—

*1285 Q.—SRI N. C. SESHADRI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether there is any proposal with the Government for starting single Constable Police Outposts in the State ; and

(b) if not, why ?

THE HON. SRI N SANJEEVA REDDI :—

(a) No Sir.

(b) As the existing system of having a staff of 1 Head Constable and 4 Police Constables normally for every Police outpost is working satisfactorily the proposal to start single Constable Police Out-Posts has not been considered.

Thefts near the Vijayavada Sub-Treasury.

738—

* 1205 Q – SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) the number of major or minor thefts that have been committed during the year 1955–56 near the Vijayawada Sub-Treasury ; and

(b) the steps taken by the Government to put down such crimes at that place ?

[6th April 1956

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) Two cases of picking of pockets near the Sub-Treasury, Vijayawada were reported in 1955 and one case has so far been reported in 1956 No other thefts have been reported from this area

(b) The steps taken by Government to put down such crimes are the regular patrolling of the area by police in mufti and instituting of security action against habitual offenders under section 110 Cr.P C.

SRI V. VISWESWARA RAO .—ఇక్కడ Sub Treasury చాలా పెద్దదిఅయినది. కాబట్టి ఎక్కువ బందోబస్తు కావలెనని స్థానిక ఉద్యోగస్థులు ప్రభుత్వాన్ని కోరినారా?

THE HON. SRI N SANJEEVA REDDI:—అలాంటిది ఏమీ లేదు. పెద్దదిగాని చిన్నదిగాని thefts జరిగినట్లు రిపోర్టు వచ్చింది. కాబట్టి పోలీసువారిని మఫ్టీలో పోస్టు చెయ్యడానికి నిశ్చయించాము.

Stone for building purposes from the hills in Sangamvalasa forest

739—

*938 Q.—SRI P. GUNNAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

whether the Government permit the people of Parvatipuram Taluk to take stones freely from the hills in Sangamvalasa forest for building purposes ?

THE HON SRI D SANJIVAYYA :—

No, Sir.

Supply of electricity for agricultural purposes.

740—

*968 Q.—SRI T RAMACHANDRA REDDI :—Will the Hon. the Minister of Electricity and Social Welfare be pleased to state :

(a) whether the Government propose to supply Electricity for Agricultural purposes for the villages in

Putlur, Yellanur and Narpala firkas (Anantapur District) which are entirely depending upon well irrigation, and

(b) if so, when?

THE HON SRI G LATCHANNA —

(a) and (b) A scheme for extension of supply of electricity to Pulivendla and other villages which includes Chintakayamanda, Goddumarri and Singavaram villages in Putlur firka and Patapalle village in Yellanur firka is under the consideration of the Chief Engineer (Electricity) A scheme for extension of supply of electricity to Putlur, Kadavakallu, Cherlopalli, Surepalle, etc., villages in Putlur firka has been investigated and found to be unremunerative. A scheme for extension of supply to Narpala firka will be investigated soon. Extension of supply to the rest of the villages in Putlur and Yellanur firkas could not be formulated as no adequate loads justifying the extension were forthcoming from these villages.

పులివెండ్ల గ్రామంనుంచి పుట్లూరు ఫిర్కాలో ఉన్న చింతకాయమండ, గొట్టుమర్రి, సింగవరం, ఎల్లనూరు ఫిర్కా పాతపల్లి గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లయికిగాను పెద్ద స్కీము 4,36,800 చీఫ్ ఇంజనీరు ఆఫీసులో పరిశీలనలో ఉన్నది. ఈ స్కీము 850 పంపు సెట్లకు ఉద్దేశింపబడింది తరువాత పుట్లూరు ఫిర్కా గ్రామాలు, పుట్లూరు, కరవకల్లు, చిర్రేపల్లి, సూరేపల్లి గ్రామాలకు ఒక స్కీము తయారుచేయబడి రెమ్యూనరేటివుగా లేదని వదలివేయబడింది. పునః పరిశీలనకు పంపబడింది. పుట్లూరు, ఎల్లనూరు ఫిర్కాలలో మిగిలిన గ్రామాలకు వినియోగ అవకాశాలు వచ్చినవెంటనే వాటిని పరిశీలిస్తాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈ స్కీములు ఎన్ని రోజులనుండి పరిశీలనలో ఉన్నాయి? శాంక్షను అయినవి ఎప్పుడు అమలు జరుపుతారు?

THE HON. SRI G. LATCHANNA :—పరిశీలనలో ఉన్నవి అంటే శాంక్షను అయినవనే ప్రశ్న కాదు. రెండు మూడు మాసాలలోనే ఆ స్కీములు ప్రభుత్వానికి పంపబడవచ్చును.

SRI PILLLAMARRI VENKATESWARLU :—ఈ మూడింటిలో ఏది శాంక్షను అయినది? ఒకటికూడా లేదా?

[6th April 1956

THE HON., SRI G. LATCHANNA :—ఇవి పరిశీలన చేయబడుతున్నవని మరొకసారి మనవిచేస్తున్నాను.

Bridge over the Gundlakamma River.

741—

*393 Q.—SRI G. YELLAMANDA REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

the stage at which the construction of bridge over the Gundlakamma River on the Vinukonda—Kurichedu Road is at present ?

THE HON SRI N. SANJEEVA REDDI :—

There is no proposal at present to construct a bridge across the Gundlakamma river on the Vinukonda—Kurichedu Road The matter has now been taken up with the Additional Chief Engineer (Highways).

Dam on Vangaperu River.

742—

* 1001 Q.—SRI P. BIAPA REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether the Government are aware of the fact that the public are experiencing hardship during rainy season for lack of a dam on Vangaperu River on the Road between Bukkapatnam and Penukonda ; and

(b) whether the Government propose to construct a road dam in the near future ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) The matter is under consideration.

State Co-operative Financial Corporation.

743—

* 1289 Q.—SRI PRAGADA KOTAYYA :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state :

6th April 1956]

(a) whether the Government propose to organise a State Co-operative Financial Corporation to finance the Co-operative Handloom sector on the lines suggested by the Andhra (State) Handloom Weavers' Co-operative Society, and

(b) if so, when ?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) and (b) The matter is under consideration of the Government.

Black topping the Highways Road in Pattikonda Town.

744—

* 549 Q.—SRI G. SURYANARAYANA .—Will the Hon. the Deputy Chief Minister be pleased to state ,

(a) whether the Government are aware of the fact that the decision of black topping the Highways Road in Pattikonda Town in Kurnool District has been stopped, though the consolidation of metalling the said road was completed five years back , and

(b) if so, the reason therefor ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) The work could not be completed in 1951 owing to the default of the contractor. It has however been completed by the end of January 1956.

SRI S. VEMAYYA :—1951 లో ఇవ్వబడినవని 1956 వరకు drag అవుటకు కారణము ఏమిటి ? ప్రభుత్వం దీనికి సంబంధించిన వారిమీద చర్య తీసుకొన్నారా? తీసుకొనకపోతే ఇకమీదటనైనా తీసుకుంటుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—1956 కు అయినా పూర్తి అయినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తు ప్రశ్నవేస్తే బాగా ఉండేది. ఆ విషయము ఆలోచిస్తాము.

Sri G. NAGESWARA RAO :—తాలూకాలలో Highways శాఖ వారు రోడ్డుపనులు కంట్రాక్టర్లకు ఇవ్వడమువల్ల రోడ్లు నాలుగు రోజులకు పాడుఅవుతున్నవి కాబట్టి department వారు తీసుకుంటారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—అయిపోయిందంటే ఇవి ఎట్లా తీసుకోడమో నాకు అర్థము కావడము కాలేదు.

SRI S. VEMAYYA:—ఈ కంట్రాక్టు ఇంత ఆలస్యముగా అయినందుకు తప్పు ఎవరిదో వారిమీద చర్య తీసుకుంటారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—తీసుకోలేదని చెప్పలేదు. కంట్రాక్టరు తప్పువల్లనే ఆలస్యం అయింది అన్నాము. చర్య తీసుకున్నారా అని వేరే ప్రశ్నవేస్తే దానిపై జవాబు చెప్పగలము.

SRI V. VISWESWARA RAO :—ఈ రోడ్డు 5 సంవత్సరాలకైనా పూర్తిఅయినందుకు సంతోషమే. కంట్రాక్టర్లు తారు రోడ్డుకు ఇన్ని సంవత్సరాలు తీసుకుంటున్నారు. వారికి estimates కన్న ఎక్కువ డబ్బు ఖర్చు అగుతున్నది. అది పరిశీలిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—జనరలుగా పరిశీలిస్తాము.

Appointment of Deputy Chief Accountants in the Electricity Department.

745—

* 1222 Q.—SRI P. GOPALU REDDI :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state ;

(a) whether it is a fact that Government have not appointed so far all the 24 candidates selected for the appointment of Deputy Chief Accountants in the Electricity Department ;

(b) if so, the reasons therefor , and

(c) when will they be appointed ?

THE HON. SRI G. LATCHANNA :—

Out of the 24 candidates selected in July 1955, the Government approved and appointed the first 12 candidates on training. As regards the other 12 candidates, the Government are examining the question of revising the rules of recruitment so that posts may be reserved for members of

the Backward Classes, Harijans and Scheduled Tribes. After the rule is revised, fresh selection will be made. Under the existing rules, training can be given to direct recruits for one year in the Accounts Branch of the Electricity Department only. The Chief Engineer (Electricity) has proposed that the direct recruits may be given training for 6 months in the Electricity Department and for the remaining 6 months in the Public Works Department, Forest Department, Treasuries and the Office of the Accountant General. Pending approval of this proposal of the Chief Engineer (Electricity), he has been directed to arrange for the training of the 12 candidates in the Electricity Department

Irrigation sources in Rayalaseema.

746—

* 766 Q.—SRI P. BASI REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether the Sub-Committee appointed by the Planning Commission to investigate into the Irrigation sources in Rayalaseema has submitted its report to the Commission ;

(b) if so, whether the same has been received by the Government ; and

(c) if so, what the chief recommendations of the Committee are ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) and (b) It is presumed that the member refers to the Bhattacharya Committee which visited in 1953 the scarcity areas in the composite Madras State The Committee's report was received by the composite Madras State.

(c) The recommendations of the Committee are briefly as follows :—

(1) The K. C. Canal should be remodelled.

(2) The Government of India should sanction a loan of Rs. 75 lakhs for speedy execution of the Upper Pennar Project.

(3) 38 tanks in Rayalaseema should be restored under G M. F. Programme on a loan basis and 5 tanks of the same area should be restored on loan-cum-subsidy basis from the Government of India.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఈ రికమండేషను ఏవేవి ఎంతవరకు అమలుజరిపినారు.

THE HON. SRI N. SANJEEVA REDDI:—దాదాపు అన్నీ అమలు జరుగుతూ ఉన్నవి. K. C. Canal, Upper Pennar పని పూర్తి అగుచున్నది. Tank restoration పనికూడా తీసుకొంటాము.

SRI S. VEMAYYA:—వారి సిఫార్సులు K. C. Canal remodelling అన్నారు. అంటే సిమెంటు చెయ్యడమేనా లేక క్యూసెక్కులు పెంచడము వగైరా కూడా చేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—వారి రికమండేషను ప్రకారము capacity full గా నీళ్లు flow up చెయ్యవలెనని 3000 క్యూసెక్కుల నీరు పారేటట్లు చేస్తున్నాము.

SRI P. BASI REDDI :—38 Tanks repair చెయ్యవలెనని చెప్పినారు. ఇంతవరకు అందులో ఎన్ని చేసినారు ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—అన్నీ 38. ఏ stage లో ఉన్నవో ప్రత్యేకంగా చెప్పలేను. ప్రత్యేక ప్రశ్న వేస్తే కావలసిన సమాచారాన్ని సభవారికి అందజేస్తాను

SRI S. RANGANATHA MUDALIAR :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Commission recommended any irrigation sources for Chittoor district ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

Naturally ; Chittoor also is part of the scarcity area, and Chittoor will have its share.

6th April 1956]

SRI S. RANGANATHA MUDALIAR.—What are the sources recommended by the Commission, Sir?

THE HON. SRI N. SANJEEVA REDDI.—I have the information here. But since it is a four-page matter I am not expected to read it. If you want I shall place it on the Table of the House.

SRI PILLALAMARRI VENKATESWARLU.—Mr. Speaker, Sir, will you please ask the Minister to place it on the Table of the House.

MR. SPEAKER.—Yes, it will be done.

THE HON. SRI N. SANJEEVA REDDI:—Oh, yes.

SRI PILLALAMARRI VENKATESWARLU:—Please put it on the Table of the House. K.C. Canal widen చెయ్యడమా లేక cement చెయ్యడమా ఆ కమిటీ రికమండేషను?

THE HON. SRI N. SANJEEVA REDDI:—వారి రికమండేషన్లు తూ.చా. తప్పకుండా చేసినామని చెప్పను. 6000 క్యూసెక్కులు పారవలెనని, కావలి కన్నూరు కెనాల్సుకు నీరు పంపాలని సిపార్సులో ఉన్నదిగాని దానికి ఎక్కువ నీరు సరఫరాకు 3000 క్యూసెక్కులు carry చెయ్యడానికి తగినట్లుగాపనిచేస్తున్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—దర్శి, పొదిలి తాలూకాలు వారు tour చేసినారు. అదికూడా scarcity ఏరియా కనుక దానిని గురించి proposals ఏమైనా ఉన్నవా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఈ ప్రశ్నకు సంబంధము లేదు. Scarcity areas చాలా ఉన్నవి. ఇవికూడా తరువాత వస్తాయి. వీటిని కూడా రాయలసీమతో చేర్చుకొనడానికి ప్రయత్నించేస్తే తరువాత వస్తాయి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—భట్టాచారి కమిటీ రిపోర్టు మాకు అందజేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—బటాచారి కమిటీ రిపోర్టు అని presume చేసుకొని answer చెబుతూ ఉన్నాను. NO. No అని ఉండవచ్చును. It is presumed it must be so. That is why I am giving all the information I have.

[6th April 1956

SRI L. LAKSHMANA DAS:—అధ్యక్షా, ఇప్పుడు కమిటీ వేశారు. చాలా బాగుంది. ఇదేవిధంగా రాష్ట్రం మొత్తంపైన backward areas లో irrigation గురించి ప్రత్యేకంగా ప్రభుత్వం ఒక కమిటీని వేసి విషయాలను తెలుసుకొనడానికి ప్రయత్నం చేస్తుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఇది మనంవేసే కమిటీ కాదు బట్టాచారి కమిటీని All India Scarcity ప్రాంతాల్లో పరిశీలనచేయడానికి పంపారు. కాబట్టి రాయలసీమకుగాను వాళ్లను పంపలేదు Province లో ఉన్న scarcity areas అన్నిటిని పరిశీలనచేయటానికి పంపినారు. శ్రీకాకుళంకూడా scarcity area నే. వాటినిగురించికూడా రిపోర్టులో వ్రాసివుంటారనుకొంటాను. ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలనుగురించి ఏమి వ్రాశారో మీకు information ఇస్తాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఆ బట్టాచారి కమిటీ రిపోర్టు publish చేయడానికిగాని దానిని మనసభ్యులకు supply చేయటానికి గాని వీలుందా ?

THE HON. SRI N. SANJEEVAREDDI:—I think so. There shall be no secrecy about it. పరిశీలనచేసి చూస్తాం

SRI S. VEMAYYA :—ఇప్పుడు K. C. కెనాలు remodel చేసే విధానం ఎక్కడైనా ఉందా ? దేన్ని పురస్కరించుకొని ఇంజనీర్లు ఈ విధంగా చేయాలని సలహా ఇచ్చారు ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇది ఎక్కడైనా ఉందా అంటే నాకు ప్రశ్నే అర్థంకాలేదు. K. C. కెనాల్ was intended to carry 3000 cusecs of water. ఇప్పుడున్న ప్రకారం maximum capacity పోవడానికి వీలులేకపోయింది. లీకేజి ఎక్కువగాఉంది అంతా రివరుకు పోతుంది. మూడులక్షలకుపైన కావాల్సినసాగు లక్షఎకరాలు మాత్రమే సాగవుతుంది. నీరు Cuddapah వరకు పోవడంలేదు. Wastage అవుతుంది కాబట్టి 3 లక్షల ఎకరాలకు పంచడానికి అవకాశంలేదు. ఈ లక్షఎకరాలుకూడా చాలదెబ్బ తింటున్నాయి. ఈ రకంగా దీనిని లైనింగు చేయడంవల్ల leakage లేకపోవడమే కాకుండా greater quantity of water carry చేస్తుందని ఇంజనీయర్లంతా అభిప్రాయపడి దానిని రికమెండుచేశారు.

SRI S. VEMAYYA :—ఇప్పుడు అక్కడ cement slabs వేసే ట్టుంది. అది ఊడిపోవచ్చు. దరిమిలా పెద్దవర్షంవల్ల దెబ్బతినవచ్చు. Waste

కావచ్చు, కాబట్టి ఇంతకు పూర్వం ఎక్కడఅయినా దీనిని లైన్సు తీసుకొని చేస్తున్నరా లేక దీనిని కొత్తగా చేస్తున్నారా ? ఎక్కడఅయినా ఇటువంటి irrigation system ఉందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—చాలాచోట్లఉంది. అయితే నాకంత All India experience లేదనుకోండి, But I have seen Ganges canal, హరిద్వారం. ఆ ప్రక్కనపోతున్నప్పుడు complete గా లైను చేసినారది. ఈ లైను చేయటంవల్ల అదే కెనాల్ 2, 3 times ఎక్కువ carry చేస్తుంది. Widen చేయవలసిన అవసరంగాని deepen చేయవలసిన అవసరంగాని లేదన్నారు. ఎక్కువ speed వస్తుందని, same channel will carry double the water అని వారి అభిప్రాయం.

SRI G. NAGESWARA RAO :—అధ్యక్షా, కమిటీ recommendations లో Grow More Food Scheme కూడాఉంది. అయితే ఈ స్కీము క్రింద రాయలసీమలో ఎంత భూమి సాగులోకి వచ్చిందో ముఖ్యంగా Waste lands ఎంతో సెలవిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI .—ఇది చాలా పెద్ద ప్రశ్న. ఈ ప్రశ్నకు Information తెప్పించడానికే కొన్ని నెలలు పట్టుతుంది. కొంతమంది ఆఫీసర్లు దానికి కృషిచేయాలి. అలాంటి ప్రశ్నను సప్లిమెంటరీ ప్రశ్న క్రిందవేస్తే నేనుకాదు మరెవరూ చెప్పలేరు.

SHORT NOTICE STARRED QUESTIONS.

Ex-Criminal Tribes in Rayalaseema Districts.

736-A.—

S. N. Q. No. 1308-F. Q.—SRI M. RAJARAM :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether it is a fact that the 'Boyas' are classed as Ex-Criminal Tribes in Rayalaseema Districts ,

(b) if so, from when ; and

(c) whether the Government will place the G.O. on the subject on the Table of the House ?

THE HON SRI G. LATCHANNA :—

(a) Yes, Sir.

(b) 6th March, 1952.

[6th April 1956

(c) The records which relate to the Madras Government have to be called for. A copy of the Order cannot be placed on the table of the House at such a short notice.

A. అవునండి.

B. 1952, మార్చి 6 వ తేదినుండి

C. ఈ G. O. Composite Madras State కు చెందినది. ఇప్పుడు మద్రాసు ప్రభుత్వంలో ఉంది. Short notice వల్ల దాన్ని తెప్పించడానికి తగిన వ్యవధిలేదు.

SRI S. VEMAYYA :—ఈ ప్రశ్న వేసి చాలా రోజులయిందను కుంటాను. అప్పటినుంచికూడా మద్రాసు ప్రభుత్వంతో Correspond చేసి చర్యలు తీసుకోవడానికి ప్రయత్నంచేసిందా ?

The Hon. Sri G. LATCHANNA:—ఇది Short notice question.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, 1952 నుంచి G. O. ఉందని చెప్పుతున్నారు. అంతక్రితముకూడా వాళ్లను Criminal Tribes గా ట్రీట్ చేయలేదు కాబట్టి ఆ విషయం ఆలోచించి ఆ లిస్టులోనుంచి తొలగించ టానికి పూనుకొంటారా ?

THE HON. SRI G. LATCHANNA :—లిస్టునుంచి తొలగించడం కాదు. Ex-criminal అనే పేరు మన నాగరికతా ప్రపంచానికి సవ్యంగాలేదని ఉద్దేశించి విముక్తజాతులు అని నామకరణం చేయబడ్డది.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా, Ex-criminal అనేపేరు సరిగ్గాలేదు గనుక దానిని అట్లాగేపెట్టి వీళ్లకు మరొక పేరు పెట్టుతున్నారా ? అసలు ఆ పేరు పూర్తిగాతీసేయటానికి పూనుకొంటారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఆ పేరు తీసివేయడానికే ఇటువంటి ప్రయత్నాలు కాని, నామకరణం ఏది బాగున్నది అని కాదు, ఏ యే తరగతులవారు ఎటువంటి ఆర్థిక సాంఘిక వ్యవస్థలలో ఉన్నారు అనే classification లో బోయలు ex-criminal తరగతిలో నున్నారు. వారికి ప్రత్యేక రక్షణలు యివ్వడానికి ఉద్దేశింపబడి వీరు ఆ జాబితాలో చేర్చబడ్డారే కాని, ఆ జాబి

6th April 1956]

తాలోచేర్చి అదేస్థితిలో ఉంచాలనే ఉద్దేశంతో జరిగినటువంటి classifications కావు ఇవి.

SRI N. K. LINGAM :—ఈ బోయీలు రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో వారు దొరలని ఆ ప్రాంతంలో రాజ్యంచేసినట్లు కొన్ని విషయాలు చరిత్రలలో రుజువవుతున్నాయి. అటువంటివారిని దొంగలని నిర్ణయించడానికి ప్రభుత్వానికి ఎందుకు తోచింది ?

THE HON. SRI G. LATCHANNA :—మనకు ఇప్పుడు ఉన్న ప్రతి వర్గంలో ఎవరో ఒకరు, ఏనాడో ఒకప్పుడు చక్రవర్తులు రాజులు అయిఉన్నారు. కాదని ఎవరూ చెప్పడానికి అవకాశంలేదు.

SRI V. VISWESWARA RAO .—అధ్యక్షా, వారిని విముక్తజాతులనో ex-criminals అనో చెప్పేదానికన్నా వాళ్ల caste లోని వాళ్లను పిలిచి వాళ్ల. ఆర్థిక సాంఘిక సమస్యలను పరిష్కరించటం మంచిదని మంత్రిగారు ఆలోచిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—సాంఘికంగా, ఆర్థికంగా ఉపేక్షింపబడి కాస్త హీనస్థితిలోఉన్న ప్రజలను వేరువేరు తరగతులుగా classify చేసి ఆయావర్గాలకు ఎటువంటి రక్షణలు ఇవ్వాలి, ఏఏ విధంగా వారు కృషిచేస్తే మిగతా సమాజంతోపాటు సమానస్థాయినిఅందుకోగల్గుతారు, అనిఉద్దేశించి ఈ Classifications అన్నీ జరిగాయికాని ఇప్పుడున్న పరిస్థితులలో బయటనున్న ప్రజలు మమ్మల్ని ఫలానా class లో చేర్చి మాకు ప్రయారిటీసు ఇవ్వండి అనే అందోళన చేస్తున్నారు. దానివల్ల వారికి చాలరక్షణలు, సౌకర్యాల నిచ్చి వాళ్లను అభివృద్ధి పరచటానికి జరుగుతున్న ప్రయత్నాలే ఇవి. కాని మరి బోయసంఘంవారు మాకా class లో వద్దు, మేము Advance class లోనే చేర్చుకోబడవలయునన్నట్లయితే ప్రభుత్వం పరిశీలించడానికి ఏమీ అభ్యంతరంలేదు.

SRI A. KALESWARA RAO :—ఈ criminal tribes అనే పేరు ఇదివరకు బ్రిటిషు ప్రభుత్వంవారు పెట్టినటువంటిది. దానిని మన కాంగ్రెసు ప్రభుత్వంవారు తీసివేసినమాట నిజమేనా ? దానిని తీసివేసిన తరువాత, వాళ్లను పోలీసులు పోయి రాత్రిపూట లేపడం, అట్లాంటివన్నీ పోయినవిగదా ? ఇప్పుడు ప్రభుత్వానికి వాళ్లను బాగుచేయటం అనేదేనా ?

THE HON. SRI G. LATCHANNA :—Ex-criminals కు సంబంధించిన చట్టాలు, వారిమీదఉన్న నిర్బంధవిధానాలన్నీ రద్దుచేయబడ్డాయి. అయితే ఇప్పుడు ex-criminal tribes మాత్రమే కాకుండా ఏయొక్క వర్గానికి

కులానికిచెందినా habitual offenders అనేవారుంటారు. రెండు మూడు మారులు శిక్షింపబడిన వ్యక్తులుగాని కుటుంబాలుగాని ఎక్కడైనా ఉంటే, ex-criminals నే కాదు ఏవర్గాలలో ఉన్నా అటువంటి వారిమీద పోలీసు నిఘా ఉంటుందిగాని ex-criminal tribes అని అందరిమీద నిఘా ఉండటం అనేది ఇప్పుడు ప్రభుత్వం రద్దుచేసింది. రద్దుచేసి వారికి కొన్ని ప్రత్యేక సౌకర్యాల కొరకు కాలనీలు ఏర్పాటుచేసిఉన్నారనే సంగతి గౌరవసభ్యులు గమనించి ఉంటారనుకుంటాను.

SRI B. SANKARAIH.—ఇప్పుడు ఒక కులాన్నంతా ఆవిధంగా ex-criminals అని పిలవటం సరికాదని, అందువల్ల దానిని పునరాలోచించి ముందు అటువంటిదిలేకుండా చేస్తారా?

THE HON. SRI G. LATCHANNA.—ఇప్పుడు Ex-criminal అనే పదప్రయోగాన్ని తీసివేశాము అని మనవి చేశాను.

SRI G. NAGESWARA RAO.—అధ్యక్షా! మొన్న ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారు Boyas ను Scheduled Castes క్రింద పొరపాటున చేర్చటం వల్ల షెడ్యూల్డు జాతుల జన సంఖ్య 1,50,000 పెరిగిందని వారిని Backward Class లో చేర్చారని. అందువల్ల యిప్పుడు 1,58,000 తక్కువయిందని, రెండు రిజర్వు సీట్లు తగ్గాయని చెప్పారు. ఇప్పుడు లక్షన్న బోయాలను ex-criminal tribs లో చేర్చారా అని అడిగిన ప్రశ్నకు, ఔను 52 లో చేర్చారు అని చెబుతున్నారు. ఇప్పుడు Backward classes లో చేర్చారా. లేక ex-criminal tribes చేర్చారా? అసలు ఈ బోయాలను పొరబాటు షెడ్యూల్డు జాతులలో చేర్చడం జరిగిందా లేదా? ఇదంతా చాలా Confusing గా ఉంది, మంత్రిగారు దీనిని వివరిస్తారా?

THE HON. SRI G. LATCHANNA:—ఈ ప్రశ్న వేరు. కానీ Scheduled tribes, scheduled castes కు కలిపి ఒక రిజర్వేషన్ ఉంది. తర్వాత Backward Class కు రిసర్వేషన్ ఉంది. అందువల్ల గౌరవ సభ్యులను కొన్నటువంటి అనామిలీ అందులో లేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA.—దొంగబోయలు అనే పేరుతోనే వాళ్లకు అన్ని సౌకర్యములు ఇస్తున్నారు. బోయలకు దొంగ బోయలు అని discriminate చేసుకుంటేనే వాళ్లకు సౌకర్యాలు ఇవ్వకుండా చేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వమువారు ఆలోచించి ఆ G.O. ను ఏమైనా మారుస్తారా?

THE HON. SRI G. LATCHANNA :—దొంగ అనే పదాన్ని తొల గించడము అయింది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—దొంగ అనే పదాన్ని తీసివేశారు. కాని ఆజిల్లాలో వారు దొంగబోయలు అని వ్రాసుకుంటేనే చేస్తున్నారు. లేనిచో వీరు బోయలు కాదు అంటున్నారు. కనుక వీరు దొంగ బోయలుకు మాత్రమే సౌకర్యాలు ఇస్తారు. బోయలకు ఇవ్వము అని రిజెక్టుచేసినవి ఎన్నో ఉన్నాయి.

THE HON SRI G. LATCHANNA :—అటువంటి కేసులేమైనాయుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే ఆలోచిస్తాము.

SRI S VEMAYYA :—అధ్యక్షా, దానికి సంబంధించి ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఒక G.O. ఉన్నది. అది మన ఆఫీసుల్లో లేకపోవడానికి కారణము ఏమిటి ? తెప్పించడానికి ఏమైనా అభ్యంతరము యున్నదా ?

THE HON. SRI G. LATCHANNA :—తెప్పించడానికి అభ్యంతరము లేదు కొన్ని కొన్ని files కాపీలుతీసి మనకు వచ్చినాయి. ఇది Common కు సంబంధించినది. గౌరవ సభ్యులు ఎవరుఅయినా ఇప్పుడు ప్రశ్నిస్తారని చెప్పియుంటే కాపీలు తెప్పించియుండే వాళ్లము.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, ex-criminal ను విముక్త జాతులని మంత్రిగారు చెప్పారు. ఎందువల్ల ఆ విధంగా చేయవలసి వచ్చింది.

THE HON. SRI G. LATCHANNA :—మూడు తరగతులుగా విభజించి వాళ్లకు కొన్ని రక్షణాలు కలుగచేశాము. మనం పెద్ద తరగతి list లోవేసి మిగతా రక్షణాలు రమ్మనమంటే అది G.O. లో లేదు.

Supply of Electricity to Patapatnam Town in Srikakulam District.

736-B.—

S.N.Q. No. 1307-D. Q.—SRI P. GUNNAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether the Government decided to supply electricity to Pathapatnam Town in Srikakulam District ;

(b) if so, when the electricity would be actually supplied to Pathapatnam Town ;

(c) whether the Government propose to supply Electricity to any other villages in Pathapatnam Taluk, and

(d) the names of the villages proposed?

THE HON. SRI G. LATCHANNA.—

(a) The answer is in the affirmative.

(b) As expeditiously as possible.

(c) and (d) There are no proposals at present

సాధ్యమైనంత త్వరలో అమలు జరుపడానికి నిశ్చయించపడ్డది. ఆ పరిసర గ్రామాలకు సంబంధించి ఇంతవరకు ప్రభుత్వము ఎటువంటి స్కీము ఆమోదించలేదు.

SRI L. LAKSHMANA DAS:—అధ్యక్షా, టెక్కలిలో డుడుమా కరెంటు యున్నది. టెక్కలి నుంచి పాత పట్టణము 20 మైళ్ల దూరముయున్నది. టెక్కలి నుంచి పాత పట్టణమునకు ఒక line connect చేసే దానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

THE HON. SRI G. LATCHANNA:—దానికి సంబంధించిన మెమోరాండం ఇంజనీయరు గారికి పంపబడ్డది. పరిశీలనలోయున్నది.

SRI L. LAKSHMANA DAS:—అధ్యక్షా, పాతపట్టణం తాలూకాలో ఉన్న నదుల నీటిని ఉపయోగించుకోవడానికి అవకాశము యున్నది. ప్రత్యేకంగా ఆ తాలూకాలో పరిశీలనచేసి, వెంటనే, ఎలక్ట్రిసిటీని, హెచ్చుగా అంతా కాదని ఆ ప్రాంతములకు సప్లయి చేయడానికి ప్రయత్నిస్తారా?

THE HON. SRI G. LATCHANNA:—ఆ తాలూకాలే కాదు, అన్ని తాలూకాలకు సప్లయి చేయడానికి ప్రయత్నము చేస్తున్నాము.

SRI N. K. LINGAM:—అధ్యక్షా, ఈ ఎలక్ట్రిసిటీని జిల్లాల వారీగా అమలుజరపడానికి కొంత ఇబ్బందిగా ఉన్నట్లుంది. అందువల్ల ప్రభుత్వంవారు ఒక advisory committee ని వేసి ప్రతి జిల్లాకు ప్రతి తాలూకా సక్రమంగా పంపిణీ జరిగేట్లు చూస్తారా?

THE HON. SRI G. LATCHANNA:—Advisory Committee ని వేస్తే, అందులో ఎంతమందిని వేయాలి? 10 మందిని వేస్తే, మిగిలిన జిల్లాలో పని సరిగా చేయక వారి జిల్లాలోనే చేసుకోవచ్చును. ఇది చాలా కష్టం. అందువల్ల ఇది చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయము.

SRI L. LAKSHMANA DAS :—మంత్రిగారు అన్ని తాలూకాలకు సప్లయి చేస్తాము అంటున్నారు. వ్యవసాయానికి సంబంధించినంతవరకు పాత పట్టణము తాలూకాకు హెచ్చుగా విద్యుచ్ఛక్తి సప్లయి చేస్తే, నీటివాగులలో నుంచి నీరుతోడుకుంటారు. అందువల్ల దాని విషయం ప్రత్యేకంగా ఆలోచిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA —డెల్టా ఏరియాలకు ఇవ్వవలసిన ప్రాధాన్యం ఇస్తున్నాము. అదేవిధముగా భావులమీద ఆధారపడి, కొంచెం వెనుకబడిన ప్రాంతాలకుకూడా ఇవ్వవలసిన ప్రాధాన్యము ఇస్తున్నాము. అందువల్ల అన్నింటికీ ఇవ్వవలయునని ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

SRI P. SREERAMULU —అధ్యక్షా, గత సంవత్సరములోనే, sanction అయిన స్కీములు చాలా యున్నాయి. ఈ సంవత్సరంలో చాలా పరిశీలనలో యున్నవి. వాటిని వెంటనే అమలు జరుపుతారని మంత్రిగారు చెబుతున్నారు. దీనికి సంబంధించినంతవరకు ధనము మంజూరు చేయుటలో ఈ సంవత్సరం చాలా వరకు తగ్గించారు. దానినిగురించి ప్రజలలో చాలా అనుమానములు బయలుదేరినాయి. 1955-56 సంవత్సరం sanction అయిన వాటికి ముందు ఇచ్చేందుకు ప్రభుత్వము వారు ఆలోచిస్తారా?

THE HON. SRI G. LATCHANNA :—ప్రభుత్వం చేస్తున్న దానిని గురించి సభ్యులు గమనించి ఉంటారని అనుకొంటాను. నాగార్జునసాగర్ ఎలక్ట్రిసిటీ సప్లయికి అయ్యే ఖర్చు ప్రోగ్రాంగనీసు సంబంధించి అయ్యే ఖర్చు, గవర్నమెంటువారు loan ద్వారా పుచ్చుకొని చేస్తున్నారు. గత యేడాదికంటే ఈ యేడాది క్రమేణా, సరఫరా తగ్గుతుంది అని అపోహపడటానికి ఏ మాత్రం అవకాశము లేదని మనవిచేస్తున్నాన.

[NOTE :—An asterisk* at the commencement of a speech denotes revision by the Member]

II. MOTION CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

(1) Re : *Letting of water for second crop in Godavari Central Delta area.*

SRI G. NARASIMHAMURTHI :—అధ్యక్షా, ఏప్రియలు 15వ తేదితో గోదావరి సెంట్రలు డెల్టాలో water supply పూర్తి అవుతుంది. దానిని

Sri G. Narasimhamurthi] [6th April 1956

గురించి ప్రభుత్వానికి ఒక ప్రశ్న పంపించాను. అది ఇంతవరకు రాలేదు. కాబట్టి దానిని ఇప్పుడు మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ సంవత్సరము రెండవ పంటకు additional area నిర్ణయించడములో చాలా జాప్యము జరిగినది ఈ నిర్ణయము ఫిబ్రవరి నెలలో రావడముచేత trans-plantation ఆలస్యముగా జరిగింది. ఫిబ్రవరి 15 వ తేదీతో కాలువలలో నీరు కట్టివేస్తారు. అందువల్ల దానిని 20 వ తేదీవరకు అయినా పొడిగించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Mr SPEAKER :—You are calling attention of the Chief Minister on the subject All right, the Minister will take notice of it.

(2) Re *Non-payment of salary for the month of January 1956 to the Elementary aided school teachers in Anantapur District.*

Sri C. SUBBARAYUDU .—Sir, I rise on a point of information, Sir,

Elementary Aided Schools లో జనవరి నెల జీతములుకూడా అందలేదు. అందుకు నేను 10, 12 రోజుల క్రితమే ఒక short notice question ఇచ్చినాను. అది ఇంతవరకు రాలేదు.

Mr. SPEAKER :—Short notice question will be answered only when the concerned Minister agrees to answer it as a short notice question For the mere reason that you call it as a short notice question it won't become a short notice question. It is an ordinary question. Perhaps the Hon. Minister could not give you information at short notice. It will come in due course.

Sri C. SUBBARAYUDU :—దానినిగురించి మంత్రిగారు ఏమైనా చెప్పగలుగుతారేమో అని అడుగుతున్నాను.

The Hon. Dr. B. GOPALA REDDI :—జ్ఞాపకములేదు. ఆ విషయము ఏమిటో చెప్పండి ఆలోచిస్తాము.

Sri C. SUBBARAYUDU :—అనంతపురం జిల్లాలో Aided Schools లో teachers కు జనవరి జీతములు ఇంతవరకు రాలేదు. తరవు ఆ

మాదిరిగా జరుగుతున్నది. ఇంతకుముందు దీనిని ముఖ్య మంత్రిగారి దృష్టికి రెండు పర్యాయములు తీసుకురావడము జరిగినది దీనిని మంత్రిగారు ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—వెంటనే వివరాలు తెలుసుకొని ఆలోచిస్తాము.

MR. SPEAKER .—If it is one calling the attention of the Minister it can be done only by previous intimation in writing to the Speaker All right, an exception has been made in your favour to-day.

(3) Re : *Giving concession to B. Sc., candidates with respect to proficiency in English.*

SRI A. KALESWARA RAO :- స్పీకరుగారు నాకు ఈ అవకాశము ఇచ్చినందుకు వారికి వందనములు అర్పిస్తున్నాను. ఈమధ్య B. Sc., pass అయినవారు, పాఠశాలలో ఇంగ్లీషు భాషను బోధించుటకు వీలులేదని ఒక G.O. issue చేశారు. అయితే చాలామంది ఉపాధ్యాయులు ఇదివరకే ఇంగ్లీషు చెబుతూయున్నారు. అటువంటి వారికైనా 5 సంవత్సరములు అనుభవము యుంటే వాళ్లకు ఇంగ్లీషు బోధనకు అవకాశము ఇచ్చి, కొత్తగా వచ్చేవారికి అవకాశము ఇవ్వకపోయినా ఫరవాలేదు. అందువల్ల విద్యాశాఖా మంత్రిగారు దీనినిగురించి తగిన శ్రద్ధ తీసుకొని ఆలోచించవలయునని కోరుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—ఈ G. O. నేను వచ్చిన తరువాత pass కాలేదు. అంతకుముందే pass అయిందేమో అనుకొంటాను

SRI P. ANTHONY REDDI .—ఈ G. O. pass అయి 6, 7 సంవత్సములు అవుతున్నది.

THE HON. DR. B. GOPALA REDDI :—15, 20 యేండ్లనుంచి ఇంగ్లీషు బోధిస్తున్నవారికి ఇకముందుకూడా బోధించే అవకాశం ఇవ్వవచ్చును. తతిమ్మావారు B. A. అనర్సు లేక B. A. ఇంగ్లీషుపరీక్ష కావలయును. దీర్ఘకాలంగా యున్నవారికి exemption ఇవ్వడానికి ఆలోచిస్తాము.

SRI A. KALESWARA RAO :—5 యేండ్లు అనుభవముయుంటే ఇవ్వాలి

THE HON. DR. B GOPALA REDDI —అయిదేళ్లు చాలదు. 15 యేండ్లు అయినా యుండాలి. అయిదేళ్లు అంటే, 25 ఏండ్లకు సర్వీసులో ప్రవేశిస్తాడు. 30 యేండ్లకల్లా వారికి exemption ఇవ్వవలయునన్నమాట. అట్లా ఇవ్వడానికి వీలులేదు. కనీసం వారికి 40, 45 యేండ్లు వయస్సు అయినాయుండాలి. అందువల్ల 15 యేండ్ల సర్వీసు ఉన్నవారికి exemption ఇవ్వడానికి ఆలోచిస్తాను.

MR SPEAKER —That is not what he is saying. If a man has been teaching English for ten or fifteen years previously, should he not be given concession ?

THE HON DR. B GOPALA REDDI .—If it is for ten or fifteen years we can consider, but not for five years.

SRI S RANGANATHA MUDALIAR .—It is not desirable to give concession to B Sc., candidates, because their knowledge of English is very poor. (Laughter) Very, very poor. Their standard of English is the same as that prescribed for Honours students.

THE HON. DR B. GOPALA REDDI .– I am thankful to the Hon. Member for the information. (Laughter).

SRI N. VENKAYYA:—అధ్యక్షా ! ఈరోజుతో సమావేశము ముగుస్తుందా ? మళ్ళి సమావేశము ఏ తేదీనుండి ప్రారంభమవుతుందో తెలియజేయ గోరుచున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI .—ఈ సమావేసం యీ రోజుతో ముగుస్తుంది. మళ్ళి సమావేశం ఎప్పుడు ప్రారంభమవుతుందో ఆలోచించుతుందాము

(4) Re . *Ousting of aided elementary school teachers in Nellore Dt.*

MR. SPEAKER :—The Chief Minister will now make the statement he promised to make regarding the ousting of aided elementary school teachers in Nellore district.

THE HON. DR. B. GOPALA REDDI :—Teachers are appointed in the aided elementary schools on the basis of strength and average attendance. The strength for each teacher should, under the rules be 35 pupils and the average attendance be 20 pupils. The average attendance in a class

for a period of six months is taken into account for the purpose of deciding the need for appointment or continuance of a teacher.

In his proceedings, dated 30—4—1955 the Director of Public Instruction issued a circular requiring all District Educational Officers to instruct the managers of all aided elementary schools to obtain the permission of the District Educational Officer whenever appointment of additional teachers was found necessary for reason of increase in strength etc The Educational Officers were required to accord permission only when they were fully satisfied about the need for the additional teachers in the light of the average attendance of the school for the last six months. The District Educational Officer, Nellore thereupon reported that he found in some of the aided elementary schools that the management had employed more teachers more than what were actually required. He sought the instructions of the Director of Public Instruction as to whether he could fix the number of teachers for each school taking into consideration the average attendance of the school for the last six months. The Director of Public Instruction thereupon informed the District Educational Officer, Nellore on 31—5—1955 that he might fix up the number of teachers in each school in accordance with the average attendance. These instructions were conveyed to all other District Educational Officers also for necessary action.

In pursuance of the instructions of the Director of Public Instruction, the District Educational Officers have fixed the strength of schools and have instructed the managers of the schools employing superfluous teachers to issue three months' notice to such among them who are trained and to terminate the services of unqualified teachers.

There are 2,544 teachers in 867 aided elementary schools in the Nellore district. There is no information available as to the exact number of teachers served with such notices.

The action taken is with a view to put an end to the growing tendency on the part of the managements to show inflated attendance and getting increased grant for more members of the teaching staff.

The Director of Public Instruction has instructed the Deputy Inspectors at the same time to pay surprise visits to the schools. Where such notices have been issued to superfluous teachers and to submit proposals for the continuance of all or some of the trained teachers to whom notices have been served, if the schools showed definite improvement in attendance. In the case of Nellore district also, if the schools concerned show definite improvement in attendance there will be no retrenchment of the teachers. There will be normally no difficulty for absorption of the superfluous teachers who may be thrown out of employment. Even if some teachers are left still without jobs, they are likely to get employed in the new schools opened by the District Boards under the Five Year Plan

There can be no justification for the continuance of teachers who are clearly found to be superfluous. Adequate opportunities are also provided for the managements to improvement in attendance and justify the continuance of the teachers sought to be retrenched. There can therefore be no objection to the issue of notices to such superfluous teachers under these conditions.

ఇటువంటి పరిస్థితులలో instructions ఇవ్వబడినవి. ఎంతమందికి యీ instructions యిచ్చారో ఖాయిగా తెలియదు. కాని attendance కనుక improve అయినట్లయితే teachers ను retrenchment చేయవలసిన అవసరం లేదని అభిప్రాయపడుతున్నాను.

MR. SPEAKER —So there is no need for discussion. In view of the lengthy statement made by the Chief Minister on the subject I don't feel there is any need for a further discussion.

SRI S. VEMAYYA :—ఈ statement యొక్క కాపీలు మాకందరకూ పంపించినట్లయితే దాని వివరములు తెలుసుకొనేందుకు వీలుంటుంది.

MR. SPEAKER :—It will be published in the Press to-day.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా ! press లో నుండి ఐచ్చినవాటిని official గా authoritative గా తీసుకోరు. కనుక ప్రభుత్వంవారే పంపించినట్లయితే అది మేము D. E. O. ల దగ్గరకు తీసుకొనిపోయి దానికి వ్యతిరేకంగా ఎక్కడయినా జరుగుతోంటే సర్దుబాటు చేసుకొనుటకు వీలుగా ఉంటుంది. అందువల్ల ప్రభుత్వంవారు పంపిస్తే బాగుంటుందను కొంటున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—ఇందులో నేను కొత్తగా చేసినది ఏమీలేదు. 31 వ తేదీనాడు D. P. I. ఏ instructions ఇచ్చినారో అవన్నీకూడ D.E.O. ల దగ్గర ఉన్నాయి. దానిప్రకారంగా surprise visit చేయండి. ఈలోపుగా average attendance కనుక improve అయినట్లయితే ఆ teachers ను retrenchment చేయవద్దని వారు ఇచ్చిన instructions లో ఉంది. ఇదివరకు ఉన్న పద్ధతినే నేను కొంచెము విశదీకరించాను. క్రొత్తగా చేసింది ఏమీలేదు.

SRI PILLALAMARRI VENKATESWARULU :— క్రొత్తగా చేయలేదనుకోండి. కాని కొన్ని జిల్లాలలో దానికి వ్యతిరేకంగా జరుగుతున్నది. దానిని ఇదివరకు మంత్రిగారు దృష్టికి తీసుకొనివచ్చినాము.

MR. SPEAKER :—Government will certainly take action if rules are transgressed by any officers.

THE HON. Dr. B. GOPALA REDDI :—ఎక్కడైనా bogus attendance తయారుచేస్తుంటే దానిని పట్టుకొనుటకు గౌరవసభ్యులు ప్రయత్నం చేస్తే బాగుంటుంది Teachers ను retrenchment చేశారు అని బాధపడేదానికన్నా teachers లేకుండా, attendance లేకుండా జీతాలు తీసుకొంటున్నారు అని బాధపడితే బాగుంటుంది.

(5) Re : *Strike of hospital workers in the King George Hospital, Visakhapatnam.*

MR. SPEAKER :--On the next subject the Hon. Chief Minister will make a statement.

SRI R B. RAMAKRISHNA RAJU :—May I know what is it that is going on in the House now ?

MR. SPEAKER :—Two adjournment motions were given to me.

SRI R. B RAMAKRISHNA RAJU :—We were not told about it, Sir.

MR. SPEAKER :—When the motion for discussion of a matter of public importance was given to me I referred the matter to the Leader of the House. He promised to make a statement to enable me to consider where there is any need for a discussion. After the statement, he made now, I have ruled that there is no for a discussion

SRI G. YELLAMANDA REDDI —Sir, I gave notice for a discussion of the subject in the House and not asked the Chief Minister to make a statement on it.

MR. SPEAKER —You gave notice, but it is the Chair that decides whether there is any need for a discussion. Under the new rules there is a provision made for two hours discussion on all matters of public importance. If at the mere request of a member discussion is to proceed there will no end for discussions in the House, and no other business can be transacted. The Hon. Chief Minister, if there is any need, will make a statement about the strike of hospital workers in King George Hospital, Vizagapatam.

THE HON DR. B. GOPALA REDDI —The present strike notice has eleven demands. They are as follows .—

1. Reinstatement of Mr. M. Gurumurthi, T. Manickam, Nursing Orderlies and K. Gurumurthi, painter.

2. Withdrawal of all disciplinary proceedings pending against Donkayya, Suranna, Appa Rao, Kosambi, and 38 others, as the Union considers these proceedings are victimisation.

3. Providing immediate alternative housing accommodation of the employees living at present in the old A.R.P. quarters.

4. Immediate payment of service increments due to employees since 1954.

5. Immediate implementation of the agreed points contained in the minutes of the meeting held on 14—8—1955, 18—8—1955 and 21—8—1955.

6 No employees should be paid a basic wage of less than Rs. 30

7. Scales of pay are to be revised as follows, so on and so forth.—

Out of these, demands, Nos 3, 4, 6, 7 and 8 are old demands. It is reported that the workers referred to in the demands were discharged from service on account of the neglect of their regular duties and also after framing definite charges against them. Some of them have appealed to the Director of Medical Services and the appeals are under consideration. After the strike has commenced about 140 workers did not attend to their duties. The Superintendent, King George Hospital has appointed about 120 workers on emergency basis in the place of those who were absent, and the regular work of the Hospital is being carried on smoothly. The Commissioner of Labour and the Director of Medical Services have since submitted their joint report on the eleven demands contained in the present strike notice. The Director of Medical Services rang up the Secretary yesterday and informed that some public spirited persons intervened and pursuaded the workers to return to duty unconditionally. Secretary, Health Department contacted the Minister for Planning to-day. The Minister told the Secretary that many workers attended in the morning and they are coming in the afternoon also and going to interview the Minister The Superintendent will in all probability be sending a telegram about the position this evening or to-morrow morning.

ఇప్పుడు అక్కడ 140 మందికి 120మంది నిన్న ఉదయం, నిన్న మధ్యాహ్నం కూడా పనిలోకి వచ్చారు. నిన్న కళా వెంకట్రావుగారితో వారు చర్చించేఉంటారు.

ఊరిలోవున్న పెద్దమనుష్యులంతా ఈ విషయంలో శ్రద్ధవహించి వారిని strike విరమించమని కోరినారు. ఇటువంటి పరిస్థితులన్ని ప్రశాంతంగా జరిగిపోతున్నాయి. ఈ విషయమును Labour Commissioner గారు, D.M.S గారు విచారించి ఏవిధంగా పరిశీలనచేయుటకు అవకాశంవుంటుందో అది అంతా కూడ గమనిస్తారని ఆశిస్తున్నాను.

MR. SPEAKER.—The position is improving. Let us not worsen it by any further discussion here.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈరోజున అక్కడ ఉండే strike, దానితోపాటు అక్కడి యూనియన్ ప్రసిడెంటు, Ex-M.L.A అయినటువంటి భద్రంగారు hunger strike చేయడం మొదలయినవన్ని ఉండడంవల్ల ఇంకా కొంత information కోసమని ఒక అరగంట అయినాసరే allow చేయమని కోరుతున్నాను. రూలుప్రకారం ఆ సావకాశం ఉన్నదనుకుంటాను.

THE HON. DR. B. GOPALA REDDI :—అక్కడ కొంత improvement జరుగుతున్నది. మంత్రిగారు అక్కడనే ఉన్నారు. ఇంకా Labour Commissioner గారు, D.M.S గారు పరిశీలిస్తున్నారు. ఒకవేళ మీరు discuss చేసినప్పటికిన్ని అంతకన్నా ఇవ్వవలసినటువంటి information మాదగ్గర లేదు

MR. SPEAKER :—We won't improve the matter.

THE HON. DR B. GOPALA REDDI.—On the other hand we may mar the proceedings that are taking place there.

(6) Re : *Collection of arrears of loan instalments.*

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, నేను నిన్న యిచ్చిన నోటీసుపై మంత్రిగారి అభిప్రాయం తెలుసుకొనవచ్చునా ?

MR. SPEAKER :—I have given notice of it to the Chief Minister and after hearing from him I shall consider about it.

SRI V. VISWESWARA RAO :—ఈవేళతో సమావేశం పూర్తయిపోతుంది. కనుక ఈవేళ మంత్రిగారు స్పష్టమైన అభిప్రాయం ఇవ్వకపోతే మళ్ళీ ఎట్లా సాధ్యమౌతుంది ?

6th April 1956]

MR. SPEAKER :—Collection of any arrears is not a wrong action on the part of a Government servant.

SRI PILLALAMARRI VENKATESWARLU .—In this case it is not only wrong but also illegal.

THE HON. DR. B. GOPALA REDDI :—If it is illegal, go to court.

SRI PILLALAMARRI VENKATESWARLU —Subsequent to the taking of the loans Government have issued such orders which are ultra vires.

కోర్టుకు పోవడానికి మాదగ్గర డబ్బులేదు. Agreement ప్రకారంగా రెండు instalments లో collect చేయవలసినదానిని ఒక instalment గానే వసూలు చేయాలని చెప్తూ దానిపై వడ్డీ 3½% ఉంటే 6¼% కు పెంచి వసూలుచేస్తున్నారు.

MR SPEAKER :—You are proceeding on mere representations. You have not gone into the matter. No executive officer worth the name will issue a warrant for collection of arrears which are not due If he does so, he will lose his job.

THE HON. DR B. GOPALA REDDI —అయితే నాకు తెలిసినంత వరకు చెబుతున్నాను. గడచినసంవత్సరం ప్రభుత్వమునకు ఎంతసొమ్ము రావలసి ఉన్నదో అది అక్కడవున్న పరిస్థితులనుబట్టి వాయిదా వేయడమైనది. That is last year's postponed instalment and this year's instalment is being collected. అంతేకాని దీంట్లో illegal లేదు, ultra vires లేదు

SRI PILLALAMARRI VENKATESWARLU.—ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుచేస్తే అది సరియైనపద్ధతే. అట్లు అయితే మాకు ఏమీ అభ్యంతరంలేదు. కాని అట్లు జరుగుటలేదు. 2 instalements గా కట్టవలసిన దానిని ఒకేసారి కట్టమని చెబుతున్నారు. దానికోసం జప్తులుకూడ చేస్తున్నారు.

MR. SPEAKER :—You bring specific cases to the notice of the Chief Minister.

THE HON. DR. B. GOPALA REDDI:—అట్లా జరుగుతోంటే మీరు దయచేసి ఒక D. O letter వ్రాయండి. తప్పకుండా చూస్తాను. అది rules ప్రకారం కాకుండా ఇతరవిధంగా జరుగుతుంటే ఆ ఆఫీసరుమీద చర్య తీసుకుంటాము

(7) Re . *Irregularities in Government Press.*

SRI C. SUBBARAYUDU:—Press irregularities ను గురించి నేను ఒక తీర్మానం ఇచ్చాను.

MR. SPEAKER :—I have given notice of your motion about Press irregularities to the Chief Minister.

SRI C. SUBBARAYUDU :— ఈ నాటితో సమావేశం పూర్తి అవుతున్నప్పుడు అవకాశం ఎట్లా ఉంటుంది ?

MR. SPEAKER —To-day there is no time for discussion after 1-30 p m. We have enough work for to-day and we have to hear from the Chief Ministor about it.

SRI C. SUBBARAYUDU:—ఇది చాలా ముఖ్యమైనవిషయం. అక్కడ చాలా ఆందోళనగాను, గందరగోళంగాను ఉన్నది.

MR. SPEAKER .—You may expect, the House too may expect that the Chief Minister will certainly look into the matter when certain irregularities are brought to his notice.

SRI C, SUBBARAYUDU:—Not only irregularities. Sir, చాలా ఆందోళనగా ఉంది.

MR SPEAKER .—I do see, if these allegations are true it is a serious matter The Chief Minister will certainly look into it.

SRI C SUBBARAYUDU :—The House should be given an opportunity to discuss about this.

MR. SPEAKER :—After hearing from the Chief Minister I shall post it to a day, if there is need for discussion.

SRI C. SUBBARAYUDU:—కాని ఈసమావేశంలో అవకాశముండదు.

After only six months or perhaps four months we will be meeting.

MR. SPEAKER :—We cannot prolong the session, Mr. Subbarayudu.

6th April 1956]

SRI C. SUBBARAYUDU :—At least let the Chief Minister say something about it, what action he is going to take.

MR. SPEAKER :—He has not yet received notice. It is to be sent to-day.

THE HON. DR. B. GOPALA REDDI :—I have not yet received notice. After receiving it I will look into the matter. We are also anxious that no irregularities should be continuing in the Government Press.

MR. SPEAKER :—Too many points of information on the last day of the meeting. Calling attention of Government to matters of urgent public importance.

(8) Re : *Letting of Water for Second Crop in the Godavari Central Delta.*

SRI G. NAGFSWARA RAO:—ఇప్పుడు గోదావరి సెంట్రల్ డెల్టాలోని నీరు 2 వ పంటకు ఇంకొక 5 రోజులు పెంచమని మంత్రిగారిదృష్టికి తీసుకొని వచ్చారు. ఇది చాలా ముఖ్యమయిన విషయం. ఈ విషయంలో మంత్రిగారి అభిప్రాయమును తెలియజేయగోర్తాను.

MR. SPEAKER :—You have drawn his attention to it. You cannot ask him to reply to-day, because you are taking him by surprise. Certainly the Hon. Deputy Chief Minister will look into the matter.

The House will now proceed to the next item in the agenda.

III. GOVERNMENT BILL.

The Andhra General Purchase Tax Bill, 1956. (contd.)

Clause 3

MR. SPEAKER :—Motion moved :

That clause 3 do stand part of the Bill.

[6th April 1956

SRI S. VEMAYYA —Sir, I am not moving my amendment regarding appointment of Inspectors.

MR. SPEAKER —The question is

That clause 3 do stand part of the Bill.

The motion was carried.

Clause 4

MR. SPEAKER —There are several amendments. There is the Government amendment. Motion moved :

Clause 4 do stand part of the Bill.

THE HON. SRI D. SANJIVAYYA —Sir, I beg to move :

' Add the following Explanation to sub-clause (1) :

" *Explanation* —Where a dealer has been taxed in respect of the purchase of paddy, any subsequent purchase of rice converted from such paddy is not liable to tax."

The intention is only one tax.

SRI PILLALAMARRI VENKATESWARLU :—దీనిలో ఒక చిన్న చిక్కు కనిపిస్తున్నది "From such paddy" అని అంటున్నారు.

MR, SPEAKER .—Is it from all paddy in the world ? You please suggest a better wording.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఇప్పుడు నేను 10 బస్తాలో 20 బస్తాలో కొని ఇదివరకు ఒక 10 బస్తాలు ఉంటే అవన్నీ కలిపి ఒక కొట్టులో పోస్తాను అనుకోండి. అటువంటప్పుడు చాలా కష్టాలు వస్తాయి. (Interruption: అటువంటిది ఏమీ ఉండదు.) అటువంటిదేమీ ఉండదని ఇక్కడ చెబుతారు. అక్కడివాళ్లు చాలా బాధపడుతున్నారు. "Such paddy" అనేదాని కంటే ఇంకోమాట ఏదైనావేస్తే బాగుంటుంది. ఇప్పుడు 10 బస్తాల ధాన్యానికి purchase tax వేశామనుకోండి. ఆ పదిబస్తాలకు సరిపోయిన బియ్యంపై తిరిగి పన్ను లేకుండా చేస్తే చాలు.

MR. SPEAKER:—"Corresponding quantity of rice derived from that paddy." అనే ప్రభుత్వంవారి అభిప్రాయం.

SRI S. VEMAYYA.—ఇక్కడ confusion గా ఉంది. Rice కు మళ్లీ రెండవసారి పన్ను కట్టకుండా తప్పుకోడానికి ఇబ్బంది ఉంది. ఇప్పుడు మంత్రి గారు ఇచ్చినటువంటి amendment లో కూడ Rice మీద మళ్ళీ tax కట్టా లన్నట్లుగా ఉంది. "అయ్యా నేను paddy గా ఉండగానే purchase tax కట్టినాను" అంటాడు రైతు. అటువంటప్పుడు అతను కట్టినాడో, లేదో నిర్ణయించ డం కష్టంగా ఉంటుంది. రైతులు దీనివల్ల బాధపడతారు. కనుక దీనిని clarify చేయవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇప్పుడు burden of proof అనేది dealer మీదనే ఉంటుందని చెప్పారు. "Such paddy" అని ఖచ్చితంగా చెప్పడం కష్టం. మనం చట్టం చేసినపుడు దానిలోని లోపాలవల్ల జరిగే అన్యాయాలకు కోర్టులకు పోయేటట్లు చేయకుండా ఉండడం అవసరం.

THE HON. SRI D. SANJIVAYYA —We have thought over the matter and could not get a better wording.

MR. SPEAKER —I am asking Mr. Venkateswarlu to suggest another amendment in a better form.

SRI PILLALAMARRI VENKATESWARLU :—మాకు ఇప్పుడే కదండీ Amendment circulate చేసినది ? రాత్రినా ఇచ్చిఉంటే కూర్చొని ఆలోచించేవారము.

MR SPEAKER —Sri Yellamanda Reddi has given notice of the following amendment—

In sub-clause (3) (i) of clause 4 insert the word "or"

between the words "rice, paddy"

That means with your amendment carried out, the sub-clause will read thus ·

The rates of tax payable under sub-section (1) shall be as follows —

(i) on rice or paddy, coconuts and copra.

No, no, it makes much mischief. The whole thing is gone. Suppose paddy is not taxed ; they can't tax rice also.

SRI G. YELLAMANDA REDDI :—మంత్రి సంజీవయ్యగారు ఇచ్చిన Amendment చూసినతరువాత కొంత సందేహం కలుగుతున్నది. Such paddy అని ఉండడంవల్ల ఒక Dealer మీద పన్ను వేయకుండా ఉండటానికి, ఇంకొక Dealer మీద వేయడానికి అది తోడ్పడవచ్చు. Rice paddy అని రెండు seperate items గా చూపించారు, కాబట్టి ఇటువంటి ఇబ్బంది కలుగుతుంది. అందువల్ల నా సవరణ చాలా అవసరం.

MR SPEAKER :—The Government are specifying the various articles which shall be assessed to tax, paddy, rice, coconut, copra, these are the articles which shall be taxed at six pies. As regards rice which is converted from paddy which is already taxed there is an exception

THE HON. SRI D. SANJIVAYYA :—Rice మీదగాని, Paddy మీదగాని వేశామంటే అర్థంలేదు. Paddy మీద వేస్తున్నాము అంటే అదే Paddy ని Rice గా convert చేసినట్లయితే దానిమీద పన్నులేదని దీనిభావం.

SRI PILLALAMARRI VENKATEWARLU:—I will suggest another alternative to this point "Such paddy" అనేబదులు "the same amount of paddy" అనో, లేక "Such amount of paddy" అనో ఉంటే సరిపోతుంది.

MR. SPEAKER :—I shall dispose of Sri Yellamanda Reddi's amendment first It does not improve excepting .. .

SRI PILLALAMARRI VENKATESWARLU :—"Such paddy" అనేదానికి బదులు "Such amount of paddy" అని పెట్టకపోయినట్లయితే Legal గా Pleaders కు మంచి అవకాశం ఉంటుంది. 10 బస్తాలు కొంటే ఆ 10 బస్తాలనుంచివచ్చిన బియ్యానికే Rebate ఇస్తారన్నప్పుడు, అదే 10 బస్తాలనుంచి వచ్చిన బియ్యం ఇదేనని ఖచ్చితంగా చెప్పడం కష్టం. కాబట్టి పది బస్తాల ధాన్యనుంచి వచ్చేబియ్యంపై Rebate ఇచ్చేటట్లు చూడాలి.

MR. SPEAKER :—You will be given rebate in respect of rice which came out of ten bags.

SRI PILLALAMARRI VENKATESWARLU :—"Such paddy" అంటే "The same ten bags" అని అర్థంవస్తున్నది. అది కాకుండా 10 bags కు rebate ఇవ్వవలెననే అర్థంవస్తేచాలు.

MR. SPEAKER .—అదే దాని అర్థము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఆ విధంగా లేదండి.

THE HON. SRI D. SANJIVAYYA :—The intention of the Government is the same. ఎంత "Quantity of paddy" కొంటున్నాడో దానినుంచి ఎంత Rice వస్తున్నదో ఆ Rice మీద వేయాలి అనేదే దాని అర్థంగాని వేరేఅర్థం ఏమిలేదు.

MR. SPEAKER .—Not the same individual grains. I shall now put the Government amendment to vote. The question is :

'Add the following Explanation to sub-clause (1) :

> "*Explanation.*—Where a dealer has been taxed in respect of the purchase of paddy, any subsequent purchase of rice converted from such paddy is not liable to tax."

The motion was carried.

SRI S. VEMAYYA :—Sir, I beg to move :

> In the first proviso of clause 4 for the words "first purchase effected in the State of Andhra" substitute the words "dealer who".

ఇతర రాష్ట్రాలనుంచి, ఇతర ప్రదేశాలనుంచి పెద్దపెద్ద dealers మన రాష్ట్రానికి ధాన్యాలను import చేస్తారు. Import చేసినటువంటి వానిమీద ఈ Tax వేసినట్లయితే బాగుంటుందేమోనని నా ఉద్దేశ్యం. కనుక Import చేసే పెద్ద Dealers మీదనే ఈ Purchase tax వేసినట్లయితే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి Dealers మీద ఈ Tax పుచ్చుకోకుండా ఉండవచ్చునని నా ఉద్దేశ్యము. Import చేసేటటువంటి పెద్ద Dealers మీద ఈ Tax వేయాలని నా amendment సూచిస్తున్నది.

The amendment was duly seconded.

THE HON. SRI D. SANJIVAYYA :—Import చేయడం అనేది Inter State transaction అవుతుంది. కాబట్టి వానిమీద వేయడంలేదు. After import the first purchase will be liable to tax.

MR. SPEAKER .—The question is .

" In the first proviso of clause 4 for the words " first purchase effected in the State of Andhra " substitute the words ' dealer who '

The motion was lost

SRI S. VEMAYYA .—I beg to move :

Add the following at the end of sub-clause (2) of clause 4

" and all of them shall be collectively responsible for the payment of the tax.''

ఏజెంటుగాని చిన్న చిన్న Dealers గాని, దళారులుగాని ఈ Commission agents గాని కూలికికూడా ఏదో 15 రోజులు ఏమైనా ఇస్తాము, ఇదిచేసి పెట్టమన్నప్పుడు అటువంటి చిన్న వ్యాపారస్థులమీద బాధ్యతపడితే పెద్ద Dealers తప్పించుకొనే అవకాశం ఏర్పడవచ్చునని సందేహం కలుగుతుంది. బాధ్యత Collective గా పెట్టినపుడు ఎవరిదగ్గరనైనా ప్రభుత్వము పన్ను వసూలుచేసుకోవడానికి ప్రభుత్వమునకు అనుకూలముగా ఉంటుంది. " All of them must be responsible " అనే Amendment ను ఆలోచించవలెనని కోరుతున్నాను.

The amendment was duly seconded.

MR SPEAKER :—You say, ' all of them ' ; who ? Do you mean all the people who deal in grains ?

THE HON. SRI D. SANJIVAYYA·—This is a single-point tax. ఎవరిదగ్గరనో ఒకరిదగ్గర వసూలుచేస్తారు.

MR. SPEAKER .—All the people dealing in grain shall be collectively and jointly responsible to pay all the tax of the Government ; where is the safety for any individual ?

SRI S. VEMAYYA —ఇప్పుడు పెద్ద Dealer ఉండడు. అతనిక్రింద ఏజంటునుగాని లేక చిన్న వ్యాపారస్థునిగాని ధాన్యం కొనుక్కొని తీసుకువచ్చిపెడితే కూలిఇస్తామని ఏర్పరచుకోవడం జరుగుతోంది. ధాన్యం తీసుకువచ్చి వారికి అప్పజెప్పడంతో అతని బాధ్యత తీరిపోతుంది. అయితే బాధ్యత Collective గా పెట్టినపుడు ఎవరికైతే తీసుకువచ్చాడో ఆ పెద్ద Dealer దగ్గరనుంచి వసూలు చేసుకోనేదానికి భాగుంటుంది. అట్లా లేకుండా ఆ Dealer మీద వేసినపుడు అతను

First purchase నాది కాదు ; కనుక జవాబుదారీ నాది కాదు ; ఎవరో దళారి తీసుకువచ్చి ఇచ్చిపోయినాడని చెప్పడానికి అవకాశంగా ఉంటుంది కాని ఆ దళారి దగ్గర వసూలు చేయడానికి వీలుఉండదు. అటువంటివి ఈ మధ్యకూడా జరిగినాయి. కనుక బాధ్యత collective గా ఇడితే dealer దగ్గర వసూలు చేయవచ్చునని నా ఉద్దేశ్యం.

THE HON. SRI D SANJIVAYYA ·—The agent will be protected by the principal.

MR. SPEAKER :—The question is .—

Add the following at the end of sub-clause (2) of clause 4:

> " and all of them shall be collectively responsible for the payment of the tax. "

The motion was lost.

SRI S. VEMAYYA ·—I beg to move .

> In sub-clause (3) (i) of clause 4 for the word " six " substitute the word " three ".

MR. SPEAKER .—Mr Vemayya wants three pies should be the tax for rice, paddy, coconut and copra.

The question is :—

> In sub-clause (3) (i) of clause 4 for the word ' six ' substitute the word "three."

The motion was lost.

SRI S. VEMAYYA :—I beg to move .

> Substitute the following as a new proviso after sub-clause (4) of clause 4 .

> " Provided that the tax for each year may be assessed on the basis of an estimated turnover fixed by the prescribed authority on a declaration made by the dealer, as soon as the Act comes into force along with his application for registration under section 1 of Section 7, which shall

not be executed without the prior sanction of the Government and levied and collected in advance during the year in monthly instalments for which purpose a dealer may be required to submit a return of actual turnover every month in such manner as may be prescribed "

The amendment was duly seconded.

Mr. SPEAKER :—Mr. Vemayya you have made a mess of the whole thing

THE HON. SRI D SANJIVAYYA —We have copied the provision in the General Sales Tax Act.

Mr. SPEAKER :—Are you pressing ?

SRI S. VEMAYYA :—ఈ Amendment ను అంగీకరించకపోయినా ఒక విషయం గమనించగోరుతాను. Quarterly instalments కు గాని, Monthly instalments కు గాని Option ఇచ్చినట్లయితే అప్పటికప్పుడే వసూలు కాకుండా పోవడంకూడా చూస్తున్నాము. అందువల్ల quarterly instalments అని కాకుండా Monthly instalments అని ఉన్నట్లయితే బాగుంటుందేమోనని, ఆ విధంగా సవరించమని కోరినాను. అంతేకాకుండా ఇప్పుడు ఇంకొక విషయంఉన్నది. ఎంత sale చేస్తాడో అవి ముందుగానే forecast చేసి చేయవలసింద నేది జోస్యంమాదిరిగా అగుపడుతోంది. అంతేకాకుండా అతడు forecast చేసి చెప్పినదాని ప్రకారం మనం వసూలు చేసుకోడానికికూడా ఇబ్బంది కలుగుతోంది. అందుచేత దానిని clarify చేయవలెనని కోరుతున్నాను.

Mr. SPEAKER :—You have not clarified it ; you have confused it.

THE HON. SRI D. SANJIVAYYA :—Provision గా collect చేసినా సంవత్సరం ఆఖరున అతని turnover ఏమిటో fix చేసి దానిమీద actual tax ను నిర్ణయం చేస్తారు. Excess గా collect చేసిఉంటే refund చేస్తారు. తక్కువగా collect చేసిఉంటే ఆ మొత్తాన్ని వసూలు చేస్తారు.

Mr. SPEAKER :—The final account will be taken at the end of the year. In the meantime the whole thing is provisional. So you are not pressing your amendment, I suppose.

SRI S. VEMAYYA :—I am not pressing my amendment.

The amendment was by leave of the House withdrawn.

MR. SPEAKER :—The next amendment of Mr. Vemayya is .

'Omit sub-clauses (5) and (6) of clause 4.

Why do you want to omit these two sub-clauses ?

SRI S. VEMAYYA :—I am not moving.

MR. SPEAKER :—Then the next amendment of Sri Vemayya to sub-clause (7). Sub-clause (7) runs thus .

> ' Subject to such rules as may be prescribed the assessing authority may assess a dealer for any year, as if his transactions in such year had been the same as in the previous year.'

This is something like provisional. I do not think your amendment is necessary. I hope you are not moving.

SRI S VEMAYYA .—I am not moving.

MR. SPEAKER :—All the amendments have been disposed of.

SRI G. YELLAMANDA REDDI .—There is one more amendment to clause 12.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఆ Amendments అన్నీ Dispose of చేసి, మిగిలినవన్నీ ఒకేతడవ పెడితే సరిపోతుంది

Sri VAVILALA GOPALAKRISHNAYYA .—అధ్యక్షా, వారి Explanation తోటి 4 వ క్లాజులో కొంత మార్పువచ్చింది. అది చాలా హర్షించదగిన విషయము అనేటటువంటి అభిప్రాయముకూడ ఉన్నది. అయితే ఒకవిషయం చెప్పవలసియున్నది. ఇంతచేసినా మాకుఉన్న భయమొక్కటే. Purchase tax single point లో వసూలు చేయడానికి Act లో నిర్ణయించినప్పటికీ అది అమలులోకి వచ్చేటప్పటికల్లా వాటితోటి వీటితోటి కలిపివేసి వసూలుచేస్తారేమో అనేటటువంటి భయమొక్కటే ఉన్నది. దానికిమాత్రము గవర్నమెంటు హామీఇచ్చి అమలు జరిపినట్లయితే, మేము ఏమి అభ్యంతరం పెట్టవలసిన అవసరంలేదు.

THE HON. SRI D. SANJIVAYYA :—తప్పకుండా అటువంటి పోవరు ఇస్తాను. ఏమీ భయంలేదు.

MR. SPEAKER :—The question is :

That clause 4 as amended do stand part of the Bill.

The motion was carried

Clauses 5, 6 and 7 were put and adopted.

Clause 8.

MR. SPEAKER :—Motion moved :

That clause 8 do stand part of the Bill.

SRI S. VEMAYYA :—I beg to move :

In sub-clause (1) (b) of clause 8 for the words "two thousand" substitute the words "five hundred".

ఇక్కడ ఇచ్చినటువంటి punishments చాలా దారుణంగా ఉన్నాయి. దీనిలో రు. 2000/- ల వరకు జరిమానా వేయవచ్చు అని ఉన్నది. దానిని తగ్గించాలని amendment ఇచ్చాం.

MR. SPEAKER :—It does not mean the whole amount will be levied.

THE HON SRI D. SANJIVAYYA :—It is only the upper limit. It is one to two thousand rupees. It may be one rupee or two rupees or it may be Rs. 1,500 according to the nature of the case.

MR. SPEAKER :—It determines the jurisdiction of court or it need not go to court at all.

THE HON. SRI D. SANJIVAYYA :—It need not go to court.

SRI S. VEMAYYA :—I am not pressing my amendment.

The amendment was by leave of the House withdrawn.

MR. SPEAKER :—The question is :

That clause 8 do stand part of the Bill.

6th April 1956]

The motion was carried.

Clauses 9, 10 and 11 were put and carried

Clause 12.

MR. SPEAKER .—Motion moved .

That clause 12 do stand part of the Bill.

There is a joint amendment of Sri Visweswara Rao and Sri Yellamanda Reddi to reduce the rate from one anna and three pies to one anna.

SRI V. VISWESWARA RAO —I beg to move ·

In line 8 of sub-clause (3) of clause 12 delete the words "and three pies"

అధ్యక్షా, పంచదారమీద Tax రు. 0-1-3 చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. ఇది చాలా ఎక్కువ. మద్రాసు, ఇతర రాష్ట్రాల విషయము మనం ఆలోచించడంలేదు. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు, మన రాష్ట్రములో తయారయే పంచదారఅంతా మన రాష్ట్రములోనే consume చేయాలనేది మన ఆశయంగా ఉండాలి. అంతేకాదు, ఈ Tax వేయడంవల్ల, పంచదార ధర పెరిగిపోతుంది. మన రాష్ట్రంలో అది consume చేయకుండా ఇతర రాష్ట్రాల మీద ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఎక్కువ Tax వేయకుండా దానిని తగ్గించినప్పుడు, పంచదార ప్రోత్సహించడానికిగాని, మన రాష్ట్రంలో పంచదారమిల్లులు నిర్మించడానికి సౌకర్యాలు కలిగించడానికిగాని అవకాశాలుఏర్పడుతాయి. కనుక దాన్ని 0-1-3 నుంచి 0-1-0 కు తగ్గించవలెనని కోరుతున్నాను.

The amendment was duly seconded.

THE HON. SRI D. SANJIVAYYA .—I am opposing it.

MR. SPEAKER —The question is

In line 8 of sub-clause (3) of clause 12 delete the words "and three pies".

The amendment was lost

MR. SPEAKER ·—The question is .

Clause 12 do stand part of the Bill.

The motion was carried.

Clause 2.

MR. SPEAKER :—Motion moved ·

That clause 2 do stand part of the Bill.

There is an amendment of Sri Vemayya to add the words 'by the village panchayat' after the word 'appointed', and also to delete the word 'remuneration' in line 4 of sub-clause (a).

SRI S. VEMAYYA —I am not moving them.

MR. SPEAKER :—The question is ·

Clause 2 do stand part of the Bill.

The motion was carried.

Clause 1 was put and carried.

The Preamble was put and carried.

THE HON. SRI D SANJIVAYYA :—Mr. Speaker, Sir, I beg to move ·

That the Andhra General Purchase Tax Bill, 1956, be passed into law.

SRI S. VEMAYYA :—అధ్యక్షా, ఈ Purchase Tax విషయం గురించి ఒక amendment కూడా పెట్టాను. పోయిన సంవత్సరం Procurement విధానము చూచాను. రైతులకు, producers కు bonus లేనప్పుడు వసూలు చేసేదానికంటె bonus ప్రకటించిన తరువాత ఎక్కువగా Procurement రావడం జరిగింది. అందుచేత Producers కు bonus ఇచ్చి, వచ్చేటటువంటి Purchase Tax కు వాళ్లకు రసీదులు ఇచ్చి ఆ విధంగాచేసి నట్లయితే ఎక్కువగా Purchase Tax రావడానికి వీలుంటుందని నేను భావిస్తున్నాను. అంతేకాకుండా ఇప్పుడు రైతు పదిపుట్లు ధాన్యం అమ్మి, ఏదో 4, 5 పుట్లు అమ్మినానని చెప్పడానికి అవకాశమున్నది. Dealers న్ను, రైతులున్నూ పరస్పరసంబంధాలు పెట్టుకొని ప్రభుత్వానికి మోసము చేసేటటువంటి విధానము దీంట్లో సులభముగ ఉన్నది. అందుచేత మనము రశీదులు ఇచ్చి, ఈ రశీదులమీద మీరు bonus కోరవచ్చుననో లేక fertilisers ఇవ్వవచ్చుననో మనము ఒక విధానాన్ని అవలంబించినట్లయితే, ఎక్కువగా గవర్నమెంటుకు Purchase tax

రావడానికి వీలుంటుంది. తరువాత dealers ఏ విధంగా మోసముచేయడానికి వీలున్నదో రైతులుకూడ నేను ఇతనికి ఎక్కువకు అమ్మినానని రశీదులు produce చేయడానికి వీలుంటుంది అందుచేతనే రైతులకు bonus ఇస్తే బాగుంటుందని దానికి సవరణకూడా పెట్టినాను. అందువల్ల ఈ Rules frame చేసేటప్పుడైనా దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ విధానాన్ని మరల ఒకసారి ప్రభుత్వము ఆలోచించి పాటించినట్లయితే ప్రభుత్వానికి tax వస్తుంది, ఈ మోసాలు అరికట్టడానికి వీలు అవుతుందని మనవిచేస్తున్నాను

THE HON. SRI D. SANJIVAYYA :—దీనికి వెంటనే సమాధానము చెప్పాలను కొంటున్నాను. రైతులు ఈ చీటీలలో ఎక్కువ అమ్మినట్లు, rebate వచ్చేదానికి వ్యాపారస్థులకు సహాయము చేసేనిమిత్తము రైతులు మోసము చేస్తారంటే నేను నమ్మను. మన రైతులు చాలా నిజాయతీపరులు, ఆనాడు నిజంగా జైళ్లకు వెళ్లి పరాయి ప్రభుత్వము పెట్టినటువంటి బాధలకు ఓర్చుకొన్నటువంటిది దేశభక్తి అయితే, ఈనాడు ప్రభుత్వానికి న్యాయంగా రావలసినటువంటి పన్నులను చెల్లించడమే దేశభక్తి అవుతుంది.

SRI T. JALAYYA :—అధ్యక్షా, ఈ కొనుగోలు పన్ను single point విధానంలో అమలుపరచినందుకు మధ్యరకం వర్తకుల, చిల్లరవర్తకుల తరఫున నేను ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నాను. ముఖ్యంగా ఈ single point విధానంవల్ల ప్రభుత్వానికికూడ డబ్బు ఎక్కువగా వస్తుందని ప్రభుత్వంవారు కనిపెట్టినందుకు కూడ వారిని ఎంతయో పొగడవలసియున్నది. ఏది ఎట్లున్నను, ఇప్పుడు single point విధానం pass అయింది. కాని అది జాగ్రత్తగా అమలుజరిగి డబ్బు బొక్కసమునకుచేరే విధానం జాగ్రత్తగా పరిశీలించవలెనని నేను ప్రభుత్వాన్ని వినయపూర్వకముగా కోరుచున్నాను. కనుక ఈ rules frame చేయడంలో, వర్తకంలో అనుభవం కలిగినటువంటి వారిని, పెద్ద leadersను సంప్రతించి, వారి సలహాలుపొంది, ఈ పన్ను జాగ్రత్తగా వసూలుఅయ్యేవిధంగా rules తయారుచేస్తే బాగుంటుందని నేను గవర్నమెంటుకు సలహా ఇస్తున్నాను ముఖ్యంగా ఈ లెక్కలు తనిఖీచేసే విషయంలో ఇప్పుడు ఉన్న C. T. O. లలో బాగా honest గా ఉన్నవారిని checking. department లో పెట్టి, ప్రభుత్వానికి నష్టములేకుండా, వర్తకులకు ఇబ్బంది లేకుండా చేయవలెనని ప్రభుత్వమునకు నేను సలహా ఇస్తున్నాను. ఈ single point taxation విధానంవల్ల మనకు ఏదో డబ్బువస్తుందని కాగితముమీద అంకెలు చూచుకొని సంతోషిస్తే ఆశాభంగం అయిపోతుందేమోనని నాకు భయంగాఉన్నది. అందువల్ల జిల్లావారీగా కొన్ని

గేట్లు పెట్టి, ఆ గేట్లమీద తనిఖీ పెట్టితే గాని ఈ డబ్బు జాగ్రత్తగా వసూలు కాదు గనుక, ఈ విషయంలో C. T. O. ల నందరిని, సమావేశపరచి, వారి సలహాలను పొంది ఈ gates ను ఏర్పరచవలెనని ప్రభుత్వంవారిని కోరుతున్నాను. తరువాత ఇందుకుగాను staff ను పెంచి ప్రతి జిల్లాలో ప్రతివాడు డబ్బుకాజేసే దానికంటె ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క van ఏర్పాటుచేసి దానికి కొంత staff ఇచ్చి వారు petrol చేస్తూ ఎక్కడ పడితే అక్కడ కావలసిన విషయాలన్నీ, అంటె ఆ బియ్యం Factory కి పోతుందో, మరెక్కడికి పోతుందో, ఎక్కడకొన్నారో అదంతా note చెసుకొని పరిశీలించినట్లయితే ప్రభుత్వానికి సరిగా డబ్బు రావడానికి అవకాశముంటుంది. దీని ఖర్చు సంవత్సరానికి 2, 3 లక్షలకంటె ఎక్కువకాదు. కాని దీనివల్ల ప్రభుత్వానికి చాలా పెద్ద మొత్తము వస్తుంది. కనుక ఈ విధానాన్ని అనుసరించవలెనని కోరుతున్నాను.

ఇప్పుడు ప్రభుత్వంద్వారా ఉన్న stock, ప్రతి ఫ్యాక్టరిలోవున్న stock అంతా లెక్కచూస్తే, ముఖ్యంగా ఫ్యాక్టరీలలోనే ఒక్కొక్కచోట దాదాపు 20 వేలు, 30 వేలు, 40 వేలు యీమాదిరిగా వేలకొలది బస్తాలు ఉంటూ ఉన్నవి. ఈ stocks మీద పన్ను కట్టవలెనని ప్రభుత్వము ప్రకటించేటప్పటికల్లా బియ్యము అమ్మి పన్ను కట్టవలెనా లేక stocks మీదనే కట్టవలెనా, ప్రభుత్వానికి పన్ను ఎప్పుడు కట్టవలెను అనే ఆందోళన బయలుదేరింది. ఈ విషయమై వివరాలు కనుక్కొనటానికి ప్రతిగ్రామమునుంచి గంట గంటకు టెలిగ్రాములు వస్తూ ఉన్నవి. కాబట్టి ప్రభుత్వోద్యోగస్థులను వెంటనే పంపించి యిప్పుడు ఎక్కడెక్కడ ఎంతెంత stock ఉన్నదో దర్యాప్తుచేయిస్తే మంచిది. ఇప్పుడు వున్న stock ఎంత వున్నదో declare చేయించాలి. బియ్యము అమ్మకముచేసినప్పుడే యీ taxను వసూలుచేయవలయునని కోరుతున్నాను. ఇకపోతే మిగతావస్తువులమీద క్రమేణ single point విధానాన్ని ఏర్పాటుచేస్తే ప్రభుత్వానికి administrative గా చాలా అనుకూలముగా ఉంటుంది. కాబట్టి ఆ విధముగా ఏర్పాటుచేసి పన్ను వసూలు చేయవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

SRI P. GOPALU REDDI :—అధ్యక్షా, ఈ బిల్లు ప్రవేశపెట్టడమువల్ల ప్రభుత్వానికి ఆదాయము చేకూరటానికి ముఖ్యమైన విషయముగానే కన్పిస్తున్నది ఈ విధముగా sales tax ను వసూలుచేసే విధానములో కొంత మార్పు ప్రభుత్వము కలుగజేసినందువల్ల ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ సందర్భములో ఒక విషయము నేను ప్రభుత్వ దృష్టికి తేదలచాను. Sales tax ను యిదివరకు ప్రభుత్వమువారు కొంతమందికి exemption యిచ్చారు. ఈ బిల్లువల్ల ఆలాంటి exemption అంతా పోయింది. అందుకు చాలా సంతోషము.

ఈ exemption పోవడమువల్ల అవినీతికూడా పోయినట్లే. అవినీతికి యికమీదట ఎంతమాత్రము చోటు వుండదు. అయితే కొంత అన్యాయముమాత్రము జరుగుతూ ఉంటుంది. ఒక ఉదహరణ చెబుతున్నాను ప్రభుత్వోద్యోగస్థుడు ఒక కేసు పట్టుకున్నాడు అనుకోండి. ఇక ఆ కేసుయొక్క మంచిచెడ్డలు, దాని పరిష్కారము ఆ ఉద్యోగస్థుని చేతులలోనే వుంటుంది. అది ఆయన బుద్ధికుశలతలకు లోబడే వుంటుంది. ఆయనకు తోచినట్లు ప్రవర్తించటానికి ఎక్కువ అవకాశము ఉంటుంది. కేసుకు సంబంధించిన రికార్డు అంతాకూడా ఆయన చేతులలోనే ఉంటుంది. కేసును ముంచినా, తేల్చినా ఆయన యిష్టమువచ్చినట్లు చేయటానికి వీలుగా ఉంటుంది. దానికి సంబంధించిన రికార్డు ఇతరులెవ్వరు చూచివుండరు. ఈ కేసులలో 10 వేల రూపాయల సొత్తు involve అయి ఉంటే, ఆ ఆఫీసర్లు ఏ వెయ్యిరూపాయలో లంచము తీసుకుని కేసును విడిచిపెట్టటానికి ఎంతో అవకాశము ఉంటుంది. కాని యీ విషయము ఆయన పై అధికారి నోటీసుకు తెస్తే అప్పుడు ఆయన దీని విషయము గమనిస్తూ ఉంటాడు. క్రిందివారు చేసిన పనిని పైవారు approve చేయవలసి ఉంటుంది గదా! అటువంటి సందర్భములో D. C. T. O యీలాంటి కేసులు పట్టుకుని తన పైనవుండే Commercial Tax Officer కు తెలియపరిస్తే గదా ఆయనకు యీ కేసుసంగతి తెలియగలదు? ఆ విధంగా తెలియజేయకుండా, నూరో, ఇన్నూరో లేక వెయ్యో లంచము తీసుకుని అటువంటి కేసులు మాఫీచేస్తే యిక ప్రభుత్వానికి రావలసిన ఆదాయము ఎక్కడినుంచి వస్తుంది? ఈవిధముగా అవినీతిపనులు ప్రభుత్వోద్యోగస్థులు చేయడమువల్లగదా, యింతవరకు ప్రభుత్వానికి రావలసినంత ఆదాయము రాకుండా పోతున్నది? కాబట్టి sales tax వసూలు చేయడములో ప్రభుత్వాన్ని మోసగిస్తూ ఎన్నో అవినీతిపనులు జరపడము కన్పిస్తున్నది. కాబట్టే ప్రభుత్వానికి డబ్బు రావడము లేదు. ఇకమీదటనైనా ప్రభుత్వము కఠినచర్యలు తీసుకుని, న్యాయముగాను, honest గాను ఉండే ఆఫీసర్లను select చేసి యీ కార్యక్రమమును సక్రమముగా నడిపించాలని అంటున్నాను. ఇది గాక యీ tax వసూలుచేసే సందర్భములో ప్రజల సహాకారముకూడ కొంత మటుకు అవసరము. ఇలాంటి taxes వసూలుచేసే విషయములో ప్రభుత్వము ఏర్పాటు చేయబోయే నిబంధనలలో ప్రజలకుకూడ కొంతజోక్యము ఉండేటట్లు ఏర్పాటుచేస్తే యీ పన్ను ఒక్క దమ్మిడీకూడ మిగిలిపోకుండా వసూలు అవుతుంది. అలాంటి విధానము ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇవి అంతా నా స్వానుభవమునుబట్టి చెబుతున్నాను. ఇలాంటి కేసులు లక్షలకొలది పన్ను రూపములో ప్రభుత్వానికి రావలసినవి రాకుండా పోయినవి ఎన్నో ఉన్నవి. ప్రజలు జోక్యము కలుగజేసుకుంటే జోక్యము కలుగజేసుకున్నవారిని ప్రభుత్వోద్యోగులు, పన్ను యివ్వవలసినవారు లక్ష్యపెట్టరు. అందువల్ల ప్రజలకు నిర్లక్ష్యభావము ఏర్పడుతున్నది.

Sri P. Gopalu Reddi] [6th April 1956

శాసనసభలో మనము యిక్కడ ఎన్నో ఉపన్యాసాలుచేసి బిల్లును ప్యాసుచేస్తున్నాము ఇందులో రైతులే ఎన్నో యిబ్బందులు పడుతూ పన్నులు కట్టుతున్నారు. ఈ tax వల్ల రైతులనే యిబ్బందులపాలు చేస్తున్నాము. అటువంటప్పుడు యీ taxను సక్రమముగా వసూలుచేస్తే యీ బిల్లుయొక్క ఫలితము అందుతుంది. లేకపోతే, యిది అంతా వృథా అనే నా నమ్మకము. ఇది సక్రమంగా వసూలు చేయకపోతే, రైతులు చాలామటుకు నిరుత్సాహులౌతారు. పైగా ప్రభుత్వాన్ని నిందిస్తారు. కాబట్టి యిలాంటివి జరగకుండా, యీ పన్ను సక్రమపద్ధతులో వసూలు చేయటానికి ప్రభుత్వము సరియైన నిబంధనలు ఏర్పాటుచేస్తూ ప్రజల సహాకారము లభించేటట్లుగా చూడవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.

Sri K. KOTI REDDI :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను సమర్థిస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వముయొక్క దృష్టికి తీసుకునివస్తున్నాను. చాలా కాలముగా యీ Land Revenue పద్ధతిని మార్చివేసి ప్రభుత్వముయొక్క ఆదాయాన్ని ఏ విధముగా హెచ్చు చేయగలము అనేది ప్రభుత్వము ఆలోచిస్తూ వచ్చింది. అటువంటిది ఏదైనా ఉన్నదా అని ఆలోచిస్తే, బహుశ యీ purchase tax మూలముగా రైతు పండించే ప్రతి వస్తువుమీద పన్ను వేసి వసూలుచేస్తే ప్రభుత్వముయొక్క ఆదాయము వృద్ధి కావటానికి అవకాశము ఉన్నది. ఈ purchase tax మూలముగా ప్రభుత్వానికి ఉన్న కొన్ని కొన్ని యిబ్బందులుకూడ తొలగిపోగలవని నా అభిప్రాయము. మొదటినుంచికూడ చిన్న భూస్వాములమీద, చిన్న కౌలు రైతులమీద యీ పన్ను పడకుండాఉంటే బాగా ఉంటుందని మనము అనుకుంటూవచ్చాము. ఈ విధమైన purchase tax వేయటానికి చిన్న భూస్వాములకు, చిన్న రైతులకు అమ్ముకోటానికి చాలినంత ధాన్యము ఉండదు కాబట్టి, వారిపైన యీ పన్ను పడటానికి అవకాశములేదు. పోతే పెద్ద పెద్ద రైతులు, భూస్వాములే, తమకు పండిన పంటను అమ్ముకుంటారు కాబట్టి, యీ tax ఎక్కువగా వారిమీదనే పడుతుంది. దీనివల్ల మధ్యతరగతి రైతులు, భూస్వాములు ఎక్కువ బాధపడ నక్కరలేదు. ఇప్పుడు ప్రభుత్వము యీ purchase tax అనే దానిని introduce చేశారు కాబట్టి, దీనిని ఉపయోగించుకుంటూ క్రిందటి ప్రకాశం మంత్రివర్గము నిర్ణయించిన పది రూపాయిల శిస్తు మినహాయింపును ప్రవేశ పెట్టడానికి మరల ప్రభుత్వము ఆలోచిస్తారని అనుకుంటున్నాను.

పోతే మరొక విషయము ఉన్నది. పసుపుమీద పన్ను రూపాయకు 0-1-0 విధించబోతున్నారని పత్రికలలో వచ్చింది. నా అభిప్రాయములో రూపాయకు ఒక అణా అనేది హెచ్చు అనే అనుకుంటాను. ఇందులో ఒక యిబ్బందిని గురించి ప్రభుత్వానికి తెలియజేయవలసి వచ్చింది గనుక చెబుతున్నాను. పసుపుకు జిలా

ధారము నమ్మకముగా ఉండితీరాలి. కోస్తా జిల్లాలలోనూ, K.C. కెనాల్ క్రిందనూ జలమును కొలవల మూలంగా ప్రవహింపజేయడము జరుగుతున్నది. అలాంటి ప్రదేశములలో జలము నమ్మకముగా ఐస్తుంది గనుక, అక్కడి ప్రజలు పసుపును పండించ గలుగుతున్నారు. వాళ్లకు ఖర్చులుకూడ చాలా తక్కువగా ఉంటాయి. పసుపు పండిన తరువాత, ఏ ధర ఉన్నప్పటికిన్నీ ఫరవాలేదు. అది వారికి గిట్టుబాటుగానే ఉంటుంది అయితే రాయలసీమలో చాలా చోట్ల బావుల క్రింద పసుపును పండిస్తున్నారు. కొలవ ద్వారా వచ్చిన నీటితో పసుపు పండిస్తే అయ్యే ఖర్చులకంటే బావుల క్రింద పండిస్తే, ఎంత ఎక్కువ ఖర్చు అవుతుందో ప్రభుత్వము ఆలోచించాలి. సంవత్సరములో దాదాపు తొమ్మిది మాసాలు బావులోనుంచి నీరు తోడి, పారుదల చేయాలంటే, సాధారణముగా ఎంత ఖర్చు అవుతుందో గుర్తించ వలసియున్నది. కాబట్టి కోస్తా జిల్లాలవారికిని, K.C. కెనాల్ క్రింద పసుపు పండించే వారికినీ, బావుల క్రింద పండించే వారికినీ ఖర్చులలో ఎంతో వ్యత్యాసము ఉంటున్నది. ఆ కారణముచేత వీరికి వారికి పన్ను విషయములోగూడ తేడా ఉండాలని అంటున్నాను. రూపాయకు ఒక అణా పన్ను వేసేటట్లయితే, సాధారణముగా ఎకరమునకు మూడు పుట్లు పండితే, యీ పన్ను ఎకరమునకు 50 రూపాయలకు తక్కువ ఉండదు. అంటే ఎకరానికి 50 రూపాయల పన్ను, యిదే Land Revenue క్రింద కట్టవలసి వస్తున్నదని అనుకోవచ్చు, మా కడప జిల్లాలో కోడూరు, ఆ ప్రాంతములో పసుపు పండిస్తున్నారు. ఇది వరకు పుట్టి ఒకటింటికి 200, 250 రూపాయలు ఉంటే, పుట్టి ఒకటింటికి 20 రూపాయలు చొప్పున, ఎకరములో సాధారణముగా మూడు పుట్లు పండుతుంది గనుక, యీ మూడు పుట్లకు $3 \times 20 = 60$ రూపాయలు తగ్గించివేసి పుట్టి ఖరీదు యింత అని తక్కువధర చెబుతున్నారు ఈ విధముగా తగ్గిస్తే, బావుల క్రింద పండించే వారికి పసుపు పుట్టి ఒకటింటికి 200, 250 రూపాయలు ఉన్నప్పుడే గిట్టుబాటు కావడము అంతంత మాత్రము అయితే, యిప్పుడు యీ పన్ను మూలముగా ఎకరానికి 60 రూపాయలు తగ్గిపోతే, యిక యీ పసుపు పండించే రైతులకు ఏ విధముగా ధర గిట్టుబాటు అవుతుందో ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందువల్ల రాయలసీమలో బావుల క్రింద పండించే రైతులు మరింత నష్టమునకు పాత్రులు కావలసి ఉంటుంది. కాబట్టి యీ రైతులకు పన్నును కొంత తగ్గించాలని అంటున్నాను. ఇది చేయటానికి ఒక మార్గమును సూచిస్తున్నాను. బిల్లులో 5 వ సెక్షను ఉన్నది. ఈ సెక్షనుద్వారా ప్రభుత్వము బావుల క్రింద పసుపు పండించే వారికి పన్ను తగ్గించటానికి అవకాశము కలుగజేయవచ్చు కాబట్టి, వాళ్లకు మాత్రము ప్రత్యేకంగా కొంతవరకు పన్ను తగ్గించాలని కోరుతున్నాను. ప్రభుత్వము యీ విషయమును గురించి తప్పకుండా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

SRI B SANKARAIAH :—అధ్యక్షా, బియ్యము అమ్మకముపైన, ధాన్యము అమ్మకముపైన, పన్ను విధిస్తున్నారని ప్రభుత్వ నిర్ణయమును గురించి పత్రికలలో పడినప్పుడు. చాలా చోట్లలో ధరలు పెరిగిపోతాయని కొనుక్కునే వారికి చాలా ఆందోళనగా యున్నది. ఈ ఆందోళన గ్రామాలలోనికే కాకుండా టౌన్సులోనికికూడా ప్రాకిపోయింది అయితే యిదివరకు రూపాయకు 0-0-3 ఉంటే దాన్ని యిప్పుడు 0-0-6 చేసినప్పటికినీ యీ పన్ను ఒకే చోటునుంచి వసూలు చేస్తారు. కాబట్టి, ప్రభుత్వానికి అంత ఎక్కువగా ఆదాయము రాదని ఒక ప్రక్కన చెబుతూ, రెండవ ప్రక్కన యిదివరకటి కంటె యిప్పుడు ఎక్కువ వస్తుందని చెబుతున్నారు. ఇవి రెండున్నూ పరస్పర విరుద్ధముగా ఉన్నవి. ఏమైనప్పటికీనీ. ప్రజలలో మాత్రము తీవ్రమైన ఆందోళనగా ఉంటున్నది. అందువల్ల ఆహారపదార్థాలమీద ప్రభుత్వము పన్ను వేసేటప్పుడు, ఈ విషయములో ఒకటికి నాలుగుసార్లు బాగుగా ఆలోచించవలసి యుంటుంది. ఇప్పటికే ధరలు ఎంతో పెరిగిపోయినవి. అందువల్ల మధ్యతరగతివారు, పేదవారు బొత్తిగా ఆహార ధాన్యాలు కొనుక్కోలేకుండా ఉన్నారు. చౌకడిపోలు పెట్టితేగాని వీలులేదని ప్రజలు గోలచేయటానికి ప్రారంభిస్తున్నారు. ఈ విధమైన ఆందోళన చాలా చోట్ల ఉంటున్నది. ఈ పన్నువల్ల ధరలు యింకా ఎక్కువగా పెరుగుతాయా, లేక ఏ విధముగా ఉంటవి అనేది ప్రభుత్వము ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, యికమీదట ఏ మాత్రముకూడా ధరలు పెరగకుండా చూస్తూ కొనుక్కొని జీవించవలసిన ప్రజలకు ఏ విధముగాను యిబ్బందిలేకుండా ప్రభుత్వము విధిగా చూస్తుందని ఆశిస్తున్నాను. ఈ పన్నువల్ల ధరలు పెరిగేటట్లయితే, చౌకడిపోలును ప్రభుత్వము వెంటనే ఏర్పాటు చేయవలసియుంటుంది. ధాన్యముకాని, బియ్యముకాని, తదితర ఆహారపదార్థాలు, యితర వస్తువులు అమ్మేవాళ్ళమీదనే యీ purchase tax పడుతుందని చెప్పినప్పటికినీ, యీ బిల్లువల్ల కొనుక్కునే వాళ్ళమీదకూడా వేస్తామని అంటున్నారు. అయితే కొంతమంది, వ్యాపారము అనే ఉద్దేశ్యంతో కాకుండా, కేవలము తమ స్వంత ఉపయోగము కోసము కొనుక్కునే వారికి, మీరు లైసెన్సు తీసుకోలేదు అనే సాకుతో యిబ్బంది పరచటానికి వీలులేకుండా ఉండటానికి ప్రభుత్వము rules ను frame చేసే సందర్భములో కొంతవరకు దీర్ఘాలోచన చేయవలెనని కోరుతున్నాను. ఏ పరిస్థితులలోనూకూడా, యీ పన్ను కేవలము కొనుక్కొని జీవించే వారిమీద పడకుండా చూస్తూ, ధరలు పెరుగుదల ఎప్పటికప్పుడు గమనిస్తూ పేదవాళ్లకు యిబ్బంది కలుగకుండా ప్రభుత్వం చూస్తుందని ఆశిస్తున్నాను.

THE HON. DR B. GOPALA REDDI :—అధ్యక్షా, మనము యీ సంవత్సరము దాదాపు ఆరు, ఏడు taxation measures ను తీసుకునివచ్చాము.

అన్నింటిలోకల్లా, యిదే చాలా ప్రధానమైనది. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయము అధమ పక్షము ఒక కోటివరకూ రావచ్చుననీ, యింకనూ కొలమానముగా ఉంటే, రెండు కోట్లవరకూకూడ రావచ్చునని అంచనా వేసుకుంటున్నాము. ఇంతవరకు మన శాసన సభ ప్యాసుచేసిన measures లో యిది చాలా ప్రశస్తమైనది, ప్రాముఖ్యమైనది అని అనుకుంటున్నాను. 1939 వ సంవత్సరమునుంచి Sales Tax Act అమలులోకి వచ్చింది. మరల యీనాడు Purchase Tax Act అని ఒక దానిని తెచ్చుకుంటున్నాము. కాబట్టి Sales Tax చరిత్రలో యిది చాలా ప్రధానమైన ఘట్టం Sale of Agriculural Produce, అంటే వ్యవసాయము చేసుకునే వారు అమ్మేటటువంటి agricultural produce మీద యింతవరకు ఏ విధమైన పన్నుకూడ ప్రభుత్వము విధించియుండలేదు. ఈ purchase tax వల్ల agricultural produce మీద ప్రత్యక్షముగా కాకపోయిననూ, పరోక్షముగానైనను పడుతుంది. అయితే agriculturists మీద యీ పన్ను పడడములేదు. వారు pay చేయనక్కరలేదు. కాని యీ యాక్టువల్ల agricultural produce మొదటి సారిగా కొనేవారు. అంటే millers గాని, whole-salers గాని అయినప్పుడు, వారు యీపన్ను కట్టవలెనని చెప్పడమువల్ల general Sales Tax Act చరిత్రలో ఒక కొత్త మార్పు చేయడమే కాకుండా, first sale of agricultural produce మీద పరోక్షముగా పన్ను ప్రభుత్వమునకు millers మొదలైనవారు యిస్తారు. అది ఒక విధముగా సాధ్యమైనంతమటుకు consumer మీదనే పడితే పడవచ్చునుగాని, agriculturists మీద మాత్రము పడవలసిన అవసరములేదు. ఇదిగూడ ఒక ముఖ్యమైన విషయమే.

ఇకపోతే, మన జాలయ్యగారు చెప్పినట్లు కొన్ని కొన్ని articles మీద multiple point taxation ఉంటున్నది. బియ్యముమీద యిప్పటికే పన్ను ఉన్నది, కొత్తగా వేసింది యేమీలేదు. పసుపుమీదగాని, పంచదారమీదగాని వేసింది యేమీలేదు. కొన్ని వస్తువులమీద single point tax వేసి రూపాయకు అర్ధణానో, అణానో ఆ వస్తువుకు తగినట్లు పన్నువేయటానికి ఒక experiment చేస్తూన్నాము. ఇది చేయవలసినదని చాలాకాలముగా వర్తకులు కోరుతూవచ్చారు. కాని ఆ ప్రకారముచేస్తే, దానిమీద ప్రభుత్వానికి ఎక్కువగా ఆదాయము రాదనే ఉద్దేశ్యముతో, యింతవరకూ ప్రభుత్వము మిన్నకున్నది. కొన్ని కొన్ని articles మీద single point taxation పెట్టి multiple point tax లేకుండా చేస్తున్నాము. దీనియొక్క అనుభవములు, ఫలితములు ఏవిధముగా ఉంటాయో చూచి, బాగా ఉంటే, ప్రభుత్వానికి ఎక్కువ లాభకరముగా ఉంటే, యింకా ఎక్కువ వస్తువులను యిందులో చేర్చవచ్చునని ఆశిస్తున్నాను.

Dr. B. Gopal Reddi] [6th April 1956

Single point tax వేయడమే కాకుండా tax enhance చేయడం అంటే మామూలుగా కాని కాకుండా అర్ధణా, అణా, 5 కానీలువరకూ కూడా మనం కొన్ని కొన్ని articles మీద వేశాం. అదిగాక కేంద్రప్రభుత్వంవారుకూడా, అన్ని రాష్ట్రాలలోనూ ఈ sales tax administration ఎట్లా జరుగుచున్నది, దానిలో ఏమైనా మార్పులు చేయడానికి వీలవుతుందా లేక దానివల్ల ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చుటకు, దానిలోని defects తీసివేయుటకు సంబంధించిన ఈ విషయాలన్నీ సాకల్యంగా పరీక్షించుటకు ఒక కమిటీని త్వరలో ఏర్పాటుచేస్తామని చెప్పారు. బహుశః ముగ్గురినో, నలుగురినో కమిటీగావేసి ఈ sales tax administration ఇంకా ఏవిధంగా జరిగితే బాగుంటుందో పరిశీలన చేయబోతున్నారు. ఈ సందర్భంలో ఈ purchase tax అనేది మనం ప్రారంభిస్తున్నామంటే ఇదిఒక important step. ఇతరప్రాంతాలు ఈ విషయమై ఏమిచేశాయో నాకు తెలియదు. Madras చేయలేదు. మన deficit పూడ్చుకోడానికి చేసే అన్ని ప్రయత్నాలలోనూ ఇది పెద్దదనికూడా నే నాశిస్తున్నాను. Member లందరూకూడా చాలా ఉదారంగా తోడ్పడ్డారు జాలయ్యగారు "ఊరికే act ను pass చేస్తే చాలదు; అందువల్లనే ఆదాయంరాదు; ఇతరరాష్ట్రాలకు పోయేటటువంటి సరకులు దొంగతనంగా పోకుండా పట్టుకోడానికి సరియైన బందోబస్తుచేసి చౌకీలు పెడితేగాని మనకు తగినటువంటి ఆదాయం రాదు" అన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో తగిన ఏర్పాట్లన్నీ చేస్తున్నది. కొన్ని ముఖ్యమైనజిల్లాలలో ఈ leakage లేకుండా చేయడానికి ముందు రెండు జిల్లాలలో ఎక్కువ staff ను నియమించే పెద్దప్రయత్నం జరుగుచున్నది. ఆ రెండు జిల్లాలలో ఈ కార్యక్రమం జయప్రదంగాసాగి, ఆదాయం పెరిగితే ఇతరజిల్లాలలోకూడా ఈ special staff వెయ్యడానికి మేము ప్రయత్నం చేస్తాం.

SRI P. SREERAMULU:—ఈ రెండు జిల్లాలలో గుంటూరుజిల్లా ఉన్నదేమో తెలియజేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఉందో లేదో తరువాత తెలుస్తుంది. Sales Tax Enquiry Committee వారు ఈనాడు విశాఖపట్టణం నుంచి నెల్లూరుజిల్లావరకూ పర్యటించి అనేకమంది వర్తకులతో సంప్రతించి, దీనిలో ఏమి improvements చేయడానికి వీలవుతుందో విచారిస్తున్నారు. పట్టాభి రామారావుగారి కమిటీ సిఫార్సులను అనుసరించే మేము ఈ బిల్లు తీసుకువచ్చామని మొదటనే చెప్పినాను. ఆ కమిటీవారు మనకు సరియైన సలహాలిచ్చి మనకు న్యాయంగా రావలసిన ఈ sales tax ద్వారా పన్నంతా వచ్చేటట్లుగా చేస్తారని ఆశిస్తున్నాను. వారికృషి జయప్రదంకావాలని వాంఛిస్తున్నాను. Members

దీనికి అక్కడ వ్యతిరేకత చూపించకుండా దీన్ని pass చేస్తున్నందుకు నా హర్షాన్ని ప్రకటిస్తున్నాను.

MR. SPEAKER.—The question is:

> That the Andhra General Purchase Tax Bill, 1956 be passed into law.

The motion was carried and the Bill was passed into law.

IV. GOVERNMENT MOTION.

Discussion on the States Reorganisation Bill, 1956—(contd.)

MR. SPEAKER.—The House will now resume discussion of the States Reorganisation Bill, 1956.

THE HON. DR. B. GOPALA REDDI.—Sir, I beg to move the following amendments to the Government resolution moved on 4th April 1956:

1. "In item 5, that the words 'and that notwithstanding anything to the contrary in the Constitution' be deleted, and the words 'by making necessary amendments to Article 172 of the Constitution' be added at the end of the item."

2. "That item 6 be deleted and the succeeding items be renumbered as items 6 and 7".

3. "Add the following as new item 8:

   'This House recommends that provision be made in the Bill for the merger of Andhra State Financial Corporation and Hyderabad State Financial Corporation after the appointed day."

నిన్న అయ్యపరెడ్డిగారు మొదలైన వారంతాకూడా ఈ wording happy గా లేదు అన్నారు. "Not with standing anything to the contrary in the existing constitution" అనేటటువంటి పదములకు బదులు "By making necessary amendments to Article 172 of the constitution" అని మార్చవలెనని ఒక verbal amendment నేను

Dr. B. Gopala Reddi] [6th April 1956

ప్రతిపాదించినాను. ఇంకా దాంట్లోనే "This house further recommends that the State of Andhra with the transferred territories from the Hyderabad State be treated as a new State for the purpose of the bill." అని Item 6 లో ఉన్నది. దీన్నిగురించి కొంతమంది ఆక్షేపణ చేశారు. మన రామకృష్ణరాజు గారు వగైరావారికంతా ఇలా చెప్పినదానివల్ల వచ్చేటటువంటి advantages కన్న disadvantages ఎక్కువగా ఉన్నాయేమోనని సందేహం ఉంది. ఏమైనప్పటికీ ఇప్పుడెల్లాయున్నదో అట్లానే ఉంచమని, ఈ amendment అవసరంలేదని అది delete చేయమని కోరుతున్నాను. మనం ఇటీవల ఆంధ్రదేశంలో Finance Corporation పెట్టినాం. బెజవాడలోనే దానికి ప్రారంభోత్సవం అయినది. దానికి director లు appoint ఐనారు. 2 కోట్ల రూపాయిల మూలధనంతో అది ప్రారంభమయింది. కాని ఈ బిల్లులో దానిసంగతే లేదు. Appointed date ఐనతరువాత Hyderabad State Finance Corporation నే ఆంధ్ర ప్రదేశానికంతా కూడా అనువర్తింపజేయాలని చెప్పారు కాని దీనివిషయమేమవుతుందనేమాట వారు చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వంవారికి వ్రాస్తున్నాం. ఐనప్పటికీ Assembly కూడా దీన్ని ఆమోదిస్తే బాగుంటుంది. "This house recommends that provision be made in the bill for the merger of Andhra State Financial Corporation and Hyderabad State Financial Corporation after the appointies Day" అని రెండుకూడా amalgamate ఐపోవాలనే ఉద్దేశ్యంతో ఈ amendment కూడా ప్రతిపాదించినాము. కాబట్టి వీటిని ఆమోదించవలెనని కోరుతున్నాను.

SRI L. LAKSHMANA DASS —Sir, I beg to move the following amendment to my amendment moved on the 5th April 1956 .

"That the word 'new' be deleted in line 2 and the word 'plains' substituted for 'taluk' in line 3."

The amendment was duly seconded.

SRI S. RANGANATHA MUDALIAR .—I suggest that the word 'new' in 'new State' be deleted.

MR. SPEAKER —Yes, it will be deleted. The House will now resume discussion on the Bill.

*SRI P. SREERAMULU :—అధ్యక్షా! సుమారు 40 సంవత్సరాల నుంచీ దక్షిణ ప్రాంతంలో ఉన్న ఆంధ్రప్రాంతాల ప్రజలయొక్కయు, వెనుకబడి యున్న ప్రాంతాల అభివృద్ధిని కాంక్షించి, ఆంధ్రరాష్ట్రం యేర్పడాలని చిరకాలంగా ఆందోళన చేసిన ఫలితంగా ఇటీవలనే ఆంధ్రరాష్ట్రం రావడం, ఆంధ్రరాష్ట్రం వచ్చిన అనతికాలంలోనే ప్రస్తుత హైదరాబాదురాష్ట్రంలోని ఆంధ్రజిల్లాలనన్నింటినీ కలిపి మనమాశించినంత విశాలాంధ్ర రానప్పటికీ, విస్తృతమైన ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకాబోతున్నందుకు కేంద్రప్రభుత్వాన్ని అభినందించవలసియున్నది.

అందుకు ఆంధ్రులమైన మనంకూడా గర్వించవలసిన విషయం. ఐతే యీ bill లో సూచించబడినట్లుగా ప్రత్యేకంగా ఏర్పాటుకానున్న ఆంధ్రరాష్ట్రానికి "ఆంధ్ర-తెలంగాణా" అని నామకరణం చేయడం, ఒకవిధంగా, ఒకే అర్థాన్ని సూచించే రెండుపదాలను కలిపిన వికారపదంగా ఉన్నదని ప్రభుత్వదృష్టికి తీసుకు వస్తున్నాను. దీనికి ఉదాహరణగా "అగ్గి-నిప్పు" అని వాడితే ఎంత అర్థరహితమో "ఆంధ్ర-తెలంగాణా" అని పిలిస్తే అంతనిరర్థకంగా వుంటుందని నా అభిప్రాయము. అందువల్ల మన దేశంలో యీనాడు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, వింధ్యప్రదేశ్ అని పిలువబడుతున్నట్లు యావదాంధ్రులకు కలిపి యేర్పడనున్నఆంధ్ర రాష్ట్రానికి "ఆంధ్రప్రదేశ్" అనే పేరుమాత్రమే అన్ని విధాలా తగి ఉన్నదని, మనం కేంద్రప్రభుత్వానికి యీ రాష్ట్ర శాసనసభ ద్వారా తెలుపవలసి ఉన్నది. దీనికి నామకరణం "ఆంధ్రప్రదేశ్" అని మాత్రమే చేయవలసినదని ఒత్తిడికూడ చేయువలసిన అవసరం ఉన్నది. ఈ bill లో ఉన్నటువంటి అవకాశాలనుబట్టి తెలంగాణా ప్రాంతానికి సంబంధించినంతవరకు ప్రాంతీయసంఘాలు ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన ఉన్నది. ప్రాంతీయసంఘాలు తెలంగాణాజిల్లాలలో వెనుకబడివున్న ప్రాంతాల అభివృద్ధికి, వారికి తగురక్షణలకు కావలసిన హామీలకుగాను మంత్రుల స్థాయిలోను శాసనసభ్యుల స్థాయిలోను సంఘాలు ఏర్పరచి, కేవలం సలహా సంఘాలుగా మాత్రం ఉంటేనే పరిపాలన దృష్ట్యా మంచిదికాని. స్టాట్యూటరీ (statutary powers) అధికారాలిచ్చి సంఘాలు ఏర్పాటుచేస్తే, మంత్రివర్గ బాధ్యతలకు దైనందిన పరిపాలనకు పరస్పర విరుద్ధమైన నడకలు నడుస్తూవుంటాయి. కాబట్టి పరిపాలనలో నిత్యం ఒకవిధమైన ఆటంకాలు అభ్యంతరాలు రావడానికి అవకాశాలున్నాయని నా సందేహాన్ని వెల్లడిస్తున్నాను. రెండో విషయం, ముఖ్యంగా హైకోర్టు (High Court) ను గురించి ఈ విషయంలో, నా సహసభ్యులు మా జిల్లానుండి ఎన్నికోబడిన మిత్రులు శ్రీ జాలయ్య, నాగినేని వెంకయ్యగార్లతో నేను ఏమాత్రం ఏకీభవించను. దానికి కారణం వారు హైకోర్టుకు ప్రధానస్థానం హైదరాబాదులో పెట్టమనిన్నీ, దానికి Bench ని గుంటూరులో యేర్పాటుచేయాలని సూచించివున్నారు.

ఆ సూచనతో ఏమాత్రం, నేనేకీభవించను. కారణమేమన ఆంధ్రరాష్ట్రం వచ్చినతరువాత, ప్రసవించిన పిల్లి తన పిల్లలను, ఊరూరా త్రిప్పుతున్నట్లుగా యీ న్యాయవాదుల అగచాట్లుకూడా ఆవిధంగానే ఉంటవి. ప్రత్యేకంగా గుంటూరులో ఒక Bench ని తాత్కాలికంగా యేర్పాటుచేసినట్లయితే వుండబోయే మెరుగు సౌకర్యం ఏమిటో నాకు అర్థంకావడం లేదు. Seat of Government ఒకచోట, Seat of High Court మరొకచోట (కుర్చీ ఒకచోట, బెంచి ఒకచోట) యేర్పాటుచేసే నిరుపయోగమైన నిర్ణయాన్ని హర్షించకూడదు. కేంద్రప్రభుత్వమువారికి ప్రత్యేకంగా ఆంధ్ర శాసనసభ, ఆంధ్ర ప్రభుత్వంకూడా హైకోర్టు అన్నివిధాలా రాజధానికి కేంద్రస్థానం అయిన హైదరాబాదులోమాత్రమే వుంచవలసినదని, బెంచి ప్రతిపాదన గుంటూరులో ఏమాత్రం తగదని సుస్పష్టముగా నొక్కిచెప్పవలసినదని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఇంకో విషయం యిప్పుడే ముఖ్యమంత్రి క్రొత్తరాష్ట్రం (new state) అనే పదాన్ని తీసివేయడానికి అంగీకరించాము. ఇది అత్యంతావశ్యకము రెండుకోట్ల ప్రజలు, సుమారు 200 శాసనసభ్యులతో కూడిన ఆంధ్రరాష్ట్రంలో ఒక కోటిమంది ప్రజలు, సుమారు నూరుకుపైగా వున్నటువంటి శాసనసభ్యులతోకూడిన జిల్లాలు ప్రస్తుతమున్న మన ఆంధ్రరాష్ట్రంలో కలుస్తున్నాయిగాని కేవలం క్రొత్తగా రాష్ట్రం యేర్పాటుకావటం మాత్రం కాదనిన్ని యీ కారణంచేతనే ఉన్న రాష్ట్రంగానే (Existing state) గా మాత్రమే పరిగణించవలసినదని క్రొత్తరాష్ట్రంగా (New state) గా పరిగణించడానికి వీలు లేదని సూచనచేస్తున్నాను. ఇంకొక్క విషయం. యిప్పుడు మన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంలోవున్న ప్రభుత్వసర్వీసులలో (Government services) లో నున్న ప్రభుత్వోద్యోగుల జీతాలు ప్రస్తుతం హైదరాబాదు ప్రభుత్వంలోవున్న ఉద్యోగస్థుల జీతాలస్థాయికి చాలా తేడాఉన్నది హైదరాబాదు ప్రభుత్వవుద్యోగుల జీతాలతోపాటు మన వుద్యోగులకుకూడ ఆ స్కేల్సులోనే జీతాలనుపెంచి, ఉన్నతస్థాయికి తీసుకుపోయి సమానవేతనాలను ఏర్పాటుచేయడం రాబోయే పరిపాలనకు కూడా వుత్సాహకరంగా ఉంటుందని నేను ప్రభుత్వానికి సలహాయిస్తున్నాను. అట్టి ఏర్పాటుకుకూడా యీ బిల్లులోనే అవకాశమీయవలసినదని నేను ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

SRI M. NAGESWARA RAO :—అధ్యక్షా! గడచిన 4 రోజుల నుంచీ జరుగుతున్నటువంటి చర్చలు వింటూంటే 1947 సంవత్సరం స్ఫురణకు వస్తున్నది. ఆనాడు భారతదేశం స్వరాజ్యం అందుకునేవేళ. స్వరాజ్య సంపాదనకు అవిరళకృషి చేసిన గాంధిమహాత్ముడు ఆశుభసమయాన వైభవోజ్జ్వలంగా జరుగుతున్న మహోత్సవానికి హాజరుకాలేదు. ఎందుకు రావడంలేదంటే "పాకిస్తాన్ విభజించి

సగం భారతదేశానికి నేను స్వరాజ్యం కల్పించగలిగాను. అఖండభారతావని చూచేటటువంటి ఆశ నాకులేదని'' బాధతో వెలిబుచ్చారు. అదేమోస్తరుగా యీనాడు ఆంధ్రప్రదేశ్ ప్రారంభంకాబోయేటప్పుడు ఇటు బళ్ళారి అటు పర్లాకిమిడి లేకుండాకూడా ఆంధ్రప్రదేశ్ ప్రారంభంచేస్తున్నాం. నిజముగా ఇది ఆంధ్రదేశంలో రాజకీయ చైతన్యంకలిగినవారికి ఒక విధంగా బాధకలిగించేటటువంటి రోజు. ఉత్సాహానికి, ఉద్రేకానికి అనుకున్నంతగా అవకాశంలేదు. ఏమయినప్పటికీ ఆంధ్రులు 1911 సంవత్సరంలో మొట్టమొదటగా గుంటూరుజిల్లా బాపట్ల గ్రామంలో ఆంధ్రరాష్ట్రోద్యమం ప్రారంభించి రాష్ట్రసంపాదనకై 40 సంవత్సరాలు కృషిచేశారు. ఆంధ్రులుచూపిన బాటలోనేనడచి యితర రాష్ట్రాలప్రజలు తమ రాష్ట్రాలను సాధించుకోగల్గుతున్నారు. ఐతే ఆంధ్రులు తమ రాష్ట్రంకొరకై 40 సంవత్సరాలు వేచి ఉన్నారంటే దానికి ప్రబలమైన కారణముంది ఆంధ్రదేశంలో ఉండే వారంతా ఆవేశం కలగినటువంటివారయినప్పటికీ Congress High Command అడుగుజాడల్లో నడుస్తున్నారు. అందుచేతనే ఆంధ్రరాష్ట్రసంపాదనకు 40 సంవత్సరాలు పట్టిందని చరిత్రే కనపరుస్తుంది. 1938 సంవత్సరంలో Round Table Conference కు వెళ్ళినప్పుడుకూడా పర్లాకిమిడి రాజాగారు వారియొక్క పర్లాకిమిడిని కలిపినరోజులలో Round Table Conference Simon Commission వీటన్నిటిని 1927 లో Boycott చేయాలని చెబితే ఆంధ్రులు శిరసావహించారు. కావలసినది భారతదేశ శ్రేయస్సు ప్రధానదృష్టిగాని కించిద్భావంతోగాని స్వల్పలాభాలతోగాని ప్రధానంలేకుండా భారత శ్రేయస్సే ఆశయంగా పెట్టుకున్నటువంటి జాతి ఆంధ్రజాతి అనేటటువంటిది చరిత్రే రుజువు చేయగలిగింది. దానికి గొప్ప నిదర్శనం మళ్ళా మన మద్రాసురాష్ట్రం వదిలిపెట్టగలిగాంఅంటే మద్రాసు రాష్ట్రానికిఖ్యాతి, కీర్తివచ్చిందంటే దానికి ఆంధ్రులయొక్క రక్తాన్ని ఆంధ్రులయొక్క శక్తి సామర్థ్యాల్ని ఆహుతిచేసి మద్రాసు పట్టణానికి కీర్తితీసుకునివచ్చి ఏ విధమైన బెంగలేకుండావచ్చాం. ఈ ఆంధ్రప్రదేశ్ ప్రారంభం కాబోతున్నదంటే యీ ఆంధ్రప్రదేశ్ యొక్క చరిత్ర భారతదేశ చరిత్ర ప్రధానఘట్టములో పెంచటానికి కావలసినటువంటి సదుపాయాలు మన ఆంధ్రదేశంలో ఉన్నవి. ఒక పరిశ్రమలు మినహా ఈనాడు మనయొక్క భారతదేశం స్వతంత్రం వచ్చిన తరువాత ప్రపంచంలో రెండవ స్థానం ఆక్రమించింది, ఆహార ధాన్యపంటలలో రెండవస్థానం ఆక్రమించిందంటే ముఖ్యంగా యిప్పుడున్నటువంటి యీ నీటి ఒనరులు కృషివల్లనే. మనం ఆంధ్రదేశంనుంచి దాదాపు 5 లక్షల టన్నుల ధాన్యం ఎగుమతి చేయగల అర్హత కలిగి ఏనాడో ఒక నాడు ప్రపంచం దృష్టిఅంతా ప్రపంచంలో ఉన్నటువంటి వైజ్ఞానిక నిధుల

Sri M. Nageswara Rao] [6th April 1956

దృష్టిని కేంద్రీకరించిన యీ నాగార్జున సాగర్, ఈనాడు శిధిలమయి పోయి శిల్యావస్థలో నున్నటువంటి నాగార్జున సాగర్ అనే ఒక project ను తయారు చేస్తున్నాంఅంటే యిది మళ్లా ప్రపంలో ఉన్నటువంటి అన్ని project లకంటే కూడా ఒక గొప్ప project గా చేయబోతున్నాం అంటే నిజముగా యీకీర్తి ఆంధ్ర మంత్రి వర్గానికి ఆ చంద్రతారార్కంగా రాబోయేసమయమని నిర్వివాదాంశమని అందరూ కూడా ఎరిగినటువంటిదే. పోతే హైదరాబాదు యీనాడు మనకు వస్తుందంటే యీ పరిశ్రమలకు కావలసినటువంటి బొగ్గు, ప్రపంచంలోకల్లా అతిసుందరమైనటువంటి ఎల్లోరా గుహలుకూడా ఖనిజసంపదలలో అన్నిటికి మించిపో గలిగినటువంటి శక్తి యీ ఆంధ్రప్రదేశానికి రాబోతున్నది ఆంధ్రప్రదేశ్ వస్తుందని మనం అంతా కూడా ఏమి చేయాలనేటటువంటిది ఒకటి మాత్రం ఉన్నది ముఖ్యంగా చేయవలసిన అవసరం ఒకటిమాత్రం ఉన్నది. ఆంధ్రులకు Opposition వాళ్లు కానివ్వండి Congress వాళ్ళే కానివ్వండి క్రమశిక్షణ, భారతశ్రేయస్సే ప్రధానం, ఆంధ్రులు తరువాత అనేటటువంటి దృష్టి మనం పెట్టుకుంటేగాని, మనం ఏ విధంగా నైనాసరే ముందుకు పోవడానికి అవకాశంలేదు.

ఈనాడు బళ్ళారి ఆంధ్ర దేశంనుండి విడిపోతున్నది. పర్లాకిమిడి మనకు రాకుండా పోతున్నది. భారతదేశంలో ప్రతి ఉద్యమంలోను, అలజడిలోను ఆరితేరిన అందెవేసిన చేతులు ఆంధ్ర దేశంలో ఉన్నాయి. ఐనప్పటికి నాయకులు వేచియుండమన్నారు. కాబట్టి వారిమాటలు శిరసావహిస్తున్నారు దీనిని కేంద్రం గమనించి ఆంధ్రుల కోర్కెలు తీర్చడానికి కృషి చేయవలసియుంటుంది.

ఇక విశాలాంధ్రలో 72 సభ్యులతో లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉండాలని దాదాపున ఏకగ్రీవ నిర్ణయంవచ్చింది. ఆంధ్ర దేశంలో ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నవి. ఇక్కడ అనేక జాతులవారు ఎన్నికలలో పోటీ చేసేందుకు ఏ విధమైన అవకాశమూలేదు. మనం ముఖ్యంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ కావాలన్నప్పుడు పెద్దలు, వయో వృద్ధులు, విజ్ఞానవేత్తలు గ్రామ గ్రామానికి పోయి ఓట్లు సంపాదించడం చాలా కష్టమని, అందుచేత అటువంటివారికి అవకాశం కల్గించవలెనని అన్నాము. నిజంగా వీరికి సదవకాశం కల్గించాలనే ఆశయం ప్రధాన మంత్రి మొదలుకొని నావరకూ ఉండినట్లయితే ఒక విధానమవలంబించితే సాధించగలమని నా ఉద్దేశము. ఈ 72 సీట్లలో unrepresented classes కు 10 సీట్లు, స్త్రీలకు 10 సీట్లు కేటాయించాలి.

THE HON. DR. B. GOPALA REDDI :—అంతేనా! ఇంకా మేము ఎక్కువ సీట్లు యివ్వవలెననుకొంటున్నామే!

6th April 1956]

SRI. M. NAGESWARA RAO :—గోపాలరెడ్డిగారిని చూస్తే ఎక్కువ సీట్లు యిస్తారనే అభిప్రాయం పుడ్తుంది. కాని ఆచరణ పూర్వకంగా వచ్చి కనీసం ఐదు సీట్లు స్త్రీలకు కేటాయించినా మహిళాలోకం అభినందించగలదని నేను విశ్వసిస్తున్నాను. కనుక స్త్రీలకు ఎక్కువ ప్రాతినిధ్యము యివ్వవలసి ఉన్నది. Council of States కు మొన్న జరిగిన ఎన్నికలలో ఆంధ్రనుండి ఎన్నికయిన నలుగురు ప్రతినిధులలో ఒక మహిళ ఎన్నికయింది. యావద్భారతంలో ఈవిధంగానే జరుగవలెనని చెప్పటందుకు మనకు అవకాశం వచ్చింది. శాసనపూర్వకంగా కాక పోయినా మనం ఆచరించే విధానాలవల్లనైనా స్త్రీలకు సరైన ప్రాతినిధ్యం వచ్చేటట్లు చూడాలి. Legislative Council కు వారు 25% గా నైనా వచ్చేటట్లు చేయాలి. ఈవిధంగా చేయకల్గితే మహిళాలోకానికి న్యాయాన్ని కలుగచేసిన వారమవుతాము, అంతేగాక భారతదేశానికి కొత్త మార్గాన్ని చూపించిన ఖ్యాతి ముఖ్య మంత్రి గోపాలరెడ్డిగారికి, ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారికి దక్కుతుంది.

THE HON. DR B. GOPALA REDDI:—ఆంధ్ర దేశంలో ఈనాడు నాలుగువేల పంచాయితీలు ఉన్నాయి, పంచాయితీలలో నాలుగువేల స్త్రీలను co-opt చేసుకొనవలసిందిగా మనం సవరణ చేశాము. ఇది మార్గదర్శకమైన సవరణ.

SRI M. NAGESWARA RAO:—ఆంధ్ర దేశంలో నాల్గువేల స్త్రీ సభ్యులను పంచాయితీలకు co-opt చేసుకొనమని ప్రతిపాదించడంతోనే సరిపోదని నేను మనవిచేస్తున్నాను. ఇంతటితోనే వారిని సంతృప్తిపడమని చెప్పడం ధర్మం కాదని నేను చెప్పతున్నాను గాని వద్దని చెప్పడంలేదు.

కౌన్సిల్‌లో శాసనం చేసేశక్తి గలవాళ్ళు, విద్య గలిగినటువంటి వృద్ధులు ఉండవలెనని నా నమ్మకం. శ్రీ పి. వి. జి. రాజుగారు, "45 సంవత్సరాలు దాటిన విద్యావేత్తలకే Legislative Councils లో స్థానమిస్తే ప్రతిపక్షంగూడా హృదయ పూర్వకంగా ఆమోదిస్తుంది" అన్నారు. Bernard Shaw లాంటివారు Indian Constitution చదివిన మీదట "Any clever man in India can become an M. P." అన్నారు.

కనుక అపోహాలకు దారితీసే విధానాలను అవలంబించక భారత దేశానికి నూత్నవికాసాన్ని కలిగించే పద్ధతిని, తక్కిన రాష్ట్రాలవారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అవలంబించిన పద్ధతి ఆచరించతగినది, అనుసరించతగినది అని హర్షించే రీతిని క్రొత్త మార్గాలను చూపించేందుకు ఆంధ్ర ప్రభుత్వం కృషిచేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

SRI A. KALESWARA RAO :—అధ్యక్షా మహాశయా! ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన అన్ని అంశాలను బలపరుస్తూ, వాటికి నేను చెప్పబోయే రెండు items ను చేర్చవలెనని కోరుచున్నాను. మొదటిది విషాద గాథ కలిగిన బళ్ళారి విషయము. ఆంధ్రదేశం మద్రాసు, బళ్ళారి, బస్తరు, బరంపురాలను కోల్పోయింది. ఇది విషాద గాథ. దీనినంతటినీ చూస్తే ఇది ఆంధ్రదేశపు దురదృష్టమా అనిపిస్తున్నది. దీనికి తోడు మనలో ఏకాభిప్రాయంలేదు. మనమీద మనకు నమ్మకంలేదు. ఇంత విస్తీర్ణంకల్గిన దేశం మనది అంటే మనలో కొందరు దానిని సామ్రాజ్యవాద తత్వమని అభిప్రాయమని అంటారు. అది నిజంకాదు. మన రాజ్యం విస్తృతమైనరాజ్యం మెగస్తనీస్ మగధరాజ్యం తర్వాత భారతదేశంలో మిక్కిలి బలవత్తరమైన ప్రతిష్ఠకలిగిన రాజ్యం ఆంధ్రమేనని చెప్పాడు. మగధ మన రాష్ట్రంకన్న చిన్నది. ప్రక్కనున్న అనేక రాష్ట్రాలను కలుపుకొంటే అది పెద్దరాజ్యమయింది. ఆంధ్రదేశం అలాగున రాష్ట్రాలను కలుపుకొనలేదు. చాళుక్యవంశజుడైన విజయాదిత్యుని కాలంనుండి త్రిలింగగా విస్తృతి పొందినది. త్రిలింగనామము ఎవరో పండితుడు వాడినమాట. ద్రాక్షారామం, కాళేశ్వరం, శ్రీశైలంకు మధ్యనున్న దేశమే త్రిలింగమని ఆయనపేర్కొన్నాడు. అది చిన్న విషయము. అసలు ఆంధ్రదేశానికి త్రిలింగం సార్థక నామము, ఉత్తరానబస్తరు. దక్షిణాన కాంచీపురం యిది ఆంధ్రదేశానికి సరిహద్దు. ఇంత విస్తృతికల్గినరాజ్యము నవ్యాంధ్రలిపి సృష్టింపబడిన చాళుక్యరాజుల కాలంలో, విజయాదిత్యుని కాలంలో ఉన్నటువంటి రాజ్యం ఈ రాజ్యమే. కాకతీయులను, తర్వాత తుళువ వంశజులైన విజయనగర రాజులకు వచ్చింది. అనంతరం గోల్కొండ నవాబులకు చివరకు నైజాంవారికి సంక్రమించింది. తర్వాత బ్రిటిషువారి చేతిలో విచ్ఛిత్తి కాబడ్డది కనుక మనకు రావలసిన ప్రదేశాన్ని మనం కోరడంన్యాయం. ఇందులో దురాశతో యితరుల రాజ్యాన్ని కబళించాలనే బుద్ధి ఏమీలేదు. "అబ్బో ఇంతరాజ్యం వీళ్లు అడుగుతున్నారే" అని యితరులు మనలనుచూచి ఓర్వకపోవచ్చును. అది న్యాయంకాదు కాబట్టి నేను ప్రత్యేకంగా ఒక సవరణ చేస్తున్నాను. తక్కిన విషయాలనుగురించి మిత్రులు శ్రీ గోపాలకృష్ణయ్యగారు తదితరులు చెప్తున్నారు. వాటి విషయమై నేను ఏమీ చెప్పను. కాని మొన్నమొన్ననే అన్యాయంగాపోయిన బళ్ళారి విషయమై మీ దృష్టికి తెస్తున్నాను. బళ్ళారి విషయమై మనందరిలో ఏకాభిప్రాయం ఉన్నది. బళ్ళారి విడిపోయిందనే తీవ్రమైన ఆ వేదనకూడా ఉన్నది.

గతంలో Khelkar award ప్రత్యేకంగా కాంగ్రెసుకమిటీలకోసంవచ్చింది. దానిలో సూచించిన నిర్ణయం పది ఏండ్లవరకూ వర్తిస్తుందన్నారు. అది యిప్పుడు పాతపడిపోయింది కాని ఇదివరలోనే మిశ్రావచ్చారు, Andhra State act లో తాత్కాలికంగా ఏయే ప్రదేశాలను చేర్చాలని చెప్పేందుకు జస్టిస్ మిశ్రావచ్చారు.

వారి అభిప్రాయాలు తాత్కాలిక అవసరాలకే వర్తిస్తాయి. కర్ణాటక-ఆంధ్ర, తమిళ-ఆంధ్ర, ఒరిస్సా-ఆంధ్ర, మధ్యప్రదేశ్-ఆంధ్ర సరిహద్దులను శాశ్వతంగా నిర్ణయించేందుకు వారు రాలేదు. అప్పటికి ఈ జిల్లాలతో ఆంధ్ర దేశం ఏర్పాటుచేస్తే బాగుంటుంది. తర్వాత సరిహద్దుల నిర్ణాయకసంఘం వచ్చినపుడు శాశ్వతమైన రాష్ట్రాన్ని ఏర్పాటుచేయవచ్చుననే భావంతో కేంద్రంవారు వారిని పంపించారు. కనుక వారి సూచన ముఖ్యమైన విషయంగాదు. తర్వాత కమిషన్ ఏర్పడ్డది సమగ్రమైన విచారణచేసింది. ఆ కమిషన్ వ్రాసిన సిఫార్సులవల్లనే మనకు ఈనాడు విశాలాంధ్ర ఏర్పడబోతున్నది. ఆంధ్రదేశ ఉజ్వలభవిష్యత్తుకు, ఆర్థిక అభివృద్ధికి విశాలాంధ్ర ఎంత అవసరమో వారు వ్రాశారు. "ప్రస్తుతం తెలంగాణా ప్రజలు కొంత వెనుకబడి ఉన్నారు గనుక వారిని ఇప్పటికి అలాగే ఉంచండి, ఆరేండ్ల తర్వాత వారే ఆంధ్రలో కలిసిపోయేందుకు ఉద్యుక్తులవుతారని ఆశిస్తున్నామని" అన్నారు. కనుకనే "విశాలాంధ్ర ఆరేండ్లవరకు వాయిదా వేయడమేమిటి యిప్పుడే యివ్వవలసింది" అని పండిత నెహ్రూ, ఢేబర్, పంత్ గార్లు అనడానికి కారణమయింది. అంటే హైకమాండ్ S. R. C. రిపోర్టును అంగీకరించినదన్నమాట. ఐతే యిప్పుడు వారు బళ్ళారివిషయం అంగీకరించక పోవడం చాలా అన్యాయం. బళ్ళారివిషయంలో S. R. C. వాళ్లు చాలా చక్కగా వ్రాశారు. "20 లక్షల ఆంధ్రులను కర్ణాటకం భరిస్తూండగా ఒక లక్ష మంది కర్ణాటకులను విశాలాంధ్ర భరించలేదా" అన్నారు. ఇంతకూ మనకు యిచ్చే ప్రదేశమెంత? బళ్ళారి, సిరిగుప్ప, హాస్పేట మనకు వస్తాయి. ఒక లక్షమంది కర్ణాటకప్రజలు మన దేశంలో ఉంటారు. దీనివల్ల వారికి వచ్చే నష్టమేమిటి? 19కోట్లు ఖర్చుపెట్టిన తుంగభద్రపై మన యాజమాన్యం వస్తుంది. దీనిపై predominant interests ఆంధ్రులదీ అని మైసూరువాళ్లు ఒప్పుకున్నారుగూడ. వీటన్నిటిని దృష్టిలో నుంచుకుని S. R. C. సహేతుకమైన రిపోర్టు వ్రాస్తే దానిని హైకమాండ్ త్రోసిపుచ్చడం న్యాయంకాదు. నేనుగూడ ఢిల్లీ వెళ్ళినవాడినే. హైకమాండ్‌తో. మాట్లాడినవాడినే వారితో మాట్లాడినప్పుడు "విశాలాంధ్ర విషయం మొదట ఆలోచించండి. తక్కిన విషయాల సంగతి ఎందుకు అనే భావం వారిలో ఉన్నదని నాకర్థమైంది. ఇది మన దురదృష్టం. విశాలాంధ్ర తగాయిదా ఎప్పుడయితే వచ్చిందో దాంతో మన energies, శక్తి, హేతువులన్నీ పోయినవి. ఢేబర్ గారితో మాట్లాడితే "మొదట విశాలాంధ్ర విషయం చెప్పుకో, బళ్ళారివిషయం మాట్లాడవద్దు" అనేవారు. పంత్ గారు "మీ విశాలాంధ్ర విషయంచెప్పు. తర్వాత మీరు మీరు ఎలాగు సవరించుకొంటారో చూసుకోండి. తక్కినవిషయాలు మాట్లాడవద్దు" అనేమోస్తరుగా వచ్చింది. వారి

Sri A. Kaleswara Rao] [6th April 1956

అభిప్రాయం అలా ఉంది. అంతేగాని ప్రభుత్వంలోనివారు గాని, non-official bodies లోని ప్రతినిధులుగాని చేసినలోపం ఏమీ లేదు దీనికి ముఖ్యకారణం విశాలాంధ్రవిషయమేనని నా నమ్మకం. మన energies గూడ విశాలాంధ్రపైననే కేంద్రీకరించడంవల్లనే బళ్ళారి పోయింది. అది నిజమే. కొప్పు ఉంటేనేగదా పువ్వులు తురుముకొనేది. మూడుకోట్ల ఇరవైఐదులక్షల ప్రజలతో విశాలాంధ్ర ఏర్పడితేనేగదా తక్కిన విషయాలు చూసుకొనగల్గుతాము.

కాని యిప్పటికీ మించిపోయినది ఏమీలేదు. మనకు అన్యాయం జరిగింది. కనుక బళ్ళారివిషయమై కేంద్రప్రభుత్వం పునరాలోచించవలసిందిగా మనం అప్పీలు చేసుకొనేందుకు యిప్పుడు వీలున్నది. ఆ హక్కు గూడ మనకున్నది. పార్లమెంటులో గూడ బళ్ళారివిషయమై పునరాలోచించమని కోరవచ్చును. S.R.C రిపోర్టులో "Bellary town is the nerve centre of Rayalaseema" అన్నారు. రాయలసీమయొక్క నైసర్గికమైన రాజధాని అన్నారు. ఇది ఎంతో అందమైన బస్తీ. గుంటూరు బెజవాడలకన్నా చిన్నదైనప్పటికీ ఎంతో అందమైనపట్టణం. దీనిని పోగొట్టుకొనడం చాలా దుఃఖకరమైనవిషయం. ఇంతేగాక తక్కిన విషయాలన్నీ పునరాలోచనచేసి ఆంధ్రరాష్ట్రంలో బళ్ళారిని కలుపవలెనని అప్పీలు కోరవలసిందిగా విజ్ఞాపనచేస్తున్నాను.

రెండవది చిన్న సవరణ, ఇప్పుడు Regional Committee ఏర్పడాలని agreement జరిగింది. వారు విద్య, ఆర్థికలోపములు ఉన్నవి కనుక మాకు అసెంబ్లీ మెంబర్లు మంత్రులతో ఒక Regional Committee ఉంటే బాగావుంటుంది అని అన్నారు. మీకు దయ్యం majority ఉన్నది కనుక మాకు భయముగా ఉంది అన్నారు. వారు కోరినారు కాబట్టి ఇస్తున్నాము. Punjab, PEPSU కు కమిటీ కావలెను. అయితే మనకు కావలసినది తెలంగాణా area కు మాత్రమే రీజియనలు కమిటీ.

అలాగే రెండు హైకోర్టులు, రెండు కాంగ్రెసు కమిటీలు పెట్టినట్లు ఉంటుంది. తెలంగాణా రాయలసీమలకు ఒక హైకోర్టు, కోస్తాప్రాంతాలకు గుంటూరులో హైకోర్టు ఉంటే బాగావుంటుంది.

గవర్నరువిషయములో మనవారు ఆక్షేపించారు. గవర్నరు ప్రెసిడెంటుకు agent గా ఉంటాడు అని S. R. C. Report లో వ్రాసినారు. ఆయన ఏమి చెయ్యవలెనో instrument of instructionsలో ఉంటుంది. Cabinet advice తీసుకోవలెను. ఇష్టములేకపోతే President కు వ్రాసి ఏమి కావలెనో అది చేస్తారు. ప్రత్యేక తెలంగాణాకు ఒక రీజియనలు కమిటీ కావలెను కాబట్టి

మీరందరూ ఏకగ్రీవముగా ఈ రెండు సవరణలు అంగీకరించవలెనని కోరుతూ విరమించుచున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, బళ్ళారిని గురించి పర్లాకిమిడిగురించి మిత్రులు ప్రత్యేకమైన తీర్మానాలు యిస్తున్నారు. ఆ విషయంలో నా సవరణగూడ ఉన్నది గనుక ఆ రెండింటిని కలుపడం అనవసరం అని, దానిని ప్రత్యేకంగా యిస్తే బాగుంటుందని తలచి నేను సమన్వయించి ఒకే సవరణ తీసుకువస్తున్నాను.

Boundary Commission విషయమైగూడా వేరే నా సవరణ ఒకటి ఉన్నది. ఐతే ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారి సవరణలోగూడా Boundary Commission విషయమై ఉంది గనుక దీనికి సంబంధించినంతవరకు మాత్రమే నా సవరణలో పేర్కొంటున్నాను.

Boundary Commission be appointed by the Government of India for demarcating the areas referred to in clauses (g) to (i) and adding them to the Andhra State.

దానిలో ప్రధానఉద్దేశము ఏమిటంటే :—మనకు ఆంధ్రరాష్ట్రము రావడములో ఎంత సంతోషము ఉన్నదో అంతబాధకూడా ఎక్కువగాపడుతున్నాము. మన చుట్టుప్రక్కలవారు హైదరాబాదుపోయి ఉత్సవము జరుపుకున్నప్పుడు మన సోదరులు బస్తరు, పర్లాకిమిడి, బళ్ళారివారు కళ్ళనీళ్లు పెట్టుకోవలసి వస్తున్నది. కాళేశ్వరరావుగారు చెప్పిన విశాలాంధ్రకుకూడా ఇంపీరియలిజము ఆంధ్రులు కోరుతున్నారు అనే వాదన వస్తున్నది. కొత్తప్రాంతాలు ఒకస్టేటుగా ఏర్పడుతున్నవి. ఉదాహరణకు బస్తరు Orissa లో ఉండేది మధ్యప్రదేశ్‌కు పోతున్నది 1920 లో పట్టాభి, ప్రకాశం కమిటీవేసి ఉత్తర ప్రాంతం నిర్ణయించవలెనని ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు కమిటీ నిర్ణయించింది. వారు ఒరిస్సాకు సంబంధించి ఒక నిర్ణయముచేశారు. అదేవిధముగా కొండా వెంకటప్పయ్యగారిని సర్వోత్తమరావుగారిని బళ్ళారికి వేశారు. కేల్కార్ పార్టీ 10 సంవత్సరములవరకు వేరేకమిటీ ఉండాలన్నారు. ఎవరూ try చెయ్యలేదు. కాబట్టి అది permanent అయిపోయింది. అదే విధముగా దక్షిణమున మైసూరు State ఉన్నది. సంస్థానములు ఉన్నవి. బ్రిటిషు ప్రభుత్వముతో పోరాటములో ఉండి దానిని వదలుకున్నాము. మనకు అనుకునిఉన్న బళ్ళారి ప్రాంతము మనకు రావలయును. ఆంధ్ర ఏర్పడినప్పుడు పాతప్రాంతాలతోనే వచ్చినాము. రాజగోపాలాచారిగారు గోపాలక్రిష్ణయ్య నా కోరికలతో వ్యతిరేకిస్తే అక్టోబరు ఒకటికి మీరాష్ట్రమురాక ఆలస్యంకావచ్చును, కనుక వెంటనే ఆంధ్ర

Sri Vavilala Gopalakrishnayya] [6th April 1956

రాష్ట్రము తీసుకొనవలెను అన్నారు. ఈనాటికికూడా మనము ప్రయత్నముచేస్తున్నాము ఫైసలుగా తేలలేదు. కేర్కారుఆవార్డు తరువాత మీరు ఎప్పుడైనా బళ్లారి మీదని అన్నారా అని మిశ్రాగారు కాంగ్రెసుకమిటీని అడిగినప్పుడు కాశేశ్వరరావుగారు, హరిసర్వోత్తమరావుగారు, M. R. అప్పారావుగారు, వారు కమిటీకి చెప్పుకున్నారు దక్షిణ దేశములో 20, 30 లక్షల ఆంధ్రులుఉన్నారు. ఆ ప్రాంతము కావాలని అడగము. అనుకొనిఉన్న ప్రాంతాలన్ని కలసిననాడే సమగ్ర ఆంధ్ర రాష్ట్రము అవుతుంది. ఈనాడు భాషారాష్ట్రము అయినది మనది

ఇంకొక ముఖ్యవిషయం ఈ రాష్ట్రం ఆ రాష్ట్రం కలిసినపుడు సెర్విసెను విషయము మనవి చెయ్యవలసిఉన్నది. మనము ఇప్పుడు వెళ్లుతున్నాము అక్కడకు మనకు ఒక రకమైనరూల్సు, వారికి ఇంకొక రకమైనరూల్సు ఉండవచ్చును. రేపు కలసినపుడు వారిరూల్సు వారికి, మనరూల్సు మనకు వారి జీతాలువారికి, మనజీతాలు మనకు అమలుజరిగితే చాలా ప్రమాదము. జీతాల విషయము ఏమిచేస్తారో నేను చెప్పలేను. జీతాలవిషయము వచ్చినపుడు వారి జీతాలు తగ్గించకూడదు, వారి కేడర్లు తగ్గించకూడదని హామీలలోఉన్నది. అందుచేత వీరికి వాటిజీతాలు ఇవ్వవలెను. Rules merge కావలెను. వేరె వేరే Rules ఉండకూడదు. Complete merger గా ఉండవలెను. ఆ క్లర్కుకు వేరే Rule, ఈ క్లర్కుకు వేరేరూల్సు ఉండకూడదు. ఆ విధముగాచేస్తే Services లో ఉత్సాహము, moral పోతుంది. ఆంధ్ర అభివృద్ధి కుంటుపడుతుంది. అందుచేత మన రాష్ట్రముకూడా కేంద్రప్రభుత్వానికి వ్రాయవలెను. లేకపోతే ఈ ప్రభుత్వమైనా జ్ఞాపకంఉంచుకొనవలెను అని మనవి చేస్తున్నాను.

Sri P. PARTHASARATHY :—ఉపాధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. నిజంగా మన ఆంధ్రమహానాయకులందరిని ఈ సందర్భంలో అభినందించడానికి తగిన అవకాశం నాకు కలిగినందులకు సంతోషిస్తున్నాను. ఈ ఆంధ్రమునుగురించి పాత్రోగారు మాట్లాడుతూ Those who have not been driven away by Aryans are the Andhras అని అన్నారు. ఆర్యులాకసమయంలో ద్రావిడులందరినీ దక్షిణాపథానికి నెట్టివేసే సమయంలో ఆంధ్రులు తమయొక్క వీరత్వాన్ని ప్రకటించుకొని తమయొక్క ప్రాంతములోనే వారుండేదానికి వీలైంది. కాబట్టి మూడుకోట్ల ఆంధ్రులకు ఒకే రాజకీయ అధ్వర్యానఒక్కటే రాష్ట్రమును వారు ఏర్పాటుచేసుకొనుటకు అవకాశం కల్గినందులకు వారిని సభాముఖంగా అభినందిస్తున్నాను. ఈ బిల్లులోని కొన్ని అంశములను మాత్రం తీసుకొని, కొన్ని ప్రతిపాదనలను చేయడానికి ప్రయత్నిస్తున్నాను. Zonal Councils విషయంలో

నిజంగా కేంద్రప్రభుత్వంవారు, పార్లమెంటువారు ఇరుగుపొరుగు రాష్ట్రాలలో ఒక good will ను ఏర్పాటుచేసుకొనడానికి ఈ విధమైన సదవకాశం కల్గించి నందులకు నేను సంతోషిస్తూన్నాను. మన నాయకులు అందరుకూడా ఇది మంచిది అని వాటికి స్వాగతాన్నికూడా ఇచ్చారు. Regional Council అన్నది ఒక్క తెలంగాణా ప్రాంతమునకు మాత్రమే ఇవ్వడం అనేది న్యాయంకాదు. మనం మద్రాసు రాష్ట్రంలోఉండిన సమయంలో రాయలసీమజిల్లాలు వెనుక బడిన జిల్లాలన్న కారణంచేత రాయలసీమ బోర్డు అని ఉండేది. ఆంధ్రనాయకులకు తెలంగాణా నాయకులకు సంభాషణలు జరిగేసందర్భంలో తెలంగాణా ప్రాంతానికే కాకుండా, ఆంధ్రదేశములో మిగిలిన వెనుకబడిన ప్రాంతాలకుకూడాను ఒక అభివృద్ధిసంఘమో Regional Council ను ఏర్పాటు జరుగగలదు అని పత్రికల్లో చూచాము. కాని ఆ మాట ఈ బిల్లులో ఎక్కడకూడాలేదు. ఆ ప్రస్తాపనేలేదు. నిజంగా ఆంధ్రదేశంలో రాయలసీమజిల్లాలేమి, శ్రీకాకుళం జిల్లాఏమి ఇవన్నీకూడా చాలా వెనుకబడిన ప్రాంతాలు. వీటికికూడా ఒక రీజనల్ కౌన్సిల్ను ఏర్పాటు చేస్తే మంచిదని, అందుకోసం మన ఆంధ్రప్రభుత్వం అవసరమైన ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను. పంజాబులో రెండు ప్రాంతాలకుకూడా రీజనల్ కౌన్సిల్ ఏర్పాటుచేశారు. అదేలాగున ఆంధ్రదేశంలో రాయలసీమ జిల్లాలకు, శ్రీకాకుళం జిల్లాకు ఒక రీజనల్ కౌన్సిల్ ఏర్పాటుచేయడంలో, ఏమీ అసందర్భం లేదని చెప్పుతున్నాను. ఇది చాలా ప్రధానమైన విషయం రాయలసీమ జిల్లాలలో కూడా ఈ విషయమై ఎక్కువ అలజడిగాఉంది కేవలం తెలంగాణానే వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి రాయలసీమ జిల్లాలను, శ్రీకాకుళం జిల్లాను వెనుకబడిన ప్రాంతాలు గుర్తించకపోవడంచేత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వారు ఈ విషయంలో కొంత శ్రద్ధతీసుకొని కేంద్ర ప్రభుత్వంమీద పార్లమెంటు మీద ఈ విషయంలో కొంత ఒత్తిడి తీసుకొనివచ్చి, వారికి నచ్చచెప్పి మనకు కూడా ఒక రీజనల్ కౌన్సిలును ఏర్పాటుచేస్తే మంచిదని కోరుతున్నారు. అదే కాకుండా కౌన్సిలు ఏర్పాటు చేయాలన్నారు. Ruling party Council అక్కరలేదనే తీర్మానాన్ని చేస్తారనే భయంకూడా నాకున్నది. ముక్కోటి ఆంధ్రులంతా ఒకటే రాజకీయ అధ్వర్యాన విజయయాత్ర సాగించే సందర్భంలో, Council అవుసరమా లేదా అనే సందేహంకూడా నాకు కలుగుచున్నది. అయితే 72 గురితో ఒక కోటిమందికి 24 గురు చొప్పున ఇది ఏర్పాటుచేశారు. కౌన్సిల్ కాన్సిట్యూయెన్సీ ఏర్పాటుచేసే సందర్భంలో కొంచెం ప్రావీణ్యతకు, ప్రజ్ఞకు తెలివితేటలకుకూడ ప్రభుత్వంవారు గుర్తిస్తారని మనవి చేస్తున్నాను. విశాలాంధ్ర ఏర్పడి ఈ ముక్కోటి జనంఅంతాకూడాను క్రొత్త రాష్ట్రంలో పురోభివృద్ధి చెందుతారని ఆశిస్తూ ఈ ప్రణాళికను బలపరుస్తున్నాను.

[6th April 1956

SRI L. LAKSHMANA DAS:—అధ్యక్షా, ఈ నాడు నేను దీనికి ఒక amendment తీసుకొనివస్తున్నాను. పర్లాకిమిడి వెంటనే appointed day నరికి, ఆంధ్రదేశములో కలపమనడానికిల కారణం మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను. పర్లాకిమిడి తాలూకావిషయంలో మొట్టమొదట ఒరిస్సాలో ఏవిధంగా కలిసిపోయిందన్న సంగతి మనం ముందుగా తెలుసుకుంటే పర్లాకిమిడిని వెంటనే ఆంధ్రదేశంలో కలపాలనడానికి ఎట్టి అభ్యంతరం మనకు గానీ, ఒరిస్సా ప్రభుత్వానికి గానీ, ఢిల్లీ ప్రభుత్వానికి గానీ ఉంటుందని నేను అనుకోను. ఈ విషయంలోమాత్రం ఒకటి మనవిచేస్తున్నాను. పర్లాకిమిడివిషయంలో 1924 లో Philip Deft కమిటి ఒకదానిని appoint చేశారు. ఆ కమిటీవారుకూడా ఏమి చెప్పారంటే "As far as Parlakimidi is concerned, the educated Oriyas desire amalgamation and though the majarity of the inhabitants of the Estate, are Telugus." అని ఖచ్చితంగా ఆ కమిటీ వారు చెప్పారు. అదేకాకుండా Odenal Committee వేశారు. Odenal దానికి ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు, మెంబర్సు ఎవరో ఒకరిద్దరు అనుకూలంగా వ్రాసినా, President గారు మటుకు ఖచ్చితమైన ఒక minute of dissent వ్రాస్తూ,

> The language and race are abiding factors ultimately of far greater importance than the reaction of the Zamindar. More than half of the total population is Telugu by race and Telugu is the mother tongue of nearly two-thirds.

ఈ విధంగా ఖచ్చితంగా చెప్పారు.

అంతేకాకుండా ఆకమిటీలో చాలా ముఖ్యుడు Joint Select Committee లో ఉన్న మేజరు అట్లీ ఇలా అన్నారు.

> "We have great sympathy with the desire of the Rajah of Parlakimedi for the inclusion of his estate in the province but in view of racial and linguistic composition of the population therein contained we are unable to recommend that his desire should be acceded to.

తర్వాతను White Paper publication లో కూడా పర్లాకిమిడిని exclude చేసి, అప్పటి మద్రాసు రాష్ట్రంలో ఉండాలని నిర్ణయంచేశారు. తర్వాత Sir Samuel

Hore వన మెంబర్లు Sri Jafurullahkhan ఇంకొ తర్వాత మన ఇండియా రిప్రజెంటేటివ్స్ కూడా ఈ విషయంగురించి చెప్పారు. తర్వాత Sir Samuel Hore పర్లాకిమిడిని కలుపుతూ ఆయన చెప్పిన విషయాల్లోకూడా ఒక్కటి చెబుతున్నాను.

> "The majority of the population of Parlakimedi is admittedly Telugu, on the other hand, the Zamindar, Rajah of Parlakimedi, who is a leading Oriya pressed strongly that his estate should be included in the province, that is, Orissa."
> అని Sir Samuel Hore అన్నారు

ఆవిధంగా చెప్పుతూ పర్లాకిమిడిని కలిపివేశారు. పర్లాకిమిడిని కలిపినప్పుడు కూడా మన ఆంధ్ర మహాసభ ఆనాడు evidence ఇవ్వడానికి వెళ్లలేదు. ఎందుకు అంటే అప్పటి పరిస్థితులలో బ్రిటిష్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయానికి మనం వెళ్లకూడదు. మన రైట్సును మనం reserve చేసుకొని ఉంచుకోందామనే ఉద్దేశంలో ఉండినారు. అంతేకాకుండా ధారుకమిటీకూడా ఖచ్చితంగా తెలుగు వాళ్ళే అక్కడ హెచ్చు మెజారిటీ అని చెప్పారు. ఏ విధంగా చూచుకొన్నా పర్లాకిమిడి తెలుగుదేశంలోభాగము అని చెప్పి ధారుకమిటీచెప్పిన విషయాలనుకూడా నేను మనవిచేస్తున్నాను.

> That the Telugus who have been transferred to Orissa were very unhappy and the Andhra-Oriya dispute of the north had a special feature of its own.

అని చెప్పి ధారుకమిటీకూడా రికమెండుచేసింది. ఇటువంటిపరిస్థితులలో ఈ బౌండరీసును నిర్ణయంచేసేటప్పుడు ఢిల్లీ ప్రభుత్వంకూడా కొన్ని conditions పెట్టారు. అదేమి అంటే "Race and language, geographical contiguity administrative convenience and the people concerned" అనికూడా అన్నారు. ఏవిధంగా చూచినా పర్లాకిమిడి ఒరిస్సాకు 70 మైళ్లదూరంలో ఉన్నది. ఏ ప్రాంతంనుంచి పోవాలన్నా ఆంధ్రదేశంనుంచి 70 మైళ్లు, రైలులో పోయినా లేకుంటే రోడ్డుపైన పోయినా, పోవాలి. ఒరిస్సారాష్ట్రానికికూడా పర్లాకిమిడి ఒక చిన్న island లాగున, inconvenient గా ఉంటుందిగానీ, దానివల్ల హెచ్చు ఉపయోగంలేదు. ఇక మనసంగతి చూచుకొంటే ఆంధ్రదేశానికి పర్లాకిమిడి administrative గా కూడా చాలా అవసరమైన ప్రదేశము. అక్కడ వంశధారా నదిపైన ఏమన్నా కట్టుకోవాలన్నా, అభివృద్ధిచేసుకోవాలన్నా పర్లాకిమిడి ప్రాంతంలోనే చాలామైళ్లు ప్రవహిస్తుంది.

ఇంతమంది పితామహులు అయినవారు మన రాష్ట్రములో ఉన్నా కూడా, మన ఆంధ్రరాష్ట్రమునకు ప్రాణప్రదమైనటువంటి, బళ్ళారి లేకపోయి నట్లయితే, మనకు ఏవిధమైన సంతోషము లేదు. ఈ రాష్ట్రము వచ్చినాకూడా మనకు సంతోషము లేదు మనం దుఃఖిస్తున్నాము అని చెప్పకోవలయునని నా మనస్సులో యున్నది. మన ఆంధ్రరాష్ట్రము సంపూర్ణమైనటువంటి తేజస్సు కలిగి, సంపూర్ణ మైనటువంటిరూపము పొందాలంటే బళ్ళారి, హొస్పేట, S.R.C. కమీషన్‌వారు చెప్పిన ఇతర తాలూకాలన్ని మనకిస్తేగాని మనము ఆంధ్రులము అని చెప్పకోవడానికి సావకాశములేదు. బళ్ళారివారు పాపము తెగలు, తెగలుగా, తెరలు తెరలుగా వస్తున్నారు ఏమిటి, అనివారు పలవరిస్తుంటే మనకు చాలా శోచనీయముగా ఉన్నది. కాబట్టి ఆ ప్రాంతాన్ని మన దేశంలో చేర్చకపోతే, ఆంధ్ర రాష్ట్రము సంపూర్ణమైనదని అనుకోవడానికి వీలు లేదు.

ధార్ కమిషనులో నేను అసోషియేట్ మెంబరుగా యున్నాను పర్లాకిమిడి వారంతావచ్చి, మాకువారి విషాదగాథ చెప్పకుంటుంటే, మా అందరికి చాలా విచారం కలిగింది. మిత్రులు వారిని ఎన్ని దుర్భరమైనటువంటి కష్టములకు లోను చేస్తున్నారో, మా కందరికీ కన్నులకు కట్టినట్లు, ప్రత్యక్షంగా జరిగినట్లు చెప్పినారు. మేము వారికి సహాయము చేయవలయునని ప్రయత్నంచేశాము. కాని విధివశాత్తు ఇట్లు జరిగింది. అందువల్ల ఈ పర్లాకిమిడి ప్రాంతము, బళ్ళారి ప్రాంతము; మన ఆంధ్ర రాష్ట్రములో చేరకపోతే, అది సంపూర్ణము కాదని మనవిచేస్తున్నాను. దానికి తగిన ప్రయత్నములు చేసి ఈ రెంటినీకూడా మన రాష్ట్రములో చేర్చుకొనగలమని నేను ఆశిస్తూ, ఈ రెండు amendment లను సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

SRI K KOTI REDDI.—Mr. Speaker, Sir, I want to say a few words in respect of the motion moved by the Chief Minister. First of all, it seems to me that it is absolutely necessary that the entire High Court should be at one place. No doubt there are some instances where the Capital of the State and the High Court are located at different places. In our country, India, we have got the instance of Allahabad and Lucknow. In Australia also the same thing obtains In this connection I may say that when the Sri Bagh Pact was formed we no doubt claimed that one of the two should be located in Rayalaseema and the Rayalaseema people should be given the right to choose the Capital or High Court. This happened

in 1937, and it was under different circumstances that happened A long time has passed since that. Things are different to-day. Now we are having Visalandhra and there is absolutely no need to have the Capital and the High Court at different places. It appears to me that the motive behind the move to have a separate Division Bench is this It is more I believe for encouraging a section of lawyers in Hyderabad that this suggestion is made. I have nothing to say against them, as a fair proportion of lawyers in Hyderabad do not know English They are apprehensive that if the High Court is located in Hyderabad they may not fair as well as the lawyers coming there from the rest of the State However, in this matter it is the interest of the clienteel that should be considered and not the interest of a section of lawyers. So it is absolutely necessary that the High Court and the Capital should be located in one and the same place, and more than that, I was told that certain districts in Rayalaseema are to go to the jurisdiction of the Bench at Guntur and certain other districts to go to the jurisdiction of the High Court at Hyderabad. This is much more absurd. So far as Andhra High Court is concerned there does not seem to be any difference of opinion in Andhra State and so, I hope the motion brought by the Chief Minister will be passed.

With regard to the second Chamber, I am not very enamoured of it. However I do not oppose it. Why I say so is, from the experience we have had of it in this country, at any rate, it is clear that the Legislative Councils are not serving the purpose for which they are intended. They seem to be more or less a replica of the Legislative Assembly and we are not really having that type of people for whom a second Chamber is really intended It is said that there are some people who cannot take part in the elections and that this second Chamber will be very useful for such people. Even for the Legislative Council there is election, except in the case of a few people who are to be nominated by the Governor. The rest of the members of the Legislative

Council have to come through election, though it may not be as strenuous as in the case of election for the Legislative Assembly. However I do not oppose it.

With regard to the regional committees, I have to say that it is provided for to satisfy the interests of our Telangana friends. I have absolutely no objection to such a provision, because I am sure the President in making rules will safeguard the legitimate interests of this State. I know during the Dyarchic days in order to safeguard the interests of undeveloped areas or certain sections of people Governors were given certain definite instructions Similarly here power is given to this committee, and so long it does not appropriate to itself the functions which ought really belong to the Legislative Assembly or the Cabinet as such, I say, there is not much to bother about. However, since our Hyderabad friends do want it on account of apprehensions they have with regard to persons from Andhra State we as such ought not to be very critical about it. I know in these days no undevloped area should feel that its interest would be neglected. If our leaders and if our Government are really sincere about what we call socialistic pattern of society, which is really in the interest of the country as a whole and which is really in the interest of the public, then undeveloped area should be developed, the richer should be taxed for the sake of the poorer people so that the latter may be given facilities like education, hospitals and things like that. So I see no reason why we should claim privileges or safeguards for undeveloped areas or backward areas. But since there is a ligitimate apprehension on the part of Telangana friends I do not oppose it.

Finally Sir, though we are to realise Visalandhra bringing together all Telugu people under one jurisdiction there is much dispute with regard to the formation of linguistic States I personally see no objection to it even from the point of view of national unity. Even though Visalandhra is to be formed there are still large Telugu areas which ought legitimately come to us. Such areas are to be found in

Mysore, in Orissa, in Maharashtra and in Madras States. I still feel a time will come—it will come as early as possible, when the agitation of the people of those areas will be so strong that the Government of India will be compelled to include such areas in our Visalandhra.

Then, Sir, an attempt is being made to have bilingual and trilingual States, I am not against such a move. But so long as our Constitution allows the administration of the country and the proceedings of courts of law to be conducted in our mother tongue it is a great convenience to have linguistic States. But, probably, when most of our people could understand Hindi, or when there is one all—India language it will be possible to have bilingual or trilingual States. But as things stand at present I do not think it is a great advantage to have bilingual or trilingual States. There is also one other aspect to be considered in this proposal, and that is the point of view of provincial administration. After all in our country our States are not sovereign States, They have no doubt some autonomy, and we see in our every day life how far this autonomy can be enforced on account of financial and other considerations. Apart from that, it has also to be considered whether a very big area could really be of use for provincial purposes. A very small area has no doubt its own advantages But there is one really distinct advantage in having a very big province to-day. It would foster a sort of a liberal political atmosphere instead of what obtains in smaller States, the group system which exists today not only in this State but in other States too. So that is a distinct advantage in having a bigger area.

With these words, Sir, I welcome this Bill and I congratulate all people, old as well as young and leaders who have made sacrifices for the formation of Visalandhra ; and I congratulate our Prime Minister, Mr. Nehru, who in spite of opposition—legitimate opposition no doubt—from our Hyderabad friends was able to pursuade them to come voluntarily and that, I believe, with goodwill also into this new State. Thank you, Sir.

SRI S NARAYANAPPA :—అధ్యక్షా ! రాష్ట్రముల పునర్నిర్మాణ బిల్లు మీద ముఖ్య మంత్రిగారు ప్రభుత్వం తరఫున ప్రతిపాదించిన motion ను, శ్రీ కాశీశ్వర రావుగారు తెచ్చిన amendment ను నేను బలపరుస్తున్నాను. పొట్టి శ్రీరాములుగారి వారి ఆత్మబలిదానంతో ఆంధ్ర రాష్ట్రమును నిర్మించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినను కొన్ని లక్షలమంది ఆంధ్రులు ఇతర ప్రాంతములలో ఉంటున్నారు. ముఖ్యంగా బళ్లారి విషయంలో కామిరెడ్డిగారు కఠోరమైన దీక్ష పూనిన సంగతి ప్రభుత్వానికి, ప్రజలకు తెలుసును వారు ఆ మరణ ఉపవాసాన్ని ప్రారంభించి, తెలుగు భాష మాట్లాడే ప్రజానీకమును ఆంధ్ర రాష్ట్రంలో చేర్పించుటకు పట్టుదలతో దీక్ష పూనినారు. వారు 52 దినములు ఆ వ్రతమును సాగించినారు. వారు మరణావస్థలో ఉండగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూగారు ఒక లేఖవ్రాసి ఆ లేఖను వినోబాభావేగారి ప్రథమ శిష్యులైనటువంటి ప్రభాకర్ జీ గారి ద్వారాను, కోటి రెడ్డిగారి ద్వారాను పంపించి వారిని ఆ దీక్షనుండి విరమింపచేసినారు. తరువాత S.R.C. Commission వారువచ్చి బళ్ళారిలోఉన్న తెలుగు ప్రజలయొక్క విషయమును సమగ్రంగా పరిశీలించి న్యాయం కలుగజేస్తామని చెప్పి జాబును వారికి అందచేయడం, వారి ఉపవాసమును విరమింపచేయడం జరిగింది. ఈ విషయము ప్రభుత్వానికి, ప్రజానీకానికి తెలుసును. ఈ విధమైన నైతికంగా మన బళ్లారి ప్రాంతన్ని గురించి ఒక కఠోరమైన దీక్షబూని ప్రాణాలర్పించుటకు సిద్ధపడినటువంటి కామిరెడ్డిగారి దీక్షను విరమింపచేసి నెహ్రూగారు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా S.R.C.వారు recommend చేసినటువంటి ప్రతి పాదనలను త్రోసిపుచ్చి బళ్లారి ప్రాంతమును, కోలారులో ఉండే బంగారు గనులను మనకు దక్కనీయకుండా తెలుగు ప్రాంతాన్నంతా తీసుకొనిపోయి మైసూరులో కలిపినారు. తుంగభద్ర ప్రాజెక్టు రాయలసీమలోని కరువు కాటకాలను తీర్చడానికి చాలా ప్రధానమైనది. శ్రీ నెహ్రూగారు రాయలసీమలో పర్యటించినపుడు ఈ పరిస్థితులనన్నింటిని వారు చూచినారు. ఈ ప్రాజెక్టును తప్పకుండా రాయలసీమకు ఇచ్చి ఆంధ్ర ప్రజానీకానికి న్యాయం కలుగజేస్తామని చెప్పిన మాటలన్నీ ఈ నాడు వమ్మైపోయినవి. ఇటువంటి పరిస్థితులలో కాశీశ్వరరావుగారు తెచ్చినటువంటి తీర్మానం చాలా సమంజసంగా ఉన్నది. తుంగభద్ర ప్రాంతమును ఆంధ్రలో చేర్చి రాయలసీమలోని కరువు కాటకములను తీర్చడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. తుంగభద్ర కాలువ నీరు ప్రవహించే భూభాగాన్నంతనూ కూడ ఆంధ్రలో చేర్పించి న్యాయంకలుగజేయాలనే ఉద్దేశమును కేంద్రంవారు సఫలం చేయవలయును. ఆంధ్ర ప్రభుత్వంవారు పట్టుదలతో ప్రయత్నంచేశారు. ఈ తీర్మానమును Cabinet ద్వారా కేంద్ర ప్రభుత్వమునకు పంపించారు. వారు దానిని ఢిల్లీలో బలపరచి మాట్లాడినారు. ఇక్కడ ఉండే మంత్రులంతా పట్టుదలతో కృషిచేశారు. కాని

మనకు వ్యతిరేకమైన ఫలితం కలిగింది. వారు ఇప్పటికైనా పట్టుదలను విడువకుండా ఎక్కువ దీక్షతో ఈనాడు ఈ amendment ను move చేయుటకు మన శాసన సభలో అవకాశమిచ్చారు. ఈ అవకాశమిచ్చినందులకు ఆంధ్ర ప్రభుత్వంవారికి నాధన్యవాదము లర్పిస్తూ, కాశీశ్వరరావుగారు తెచ్చినటువంటి amendment ను బలపరుస్తున్నాను. బళ్ళారి విషయంలోను, కోలారు విషయంలోను, ఆంధ్ర రాష్ట్ర మనకు బయటనున్నటువంటి యితర ఆంధ్ర ప్రజలకు న్యాయం జరుగుటకుగాను Boundary Commission ను ఏర్పాటు చేయుటకుగాను కేంద్ర ప్రభుత్వానికి శిఫార్సు చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

SRI B. RATHNASABHAPATHY :—అధ్యక్షా! S. R. bill పైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన motion పైన సుదీర్ఘమైన చర్చ జరిగింది. దానిపైన మా పార్టీనాయకుడైన P. V. G. Raju గారు మొన్నటిరోజున విపులంగా మా దృక్పథాన్ని తెలియబరచినారు. కేవలం నేను ఇచ్చినటువంటి amendment మీదనే కొన్ని విషయములు చెప్పదలచుకున్నాను కోలారు జిల్లా, బళ్ళారిలోని తాలూకాలు, పర్లాకిమిడిని గురించి నేను amendments ఇచ్చినాను. వీటినిగురించి శ్రీ కాశీశ్వరరావుగారు, రామకృష్ణంరాజుగారు వారికి ఉన్నటువంటి స్వానుభవంతో, విజ్ఞానంతో అన్ని విషయములను చాలా విపులంగా తెలియబరచినారు. వారు చెప్పినదికాకుండా నేను చెప్పతగినది ఒక విషయం ఉన్నది. ఆంధ్రప్రభుత్వం ఏర్పడే రోజులలో కొన్ని విషయములను పరిశీలించి విచారణ జరపవలసినదిగా జస్టిస్ వాంచూను కేంద్రప్రభుత్వంవారు నియమించారు. అప్పుడు ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలసిన ప్రాంతములను గురించి వారు తెలియజేస్తూ బళ్ళారిజిల్లా నంతను భాషాప్రయుక్తరాష్ట్రములను ఏర్పరచబోయే కమిషన్ విచారించునట్లుగాను ఆ జిల్లా మొత్తమును ప్రస్తుతము ఆంధ్రరాష్ట్రంలో చేర్చి తరువాత విచారించవలసినదిగా వారు తెలియజేశారు. అటువంటి శిఫార్సును కేంద్రప్రభుత్వంవారు ఎందుకు అంగీకరించ లేదో మాకు అర్థంకావడం లేదు తరువాత న్యాయవాది మిశ్రాను నియోగించినారు. ఆ మిశ్రాగారు ఒక్కరు మినహా మిగిలిన S. R. Commission మున్నగువారందరుకూడ బళ్ళారిలోని కొంత ప్రాంతమైనా ఆంధ్రలో కలపాలని, తుంగభద్ర నీరును రాయలసీమకు అందునట్లుచేసి, ఆ ప్రాంతమునుకూడ ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలని గట్టిగా శిఫార్సు చేశారు.

న్యాయవాది వాంఛూగారు S. R. Commission వారుకూడ శిఫార్సు చేశారు. ఒక్క Justice Misra గారియొక్క శిఫార్సును ఆమోదించి బళ్ళారిని మైసూరులో ఎందుకు కలిపారో నాకు అర్థం కావడం లేదు. S. R. C. report మీద చర్చలు జరిగే రోజులలో ఆ విషయమును గురించి

మన ఉపముఖ్యమంత్రిగారు చాలా ఆవేదనతో మాట్లాడినారు. వారు చేసినటువంటి కృషిని గురించి మేము వారిని అభినందించాము. కమ్యూనిస్టుపార్టీవారు అప్పుడు తీసుకొని వచ్చిన సవరణను వ్యతిరేకిస్తూ ఉద్రేకంగా మాట్లాడినారు. రాయలసీమనుంచి సభ్యులు రాకపోవడం వారు చెప్పినని, వచ్చి ఉంటే కమ్యూనిస్టుపార్టీవారు ఏ విధంగా ప్రవర్తించేవారో తెలిసి ఉండేదని ఎంతో ఉద్రేకంగా చెప్పారు. ఆరోజున మేమందరమూ చాల సంతోషించాము. ఆంధ్ర రాష్ట్రమునకు బళ్ళారిలోని తాలూకాలైన హోస్పేట, సిరిగుప్ప మున్నగు ప్రాంతములు చేర్చవలెనని మేముకూడా వారిని support చేశాము, అభినందించాము. కాని తరువాత బళ్ళారివిషయంలో కేంద్రప్రభుత్వంవారు మనకు వ్యతిరేకంగా నిర్ణయించుటకు కారణమేమిటని ఆలోచిస్తే కాంగ్రెసు ప్రభుత్వంవారు బహిరంగ సభలో చేసిన ఉపన్యాసాలు, Cabinet లోని కొంతమంది మంత్రుల అనైక్యతే కారణమని తెలిసింది. ఇది చాలా విచారకరమైన విషయం. సంజీవరెడ్డిగారు చేసినటువంటి కృషికి Cabinet లోని కొంత మంది మంత్రులు ఎందుకు వ్యతిరేకించినారో తెలియదు ఆ రహస్యములన్నీ మాకు తెలియవు. తెలియనవసరం లేదనుకుంటాను. ఇటువంటి ముఖ్యమయిన భాగమును ఆంధ్రలో చేర్చినట్లయితే రాయలసీమ బాగుపడే అవకాశమున్నటువంటి ప్రాంతమును మైసూరు రాష్ట్రంలో చేర్చుటకు నిర్ణయించే అభిప్రాయంతో కేంద్రప్రభుత్వంవారు ఉన్నపుడు Cabinet లో అభిప్రాయభేదములు ఎందుకు రావలసివచ్చినదో నాకు అర్థంకావడం లేదు.

THE HON. DR. B. GOPALA REDDI :—The Hon. Member has no basis or foundation to say that the Cabinet is divided on this matter, and what is the use of dilating on the point ?

SRI B. RATHNASABHAPATHY :—మొన్న Obula Reddy గారి Swearing ceremony జరిగిన తరువాత dinner party జరిగినప్పుడు దీనిని గురించి ఖచ్చితంగా చెప్పారు. ముఖ్యంగా Cabinet లో ఉండే అనైక్యత వలననే బళ్ళారిప్రాంతం మనకు రాకుండా పోతున్నదని తెలియజేశారు. అది మంత్రిగారికి జ్ఞాపకం చేస్తున్నాను

THE HON. DR. B. GOPALA REDDI :—Is it a statement that the Hon. Member can dilate upon ? It may be his individual opinion. Perhaps he did not know what happened in the Cabinet when he was not a Member.

MR. SPEAKER :—He was not in the Cabinet.

6th April 1956]

Sri B. RATHNASABHAPATHY :—ఆ విషయం మాకు తెలియదు. ప్రతి మంత్రికూడ తమ అభిప్రాయములను తెలియజేసేటప్పుడు బాధ్యతాయుతంగానే చెబుతారనుకుంటున్నాను. కనుక ఇప్పుడు నేనుచెప్పినదాంట్లో నా తప్పు ఏమీ కనిపించదు. వారు సభ్యులుగానున్నపుడుగాని, Cabinet లోకి వెళ్లిన తరువాతగాని వారి అభిప్రాయం బాధ్యతాయుతమయినదే అను ఉద్దేశ్యంతో నేను అట్లా చెప్పినాను.

మంత్రివర్గంలో అనైక్యత లేకుండాఉంటే మేము సంతోషిస్తాము. అనైక్యత ఉండాలనే అభిప్రాయం మాకులేదు బళ్ళారి ప్రాంతమును ఆంధ్రరాష్ట్రములో చేర్చడమే మా దృఢవాంఛ ఈ ప్రయత్నం మంత్రివర్గంవారు చేసినట్లయితే మేమంతా ఏకీభవిస్తాము. వారి అభిప్రాయం బాధ్యతాయుతమైనది కానిది నాకు మాత్రం సంబంధంలేదు

కోలారు జిల్లాకు సంబంధించినంతవరకు కేంద్రప్రభుత్వం ఒక విధమైనటువంటి నిర్ణయం తీసుకొన్నది. అక్కడ 10 కి 54 మంది తెలుగువాళ్లు ఉన్నప్పటికీ Administrative convenience కొరకు దానిని మైసూరులోనే ఉంచాలని అనుకొన్నారు. Administrative convenience గా గాని consideration గాని బళ్ళారికి సంబంధించినంతవరకు ఎందుకు apply చేయలేదో తెలియడంలేదు. ప్రభుత్వం దీనిని గురించి ఎక్కువశ్రద్ధ తీసుకొని బళ్ళారిప్రాంతాలను మన రాష్ట్రంలోకి వచ్చేటట్లు చేస్తారని నేను ఆశిస్తున్నాను.

రెండవ Amendment లో Election గురించి ఉన్నది. దాని విషయమై బిల్లులోనే Elections ఉండవని తెలియజేశారు. Amendment ను ప్రతిపాదించేటప్పుడు ముఖ్యమంత్రిగారు 1962 వరకు Elections పొడిగించవలెననికూడా చెప్పారు. P. V. G. Raju Garu ఈ Elections గురించి విపులంగా చెప్పారు. ఇప్పుడు రెండు ప్రాంతాలు కలుస్తున్నాయి. అటువంటప్పుడు ఒకప్రాంతంలో జరిగి రెండవ ప్రాంతంలో ఎన్నికలు జరగకపోవడం సమంజసమైనది కాదు. అందువలన 1957 వ సంవత్సరంలో ఎన్నికలు జరపడం మంచిదని మీకు సలహాయిస్తున్నాను.

Legislative Councils విషయం కేంద్రప్రభుత్వం చర్చించేటప్పుడు మిగతా అన్ని రాష్ట్రాలకు Legislative Councils సలహాలు ఇవ్వవలెనని చెపుతూ మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు Legislative Councils ఉండవలెనని సలహాగాని, ఉండకూడదనే సలహాగాని ఇవ్వకుండా omit చేశారు. దీనివలన నాకు తెలిసినంతమటుకు ఆంధ్రరాష్ట్రంయొక్క బాగును శ్రేయస్సును, మంచిని

కోరేటట్లయితే Legislative Councils ఉండగూడదనే నాకు అర్థమౌతోంది. ఈనాడు మరల మనం Legislative Councils కావాలని ఎందుకు కోరవలసి వచ్చిందో నాకు బోధపడడంలేదు. ఈ Legislative Councils వల్ల మనకు వచ్చే ప్రత్యేకమైనటువంటి లాభమేమిటో నాకు అర్థంకావడములేదు. దీనివల్ల రాజకీయవేత్తలలో ఇంకొక Class ను సృష్టించుకొన్నట్లు అవుతుంది. ఇదివరకు బ్రిటిషు పరిపాలనలో ఒకవిధమైనటువంటి ఏర్పాటులు ఉండేవి. బ్రిటిషు ప్రభుత్వం వారు దేశం మొత్తంమీద పరిపాలన జరిపినరోజులలో దారి దోపిడివాళ్లకు, దొంగతనాలు చేసేవాళ్లకు ప్రజలను వారినుండి రక్షించుటకుగాను వారికి political pensions అని అవకాశములు ఇచ్చేవారు. ఇప్పుడు ఈ Legislative Councils ఏర్పాటుచేయుడంవల్ల political pensionersకు అవకాశాలు కల్పించినట్లవుతుందని మీకు తెలియజేస్తున్నాను. కనుక ఈ Legislative Councils వల్ల political pensioners అనేటటువంటి ఒక special class ను సృష్టించడానికి ఉపయోగపడుతుందని హెచ్చరిస్తూ దీనిని మీరు ఉపసంహరించుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

SRI R. B. RAMAKRISHNA RAJU :—May I Submit, Sir, I was in the Legislative Council for six years. They were not composed of robbers and thieves.

SRI B. RATHNASABHAPATHY :—It applies to only those people who come under that category; not to all people.

SRI S. RANGANADHA MUDALIAR :—On a point of order, Sir, whatever may be the opinion of the Hon. Member about the Members of the Legislative Council, is it Parliamentary to name them as robbers ?

MR. SPEAKER :—No.

SRI B. RATHNASABHAPATHY :—Chief Minister గారు ప్రవేశపెట్టినటువంటి motion లో New States ను గురించి ప్రస్తావన చేశారు. దీనిని గురించి P.V.G. Raju Garu మాట్లాడుతూ Successor State అనేదాంట్లో Financial complications కొన్ని ఉన్నాయి. Successor State అనిఅంటే Hyderabad State కు సంబంధించినటువంటి Public debtsను ఆంధ్ర రాష్ట్రం భరించాల్సిన అవసరం వస్తుందేమోననే సందేహాలను కొన్ని వెలిబుచ్చారు. ఆ కారణాలవల్ల Successor State అనే పదాన్ని తీసివేసి New

State ఆశేపదాన్ని వాడవలసిన ఆవశ్యకతనుకూడా వారు తెలియజేశారు. దీనినిబట్టి నేను ఒక amendment ను సూచించాను. ఈ motion కూడా అటువంటి సందేహాలను నివృత్తి చేయడానికి Successor State అని పేరుఉంటే Hyderabad State తీసుకొనేటటువంటి అప్పును ఆంధ్ర రాష్ట్రం భరించాల్సిన అవసరం వస్తుందేమోననే సందేహంకూడా పోతుందని నేను అనుకొంటున్నాను. ఈనాడు వేరే కారణాలవల్ల elections రాకూడదనే ఉద్దేశ్యంతో కొంతమంది సభ్యులు చెప్పినందువల్ల వారు తీసివేశామని అంటున్నారు. Election లు వచ్చినప్పటికీని, Public debts కు సంబంధించినంతవరకూ మనం భరించాల్సిన ఆవశ్యకత రాదేమోననే ఉద్దేశ్యంతో ఈ clause ను ఇల్లే ఉంచవలసిందిగా కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

* Sri S. RANGANATHA MUDALIAR.—I support wholeheartedly the amendment proposed by Mr. Kaleswara Rao and also the speeches made by those gentlemen who came after him. I saw when Mr Kaleswararao was speaking a note of pathos running throughout his speech. He made me understand that though he had opportunities to press home the claims of Bellary people to be in Andhra, their case was not fully advocated and fully fought. That is the impression created and he is called 'Bhishma' or 'Pithamaha' of Andhra-Telangana. It is a very unfortunate appellation. I do not feel proud that anybody should be called 'Bhishmas', because Bhishmas of Puranas have been people who have been silent when action was called for. When Droupadi was being outraged, that Pitamaha was keeping quiet. When Bellary was being raped, this Pitamaha was keeping quiet He made an out spoken statement on this floor of the House that when he went to Mr. Debhar he said "Confine yourself to Visalandhra, You take what you want. But do not speak of Bellary". "Chitham Sir" my friend seems to have said. It is this attitude that made us lose Bellary. Of course Mr. Ramakrishna Raju said that Bellary was the home of great Telugu poets and things like that. But what is the use of weeping over glories when you allowed all those glories to be swept away in Tungabhadra ? It is a case of default on our part. I see in the streets of Kurnool number of Bellary people with

unkempt hair and beards grown as a Deeksha going about streets like refugees. Frustration is writ large on their faces. They are helpless They seem to suggest that they have lost everything. When I spoke about Tamils I also said "frustration and all that" but when compared to the degree of frustration writ large on these peoples' faces, our anxiety to get away to Madras is not so great. If our Andhra leaders should promise that they would get Bellary, I would ask my Tamil friends not to agitate but continue to remain in this State Are you going to get Bellary now ? (Laughter) It is not too late. The best thing is to send Mr. Kaleswara Rao once again to Delhi and he alone has got that obstinacy, that firmness and fanaticism.

THE HON. DR B. GOPALA REDDI :—He was sent to Hyderabad to interview the Prime Minister.

SRI S RANGANATHA MUDALIAR —I know, Sir, what happened. The gentlemen who formed the delegation were afraid that they were going to be thrown out of the railway compartment. When these friends went there, it was said that everything was settled. Our friends were really afraid that they would be thrown out of the compartment. It is not such delegation that we want. We want men who would fight. Mr. Kaleswara Rao must be sent and he must be made to fight with that enthusiasm, with that fanaticism and with that obstinacy which helped him to get Visalandhra and the case of Bellary is a great tragedy of no small magnitude. I know nothing about Parlakimidi people. Probably, their case also deserves sympathy and all that. But when I see these Bellary people, I see tragedy walking in the streets of Kurnool I saw old women, young women and widows wandering through the streets of Kurnool.

SRI L. LAKSHMANA DAS :—Regarding Parlakimidi almost all the leaders of Parlakimidi are in jail to-day.

SRI S. RANGANATHA MUDALIAR :—Mr Das also will go with Mr. Kaleswara Rao to Delhi (Laughter). So Sir, I appeal to the leaders of Andhra not to keep quiet. This

6th April 1956] [Sri S. Ranganatha Mudaliar

resolution is no good. This amendment of Mr. Kaleswara Rao is no good. It is like dangling a plantain before a crying child. The child must eat the plantain. There is no use passing a resolution of this kind. We must go and work. We must not sleep until Bellary is included in Andhra. Thank you, Sir.

Sri PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, ఈనాడు మనము మన ఆంధ్ర రాష్ట్రానికి తుది స్వరూపము నిర్ణయించుకోడానికి ఈ చర్చలను సాగిస్తున్నాము. మనము ఎక్కువ శ్రమ, ఆందోళనలేకుండానే విశాలాంధ్రను సాధించుకోగలిగాము. అయినా, విశాలాంధ్ర వచ్చినప్పటికికూడా మనలో అసంతృప్తి అలాగే మిగిలిపోయింది మనమంతాకూడా కావాలని కోరుతున్నటువంటి ప్రాంతాలు, న్యాయంగా మనకు రావలసినటువంటి ప్రాంతాలు ఏవికూడా మనకు ఇవ్వనేలేదు. ముఖ్యంగా పర్లాకిమిడి మనకు తప్పకుండా రావాలి అనేది అందరికీ, బ్రిటిష్ వాళ్లకుకూడా, తోచినటువంటి విషయమే. అది మనకు ఖచ్చితంగా ఇవ్వాలి. అటువంటిదికూడా ఇవ్వలేదు పోనీ, వివాదగ్రస్తమైన బళ్లారి మొదలైన border cases అయినాసరే కనీసం Boundary Commission కైనా refer చేశారా, అంటే అది కూడా చేయలేదు. అయితే కొంత మంది సభ్యులు ఒక మాట చెప్పారు. దీనికంతాకూడ కమ్యూనిస్టులు ఒక కారణము వేసేసి తప్పుకోడానికి చూస్తారనే అనుమానము తెలియజేశారు. కాని వారందరికీ ఒకటే విషయాన్ని దృష్టికి తెస్తున్నాను. మీ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏఏ ప్రాంతాలకు వర్తింపచేసుకొన్నది ? మీ కాంగ్రెసు కమిటీ మీపైన ఉండేటటువంటి All India Congress Committee తో దెబ్బలాడో ఏదోచేసో, బళ్ళారిని ఇంకా మిగిలినవాటన్నిటికి వర్తింపచేసుకొనేదానికి ఎందుకు ఇంతవరకు ప్రయత్నంచేయలేదు ? ఇవన్నీ మీరుదృష్టిలో ఉంచుకోకుండా, మీకర్తవ్యాన్ని మీరు ఎంతవరకు నెరవేర్చుకొన్నారో చూచుకోకుండా, కేవలం కమ్యూనిస్టులమీద రాళ్లు వేయడానికి పూనుకోవడం సరికాదు. అంతేకాదు 1945 లో కేల్కార్ అవార్డు ఏమైంది ? అప్పుడు కమ్యూనిస్టులు చాలామంది జైళ్లలోఉన్నాముకదా. అప్పుడు బళ్ళారి, ఇంకాకొన్నికొన్ని విషయాలు గురించి మీరు చేసినటువంటి representations, reports, అవన్నీ మరచిపోయారా? కాబట్టి మామీద రాళ్లు వేయడానికి పూనుకోవడం సరియైన పద్ధతికాదని తెలియజేస్తున్నాను. ఖచ్చితముగా మనకు రావలసినటువంటి ప్రాంతాలు, border areas లో ఉండేటటువంటివి తప్పనిసరిగా Boundary Commission కు పోవాలని మనము ఆందోళనచేయాలి. అందువల్ల Boundary Commission ను వేయాలనేటటువంటి ముఖ్యమంత్రిగారి సూచనను మేము మనస్ఫూర్తిగా

బలపరుస్తున్నాము. దానిమీద గట్టిగా నిలబడతాము. మన claims ఏవేవైతే ఉన్నాయో వాటన్నిటిని తప్పకుండా press చేస్తాము. దురదృష్టవశాత్తు అక్కడ ఉన్నటువంటి Central Cabinet లోనివారు Boundary Commission విషయమైనాసరే ఆలోచించకుండా, ఏదో వీళ్లు ఈ విధంగా నిర్ణయించారని, వాళ్లు ఈ విధంగా నిర్ణయించారని చెబుతూ వాటిని త్రోసివేయడం జరుగుతున్నది. కోలారు పూర్తిగా మనకు రావాలని చెప్పినప్పటికికూడ అది నిరాకరించారు. పోనీ S.R.C. Report నైనా అమలుపరుస్తున్నారా అంటే, అదికూడా అమలుపరచడంలేదు. పైన ఉండేటటువంటి కర్ణాటకులు ఎవరో మంత్రులపైన కూర్చొని వొత్తిడిచేసిఉంటారు. చెప్పినటువంటి సలహాల ప్రకారంగా జరిగినట్లు కనపడుతున్నది. కాని మన మొర, మనగోడు ఎక్కడా ఎవరూ ఆలోచించినట్లు నాకేమి కనపడలేదు. అందువల్ల ఈ boundaries విషయంలో, మనకు రావలసినవాటికొరకు మనము నిలబడి తప్పకుండా ఆందోళనచేయవలసిందే; ఈ నాడు ఇక్కడ కూర్చొని ఏవేవి రావాలి అని చెప్పేదాంట్లో కొద్దిగా అక్కడక్కడ భేదాభిప్రాయాలు ఉంటే ఉండవచ్చుగాక. ఏ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ అసలు సమస్య అంతాకూడా Boundary Commission ముందుకు పోవాలని మన ముఖ్యమంత్రిగారు చేసినటువంటి సూచనను మేము పూర్తిగా బలపరుస్తున్నాము.

తరువాత మన రాష్ట్రముయొక్క పేరు ఏమి పెట్టుకోవాలి అనేది చర్చకు వచ్చింది. Andhra State అని ఉంటే బాగుంటుందని మనందరి అభిప్రాయము. పోనీ, Andhra Pradesh అనేదానికైనా వారు తప్పకుండా ఒప్పుకోవలసిందని కోరుతున్నాము. ప్రతినిమిషము, చివరిదాకాకూడ పట్టుబట్టి వాటికోసమే పెనుగులాడకుండా, అసలు ఆంధ్రదేశముయొక్క, ఆంధ్రప్రజానీకము యొక్క భాష, వారి సంస్కృతి ఏవిధంగా అభివృద్ధికి తీసుకురావాలి అనే సమస్యల మీదనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించవలసిందని అక్కడ ఉన్నటువంటి నాయకులకు విజ్ఞప్తిచేయవలసిన అవసరమున్నదని చెప్పుతున్నాను. మన Capital ఎక్కడ ఉండాలి అనేదాంట్లో ఎవరికి ఏవిధమైన అనుమానాలు లేవు. ఇప్పుడు కర్నూలులో Capital ఉన్నప్పటికీ, దీన్ని ఇక్కడనుంచి తరలించుకొనిపోయినా మాకేమి అభ్యంతరంలేదు తరలించుకొనిపోండి అని ఇక్కడ ఉన్నటువంటి నాయకులందరూ చెప్పడం హర్షించదగ్గ విషయము. అందుకు ప్రతివాళ్లుకూడ వారిని అభినందించవలసియున్నది. మనము హైదరాబాదు కావాలని కోరుతున్నాము. అక్కడ ఒక్క Capital మాత్రమేకాదు. High Court కూడ తీసుకుపోయి Hyderabad లో పెట్టండి అని మనము కోరుతున్నాము. భారతదేశంలోవున్న కలకత్తా, ఢిల్లీ మొదలైన పెద్దపెద్ద పట్టణాలు ఏవిధంగా అయితే ఉన్నాయో, మన

హైదరాబాదునుకూడ ఆ విధముగా ఒక బ్రహ్మాండమైన పట్టణముగా అభివృద్ధి చేసుకోవాలని మనము కోరుతూ ఉంటే, ఎవరో కొద్దిమంది pleaders కు వారి practice పోతుందనో, లేక కొద్దిమందికి ఉద్యోగాలు పోతాయనో, లేక వాళ్లకు వచ్చే ఆదాయము పోతుందనో, మరేకారణము చేతనో 'బాబూ మాకు వద్దు ? మా High Court, అది అక్కడే గుంటూరులోనో, మరెక్కడో పెట్టుకోండి' అని ఎవరైనా చెబతే అది మాత్రము సరియైనది కాదు. ఒకవేళ జాలయ్య అటువంటివారు వోట్లకోసం, గుంటూరులో High Court ఉండాలని చెప్పితే అది ఏవిధంగాను సక్రమంగా ఉండదు అనిమాత్రం వారికి విజ్ఞప్తిచేస్తున్నాను. మనము విశాలదృష్టితో ఆలోచించాలి. ఒకరు ఈ రోజు వోటు వేయవచ్చు, రేపు వేయకపోవచ్చు. కనుక అంతమాత్రాన ఆ విధంగా చెప్పితే సరిపోదు. మనము మొత్తము రాష్ట్రముయొక్క అభివృద్ధినిగురించి ఆలోచించేటప్పుడు, నేనేదో గుంటూరునుంచి ఎన్నికైనాను కదా, అక్కడ High Court ఉండేవిషయమై ఒకమాటైనా అనకపోతే అక్కడ ఓటర్లు ఏమనుకొంటారో, ప్లీడర్లు ఏమనుకొంటారో అని అనుకొంటేమాత్రం అది పొరబాటైన దృక్పథమని తెలియజేస్తున్నాను. మనము విశాలాంధ్రదృష్ట్యా చూచుకొన్నప్పుడు, హైదరాబాదు పట్టణము బ్రహ్మాండంగా అభివృద్ధికావాలని అనుకొంటున్నప్పుడు మన ప్రజానీకానికి మన clients కు అన్నివసతులు అక్కడ ఏర్పాటుచేయాలనుకొంటున్నప్పుడు, కొద్దిమంది pleaders యొక్క practice, వారియొక్క ఆదాయము మనము చూడడానికి వీలులేదు. అటువంటి కొద్దిమంది pleaders యొక్క practice ఏమైనాసరే, మన High Court తప్పకుండా హైదరాబాదులోనే ఉండవలెనని కోరవలసినటువంటి అవసరం ఉన్నదనిమాత్రం తెలియజేస్తున్నాను.

తరువాత Zonal Councils విషయమై చాలా తంటాలుపడ్డారని, దానిని ఏదోవిధంగా సమర్థించాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అంతేకాదు! వాటియొక్క అవసరాన్నిగురించి బ్రహ్మాండంగా చెప్పారు. కాని Language విషయము మొదలగునవి చూచుకొంటే, అంతకంటే నిరర్థకమైనది ఏది లేదని చెప్పవలసియుంటుంది. అవి advisory గా ఉంటాయని చెప్పుతున్నారు. Advisory గా ఉంటుందని అన్నప్పుడు, అది చేసేటటువంటి decisions unanimous గా ఉండాలని అందులో mention చేయలేదు. Majority యొక్క నిర్ణయాలు అంటున్నారు. కాని ఏదైనా decision రూపములో పోవాలంటే, అది unanimous రూపంగా పోతేనే దాన్ని decision అనడానికి వీలుంటుంది గాని, లేకపోతే దాన్ని decision అనడానికి వీలులేదు అని చెప్పాలి. ఈరోజు మద్రాసు, కేరళ, మైసూరు, మనముకలిసి ఒక Zonal Council క్రింద ఉంటేనో

Sri Pillalamarri Venkateswarlu] [6th April 1956

తున్నాము. అలాంటప్పుడు దానివల్ల వచ్చే నష్టము మనకు పూర్తిగా తెలుసు. ముఖ్యంగా మనకు border తగాదాలు వున్నాయి, పరిశ్రమలు ఎక్కడ పెట్టాలనేటటువంటి తగాదాలు ఉన్నాయి. Fertilizer factory మద్రాసులో పెట్టాలంటే, అందరు unanimous గా ఆమోదిస్తారు కాని అదే ఆంధ్రలో పెట్టాలన్నప్పుడు మాత్రము పేచీ వస్తుంది. ఈ zonal councils ఈ రోజున పేచీలు ఎక్కువ కావడానికిన్ని, ఇరుగుపొరుగు రాష్ట్రాలమధ్య ఈ నాడు ఉన్నటువంటి సుహృద్భావాన్ని కూడ పోగొట్టడానికి మాత్రమే ఉపయోగపడతాయిగాని, ఏవిధంగాను రాష్ట్రాలను, వాటి పరిస్థితులను అభివృద్ధిచేయడానికి ఉపయోగపడవు. మనము ఈ రోజున చూస్తున్నాము, ఏ విధముగా ప్రతిరాష్ట్రము మిగతా రాష్ట్రములకంటే అభివృద్ధి కావలెనని ప్రయత్నిస్తూ ఉండేది. మద్రాసులో ఉండేవాళ్లు, కేరళ, మైసూరును ఎట్లా కలుపుకోవేదని వాళ్లు ప్రయత్నిస్తూ ఉంటారు. మరోప్రక్క మనము మైసూరు ప్రాంతాలు ఇంకా ఇతరప్రాంతాలు ఎట్లా మనలో కలుపుకునేదని మనము ప్రయత్నం చేస్తూఉంటాము. ఆ విధంగా దీనివల్ల తగాదాలు ఎక్కువ అవడం తప్ప ఒక రవ్వ అయినాసరే మేలుచేసేటటువంటిది కనపడలేదు. కనుక దీనివల్ల ఉపయోగమేమిటి, ఈ Council ను ఏవిధంగా ఉపయోగించబోతున్నారు. అనే ప్రశ్నవేస్తున్నాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఇంకొక విషయం చెప్పారు. వారు చాలా ఉదార స్వభావులు అని చెప్పడానికి నాకేమి అభ్యంతరములేదు. కాని ఈ zonal council వస్తే మనకేమి, 2 రాష్ట్రాలుగాని, 3 రాష్ట్రాలుగాని, 12 రాష్ట్రాలుగాని కలిసి ఉంటేమాత్రము ఏమవుతుంది. ఏది ఏమవుతే మనకేమి అనేటటువంటి వాదన ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చారు. అది సరియైనటువంటి అభిప్రాయము కాదని చెప్పుచున్నాను. ముఖ్యంగా మన ఆంధ్ర రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని serious గా ఆలోచించినట్లయితే దానివల్ల చాలా ప్రమాదాలు వస్తాయి. పూర్వము కృష్ణా-పెన్నారు ప్రాజెక్టుకు ఎంత ఆందోళన చేయవలసివచ్చిందో మనము మరచిపోకూడదు. మన రాష్ట్రములో ఎంతో వెనుకబడిన ప్రాంతాలలో, మంచినీళ్ల సప్లయి అయినా చేయలేనటువంటి స్థితిలో ఉన్నాము. పెన్నారు ప్రాజెక్టు పెట్టడానికి composite State లో ఉండగానే ప్రయత్నం చేశాము. అటువంటి పరిస్థితి మరల repeat కావడానికి ఎందువల్ల మనము అవకాశమివ్వాలి. ఈ councils ఈ లాంటి తగాదాలకు దారి తీస్తాయే తప్ప ఏవిధంగాను సహాయకారిగా ఉండవు అనేది మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేకాదు ఇప్పుడు ఒకే పార్టీకి చెందినవాళ్లు ఇక్కడ రాష్ట్రములోనూ అక్కడ కేంద్రములోను పరిపాలన చేస్తున్నారు. అటువంటప్పుడు ఏమైనా చెప్పుకోడానికి వీలుంటే వారితో చెప్పుకోవచ్చు. ఈరోజు పరిశ్రమల విషయంలో

ఏదో ఒక principle adopt చేయాలి. Backward గా ఉన్నటువంటి ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే principle ను కేంద్రప్రభుత్వముచేత ఒప్పించినట్లయితే మనము పరిశ్రమలు మొదలగునవి తీసుకోడానికి వీలుంటుంది. అంతేగాని ఈ zonal councils వల్ల ఏమీ ప్రయోజనం లేదు. వీటిలో ఎవరైతే తక్కువ canvas చేసుకుంటారో, ఎవరైతే తక్కువ కష్టలు పన్నుతారో వారు కష్టపడడం జరుగుతుంది. ఎవరైతే ఎక్కువకుట్రలు పన్నుతారో వాళ్ళకు ఎక్కువ లాభము వస్తుంది.

అంతేకాదు. దీనికి permanent గా ఒక Secretariat గూడ ఉండబోతున్నది. ఈ Secretariat దేనికి? ఈ Zonal council అప్పుడప్పుడు సమావేశమవుతుందట. అయితే కావచ్చు. మద్రాసులో యీ border సమస్య మీద ఒకసారో, పదిసార్లో సమావేశము అవుతుంది. అయితే కానివ్వండి. దానికి మాకేమి అభ్యంతరములేదు. ఎన్ని సార్లుఅయినా కావచ్చు. Boundary commission లేకుండానే మద్రాసు ప్రభుత్వముతో మనము యీ boundary సమస్యలను పరిష్కరించుకోవచ్చు. అదేవిధముగా ఒరిస్సా ప్రభుత్వముతోనూ మహారాష్ట్ర ప్రభుత్వంతోను పరిష్కారము చేసుకోవచ్చుగదా. ఈ విధముగా ప్రక్క ప్రక్కనున్న States తో యీ boundary సమస్యలుఅన్నీ పరిష్కారముచేసుకోవచ్చు. దానికి తప్పకుండా మనమందరము కృషిచేద్దాము కాని మన సమస్యలు పరిష్కారము చేసుకోటానికి యీ zonal councils ఉపయోగపడుతాయని అనుకోవడం చాలా పొరబాటు ఈ కౌన్సిల్సువల్ల రాష్ట్రాల మధ్య తగాదాలు ఎక్కువ కావటానికి ఆస్కారము ఉండడమే తప్పమరేమీ ఉపయోగము కన్పించదు. రాష్ట్రాల మధ్య వ్యతిరేకముగా కుట్రలు పన్నటానికి దారి తీస్తుంది. దేశములో రాష్ట్రాల మధ్య ఐకమత్యము పెరిగేదానికంటే, దేశాన్ని అంతా విచ్ఛిన్నముచేసి, యిరుగు పొరుగు రాష్ట్రాలలో తగాదాలు పెరుగుతాయి గనుక, యీ zonal councils అక్కరలేదని అంటున్నాను. దీనికి secretariat ఉంటేయేమి పోయింది, అని గోపాలరెడ్డిగారు అన్నారు. ఈ secretariat మామూలు Government secretariats తో పాటుఉంటే అభ్యంతరము ఉండకపోవచ్చు. ఇది పర్మనెంటుగా ఉండడమేకాకుండా, యీ కౌన్సిలు ఎక్కడెక్కడ ఎప్పుడెప్పుడైతే సమావేశమవుతుందో, అక్కడికల్లా యీ secretariat tour చేస్తుందని అంటున్నారు. ఈ విధమైన secretariat ను ఏర్పాటుచేస్తే, యిక అందులో పనిచేసే staff కు, ఆఫీసర్సుకు జీతాలు, వారికి యివ్వవలసిన T. A. లు వగైరాలు యిది అంతా ఎంత ఖర్చు అవుతుందో, ప్రభుత్వం ఆలోచించినట్లు లేదు. ఈ ఖర్చు అంతా మన రాష్ట్రాలు భరించవలసిందేగదా! అంతేగా కౌన్సిలు ఎక్క

Sri Pillalamarri Venkateswarlu] [6th April 1956

పైనా సమావేశము అయ్యేటట్లు అయితే, దాని proceedings record చేయడానికి shorthand reporters ను పంపించవచ్చు. వారివల్ల proceedings record చేయవచ్చు. అంతేగాని, యింత పెద్ద staff తో ఇక్కడికి, అక్కడికి తిరుగుతూ పోతూవుంటారు, దానికి అయ్యేఖర్చులో proportionate గా మన State గూడ భరించవలసిందే గదా! ఆ విధంగా దానికి అయ్యేఖర్చు మనకు ఎందుకు? ఇదిఅంతా ప్రజలమీద పడవలసిందే కదా? ఇప్పటికే మన రాష్ట్రము deficit తో నడుస్తూవుంటే, యింకా యీ అదనపుఖర్చుగూడా యీ State మీద వేయడము మాకు యిష్టములేదు కాబట్టి ఏ విధంగా ఆలోచించినప్పటికినీ, అయితే డబ్బు సంగతి వచ్చేటప్పటికి గోపాలరెడ్డి గారు వెనుకాడుతూ ఉంటారనుకోండి — కాని ఈలాంటి అనవసరపుఖర్చు భరించవలసివస్తే మాత్రము ఆయనకు మనస్సు ఎట్లావస్తుందో తెలియాలేదు. అయినను వారు మాత్రము పరాయి వాళ్లు కాదుగదా. ఆ డబ్బు అయినను మనము భరించవలసినదేగదా! ఇక్కడ Government staff కు జీతాలు పెంచమంటే, డబ్బులేదని చెబుతున్నారు, యీ కౌన్సిలు ఖర్చుమాత్రము భరించటానికి డబ్బు వుంటుందా? దానికొరకు మన ప్రభుత్వము ఏ పదిలక్షలో, ఇరవైలక్షలో భరించవలసివస్తుంది. ఈ ఖర్చు అంతా వృథాయేగదా! అలాంటి డబ్బువుంటే, పాపము! ఆ Elementary School Teachers జీతాలు చాలకుండా అవస్థలు పడుతున్నారుగదా! వారికై ఉపయోగపెట్టుకోవచ్చునే! కాబట్టి ఈ zonal councils అనవసరమనే మా అభిప్రాయము. ఈనాడు మనము ఈ బిల్లును గురించి చర్చించుచున్నాము. ఈ బిల్లునుగురించి మేము యిచ్చిన మా అభిప్రాయములన్నీ తప్పకుండా కేంద్రప్రభుత్వానికి పంపించండి. ఇక్కడ రాష్ట్రములో మా అందరియొక్క అభిప్రాయాలు, సూచనలు కేంద్రప్రభుత్వముతెలుసుకోగలుగుతారు. ఏదో బిల్లు వచ్చింది చర్చించాము అని మంత్రివర్గములో ఏవో కొన్ని అభిప్రాయాలు పంపుకొని, మాఅభిప్రాయాలనులను మాత్రము తేలికగా వదిలివేస్తే మనము నష్టపడిపోతాము. పైగా కేంద్రప్రభుత్వము మీఅభిప్రాయాలు ఒప్పుకోదలచినప్పటికిని zonal council వద్దని మేము తీర్మానించినప్పుడు ఆ విషయము మీరు కేంద్రప్రభుత్వమునకు చెప్పకుండా యీ కౌన్సిలుకు మాకువున్న అభ్యంతరాలు దానివల్ల వచ్చే యిబ్బందులను గురించి యిక్కడ మేము చెప్పినవన్నీ కేంద్రప్రభుత్వానికి ఎత్తి చూపించినప్పుడే యీ మంత్రివర్గముయొక్క గౌరవప్రతిష్ఠలు, పలుకుబడి కేంద్రప్రభుత్వము ఎదుట ఉపయోగపడుతాయి. అంతేకాని కేంద్రప్రభుత్వమువారు అక్కడ చెప్పినదాని కంతటికినీ డూ-డూ బసవన్నమాదిరిగా తలఊపించి అన్నింటికి ఒప్పుకుని వస్తేమాత్రం దేశములో చాలా అనర్థకము ఏర్పడుతుందనిమాత్రము హెచ్చరిస్తున్నాను. కేంద్ర

ప్రభుత్వముతో మాకు ఈ zonal council అక్కరలేదు, దీనివల్ల మాకు రాష్ట్రాలమధ్య వైషమ్యాలు, పోట్లాలు, విరోధాలు ఎక్కువై యిరుగుపొరుగు అనే ఐకమత్యము లేకుండాపోతుంది. పైగా దీని ఖర్చు మేము భరించలేము యీ కౌన్సిలు మాకేమాత్రము ఉపయోగించదు. పైగా దేశము అంతా అల్లకల్లోలమైపోతుంది కాబట్టి, యీ కౌన్సిలు మాకు అక్కర లేదు అని గట్టిగా చెప్పి, దీనిని బిల్లులో నుంచి తీసివెయ్యమని చెప్పదలచాను.

తరువాత Regional Committee విషయము ఉన్నది. ఇటువంటి కమిటీ కావాలని హైదరాబాదు నాయకులు, అందులో ముఖ్యంగా కాంగ్రెసు పార్టీవారే కోరారు. దానినిగురించి మాకేమి అభ్యంతరములేదు. కాని హైదరాబాదు State లో ఉండే కమ్యూనిస్టు పార్టీ మాత్రము యీ కమిటీకి వ్యతిరేకముగా ఉన్నారు. కాని మా మీదవారికి విశ్వాసము ఉన్నదని ఖచితముగా ప్రకటించారు. మేముకూడ అదే దృక్పథాన్ని బలపరుస్తున్నాము. అంతేకాదు. ఈనాడు Regional Committee అనేది పెట్టుకుంటున్నారుసరే, అయితే తెలంగాణానుంచి వచ్చే ఆదాయము అంతా, అక్కడవారికే యిచ్చివేసి, ఆ ప్రాంతమునంతా అభివృద్ధి చేయాలంటే, అక్కడవచ్చే ఆదాయముతో, ఎన్నివందలు, వేల సంవత్సరాలు పట్టుతుందోనని నాకు అనుమానము కలుగుతున్నది. ఎన్నో సంవత్సరాలకు గాని ఆ ప్రాంతము అభివృద్ధికాదు అందువల్ల తెలంగాణావారి interests లో చూస్తే, యీ Regional Committee వల్ల ఆ ప్రాంతము అభివృద్ధికి ఏవిధముగా తోడ్పాటుకా గలదో చూడవలసియున్నది. ఏమైనప్పటికినీ, ఈ కమిటీని వారు కోరుకుంటున్నారు గనుక, దానివల్ల మాకు యేమీ అభ్యంతరము లేదు. కాని వారికి మనకు మధ్య తగాదాలు రాకుండా ఉండడమే మేము కోరేది. వారికి మనకు మధ్య పరస్పరముగా అనుమానాలు రాకుండా, సుహృద్భావము పెరగాలి కాబట్టి, యిక ఆ విషయము అంతా వారికే వదిలివేయాలి అని నా అభిప్రాయము.

తరువాత అక్కడ, యిక్కడ services విషయము ఒకటి ఉన్నది. అక్కడ ఉండే వారికి జీతాలు ఎక్కువగా ఉన్నవి అని యిందాక వావిలాల గోపాలకృష్ణయ్యగారు అన్నారు. ఇక్కడ వారికి అంతజాస్తిగా లేవు. అయితే ఒకేచోట పని చేసేవారికి పెద్ద పెద్ద తేడాలతో జీతాలు ఉంటూంటే, ప్రభుత్వము యొక్క కార్యక్రమము నిర్వహించడములో కుంటుపడుతూ ఉంటుందేమో ననుకుంటాను. అక్కడ వారికి మాత్రము జీతాలు తగ్గించకూడదు అని వారు అంటున్నారు. అలాంటప్పుడువీరికిగూడ వారితోబాటు జీతాలు ఎక్కువ చెయ్యండి. అది చేయక

పోతే peaceful గా work జరగదు. కాబట్టి యిక్కడ వారికిగూడ వారితో బాటు జీతాలు ఎక్కువ చేయాలని అంటున్నాను.

THE HON. Dr B. GOPALA REDDI :—అయితే, అక్కడ water rates, land revenue అంతాకూడా చాలా జాస్తిగా ఉన్నదే, అప్పుడు యిక్కడకూడ జాస్తి చేయవచ్చునుగదా ?

SRI PILLALAMRRI VENKATESWARLU :— అక్కడ prohibition లేదు. దానివల్ల వారికి ఏ అయిదారు కోట్లో వస్తున్నది. ఇక్కడ మనకు prohibition ఉన్నది. అందువల్ల మనకు అటువంటి ఆదాయములేదు. ఇక్కడగూడ prohibition ఎత్తివేయండి. అప్పుడు దానిమీద వచ్చే ఆదాయముఅంతాగూడ యింకొక విధముగా సద్వినియోగము చేసుకోవచ్చును గదా ?

An HON. MEMBER :—అక్కడ సాధారణముగా చాలామంది త్రాగుచున్నారు కాబట్టి.

SRI PILLALMARRI VENKATESWARLU:—ఇప్పుడు యిక్కడ మాత్రము త్రాగకుండా ఉంటున్నారా ?

An HON. MEMBER :—అక్కడికి పోతేత్రాగరా ?

SRI PILLALAMARRI VENKATESWALU —నేను త్రాగుతానో, యింకా ఎవరెవరు త్రాగుతారో, అక్కడ హైదరాబాదుకు పోతేగదా, తెలిసేది. ఇప్పుడు యిక్కడ ఆ విషయము ఎందుకులెండి.

అందువల్ల Services విషయము మాత్రము మంత్రివర్గము దృష్టిలో పెట్టుకోవాలని అంటున్నాను.

తరువాత finance commission విషయము ఒకటి ఉన్నది. క్రిందటిసారి మనము మద్రాసునుంచి విడిపోయి వచ్చేటప్పుడుగూడ, assets and Liabitities divide చేయడములో మనకు చాలా అన్యాయము జరిగింది. ఆ అన్యాయము ఇప్పటివరకూ పరిష్కారము కానేలేదు. ఈ సారి అయినా ముఖ్యమంత్రుల యొక్క Joint Responsiblity కాబట్టి, మనకు అప్పువచ్చినా, ఆదాయమువచ్చినా, అది అంతా Joint Responsibility మీదనే కాబట్టి, మనకు యీ division లో ఏమాత్రము కూడ నష్టమురాకుండా చూచుకోవలసిన అవసరము ఉందని అంటున్నాను

తరువాత తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ప్రాజెక్టు విషయము ఉన్నది. దీని విషయములో మేము ఒక సవరణ ప్రతిపాదించాము. ముఖ్యమంత్రిగారికి మేముచేసే విజ్ఞప్తి ఒక్కటే. ఈ సవరణ ఎవరుయిచ్చారా, ఏ పార్టీవాళ్లు యిచ్చారా అనేది చూడకుండా, దానిని బలపరచాలని కోరుతున్నాను. ఎందుకంటే, మనము యీ ప్రాజెక్టుక్రింద హైలెవెల్ కెనాల్‌ను త్రవ్వించుకునేవరకు మనదే పెత్తనం ఉండేటట్లు, అవసరమైతే దానికి కావలసిన Land కొరకు acquisition చేసుకునేవరకు, దానిలోఉండే యింకా యితర సాధకబాధకాలు అన్నీ గూడా పరిష్కారము అయిపోయి, కర్నాటక ప్రభుత్వమువ ఏ విధమైన ఆటంకాలు మనకు రాకుండా మనపని పూర్తిఅయ్యేవరకు దానిమీద పెత్తనం ఉండేటట్లు కోరుతూ మేము సవరణయిచ్చాము. దానిని బాగుగా పరిశీలించమనండి సభ్యులందరు Unanimous గా ప్యాసుచేయటానికి అవకాశమివ్వమనండి. మిగిలిన ప్రాంతాలన్నీ మనకువచ్చినా రాకపోయినా, Boundary commission ఎదుటకు పోనవసరము లేకుండానే, మనము తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కు సంబంధించిన ప్రాజెక్టును పూర్తిచేసుకోటానికి అన్నివిధములైన అవకాశాలు అధికారాలు ఉండేటట్లుగా కోరవలసియున్నది. దీని విషయములో మనము ఎన్నాళ్లనుంచో ఆందోళనచేస్తున్నాము. దీన్ని పరిష్కారము చేయకుండా వాయిదాలమీద వాయిదాలు వేస్తున్నారు. ఈ విధముగా వాయిదాలు వేసినకొద్దీ, రాయలసీమలోని ప్రజలు ఎంతయిబ్బందులు పడుతున్నారో, ఆ విషయము ప్రభుత్వము గుర్తించారా, అని అడుగుతున్నాను నిజానికి ఒక్కొక్క సంవత్సరము పంటలులేక తిండికి అల్లాడిపోతూఉన్న పరిస్థితులు ఉంటూఉన్నవి. ఇప్పుడు ఆ వివరాలన్నీ చెప్పటానికి Time లేదు. కాబట్టి యీ అవకాశమును మనము ఉపయోగించుకొని, తప్పకుండా యీ తుంగభద్ర హైలెవెల్ చానల్‌కు సంబంధించిన ప్రాజెక్టును పూర్తిచేసుకోటానికి వీలుగా amendment యిచ్చాము. దానిని బలపరచి ప్యాసుచేయమని అంటున్నారు మేముచేసిన సూచనలు ప్రభుత్వము చేసినవి. అన్నీ సరియైనవి, న్యాయమైనవి అనిచెప్పి, కేంద్రప్రభుత్వాన్ని, అంగీకరించమని కోరవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వముచేసే సూచనలు న్యాయమైనవేనని యిదివరకే కేంద్రప్రభుత్వము ఒప్పుకున్నది. ఈ సూచనలు అమలుజరుపుకోటానికి మన ప్రభుత్వానికి అధికారము లేకపోతే, ప్రతినిమిషము కూడ మైసూరు రాష్ట్రము వారితో మనకు పేచీవస్తూనే ఉంటుందని సంజీవరెడ్డిగారుకూడ చెప్పారు. వారి ఉద్దేశ్యముతో మేముకూడ ఏకీభవిస్తున్నాము. ఏవిధమైన పేచీలు రాకుండా యీ పని పూర్తిచేసుకోవాలంటే, మనకు దీనిమీద పూర్తి అధికారము ఉండవలసిందే. తరువాత తుంగభద్రబోర్డు అనేది ఒకదానిని ఏర్పాటు చేశారు. అసలు ఆ బోర్డు వేయవలసిన అవసరమేలేదని మేము అనుకున్నాము.

Sri Pilllalamarri Venkateswarlu] [6th April 1956

ఆ బోర్డుకు తుంగభద్ర ప్రాజెక్టు విషయములో పూర్తి అధికారముయిచ్చారు. కాని మనకు చేయవలసిన అన్యాయముమాత్రము చేస్తూనేఉన్నారు. వారికియిచ్చిన అధికారము మాకు యివ్వమనండి. మేము ఎంతవరకు న్యాయముగా ఉంటామో, కేంద్ర ప్రభుత్వము పైనుంచి చూడవచ్చు. ఇంతవరకూ మన ప్రజలకు యితరులు అన్యాయము చేస్తూఉండవచ్చునుగాని, మనము యితరులతో Deal చేసేటప్పుడు, వారికే ఎక్కువ అవకాశాలుయిస్తూ, న్యాయముచేస్తామేగాని, యీ ప్రభుత్వము దెబ్బలాడింది, అన్యాయముచేస్తున్నది అని ఎవరు చెప్పటానికి అవకాశము యివ్వము. కాబట్టి యీ కెనాలు ప్రాజెక్టు విషయములో మనకు పూర్తి అధికారము యిచ్చేటట్లుగా ప్రయత్నించమని మంత్రివర్గాన్ని కోరుతున్నాను,

తరువాత "New State" అనేది ఉపయోగించటానికి ఒక సవరణ యిచ్చారు. మేము దీన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాము. దానిమీద Debate అవసరములేదని అంటున్నాము ఎందుకంటే మన ఆంధ్ర State లో ఒక పెద్ద ప్రాంతమువచ్చి కలుస్తున్నప్పుడు ఈ Old state పోయి New State అవుతుంది. అందువల్ల దీనిని New State అని చెప్పవచ్చునని అంటున్నాను New State అంటె, మనకు తప్పకుండా Assets and liabilities విభజనలో కొన్ని Advantages కూడ రావటానికి అవకాశము ఉన్నదని నిన్ననో మొన్ననో మన P. V. G. Rajugaru గూడ చెప్పారు. అందువల్ల దీనికి New State అని చెప్పడములో మాకేమీ అభ్యంతరములేదు.

